ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
21-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 291, పేజీలు : 10+6 వెల : 6.50

భారత్ జోడో యాత్రకు
బాలీవుడ్ నటుల మద్దతు 5లో
దలైలామాలాకు గాంధీ-మండేలా
అవార్డు ప్రదానం

# ఆలయాల్లో అవినీతిపై కొరడా

## ●అన్ని ప్రధానాలయాల్లో ఆన్‌లైన్ చెల్లింపు వ్యవస్థ ● ప్రతి గుడిలో సిసి కెమెరాలు ● భద్రతకోసం ప్రత్యేక చర్యలు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో అవినీతిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలను చేపట్టింది. టెంపుల్‌మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను పకడ్బందిగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. సిస్టమ్ అమలుకు పూర్తి పర్యవేక్షణను ఏర్పాటు చేసింది..ముఖ్యమంత్రి సీఎం జగన్ ఆదేశాలతో దేవాలయాల్లో అన్ని వసతుల కల్పనతో పాటుగా భద్రత కోసం సీసీ కేమెరాల వ్యవస్థను అందుబాటు లోకి తీసుకుని వచ్చింది.అన్ని ప్రధాన దేవాలయాల్లో ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. దేవాలయాల్లో భక్తులకు ఇబ్బంది కలుగకుండా సదుపాయాలు అందుబాటులో ఉంచేందుకు సీఎం జగన్ సూచనలను అనుసరించి ఏర్పాట్లు చేసారు. ముఖ్యంగా ఆలయాలపై భద్రతా వర్గాలు నిరంతర నిఘా ఉండాలన్నారు.ప్రతి దేవాలయంలోను విద్యుత్తు , మంచినీటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఆలయాల పవిత్రను కాపాడే దిశలో చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ అధికారులకు సిఎం ఆదేశాలు జారీ చేసారు.ఫలానా దేవాలయంలో సదుపాయాల కొరత వుందనే విమర్శలు పదేపదే తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. దేవాలయాలకు సంబంధించి కార్య నిర్వాహణపై ఎటువంటి విమర్శలకు, అభియోగాలకు తావుండకూడదన్నారు.ఇందులో భాగంగానే ఏ ఆలయంపై అభియోగాలు వచ్చిన ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. నిష్పాక్షికంగా విచారణను నిర్వహిస్తోందన్నారు.ఈ విషయంలో ఉపేక్షకు తావులేదన్నారు.ఆలయాల పవిత్రతకు ఇబ్బంది కలిగించినప్పటికి సహించేది లేదన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో అత్యంత కచ్చితంగా ఉంటుందన్నారు.

దేవాలయాలపై స్వార్థప్రయోజనాల కోసం దాడులకు, విగ్రహాలకు పాల్పడిన కుట్రశక్తులపై కేసులు నమోదు చేసామన్నారు.ఆయా ఆలయాధికారులపై అభియోగాలు వచ్చిన సందర్భంలో విచారణ చేసామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయాల పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వం స్థిరచిత్తంతో వ్యవహరిస్తోందన్నారు. దేవాలయాల్లో స్వచ్ఛమైన పారదర్శక వ్యవస్థలు ఉండాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాభివృద్ధికి రూ.70కోట్లునిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. విజయవాడ నగరంలో పలు దేవాలయాలను కూల్చివేతకు గురి చేసిందన్నారు.తమ ప్రభుత్వం ఆ ఆలయాలన్నింటిని పునరుద్ధరించే దిశలో చర్యలు చేపట్టిందన్నారు.ఈ ఆలయాల్లో ప్రతిష్టలకు ఘనంగా జరగాయన్నారు.దేవాలయాల భద్రత,అభివృద్ధికి అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

రాష్ట్రంలో అంతర్వేదిలో రథాన్ని కాల్చివేసిన శక్తులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించాయన్నారు.తరువాత దశలో ఎన్నో దుశ్చర్యలకు ఈ శక్తులు పాల్పడ్డాయన్నారు.ఈ చర్యలను తమ ప్రభుత్వ సమర్ధవంతంగానే ఎదుర్కొందన్నారు. అంతర్వేదిలో నిర్దిష్ట వ్యవధిలో నూతన రథాన్ని నిర్మించామన్నారు.రామతీర్థంలోను ఆలయ పునరుద్ధరణ, నూతన విగ్రహాల ఏర్పాటు విషయంలోను ప్రభుత్వం సత్వర ఏర్పాట్లు చేసిందన్నారు. ఆలయాల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతో అంకితభావంతో పనిచేస్తుందన్నారు.ప్రతి ఆలయం వద్ద నిఘాను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా సీసీ ≫2



# సముద్ర తీరాల్లో నీటిశుద్ధి ప్లాంట్‌లు

## పరిశ్రమలకు అవసరమైన మంచినీరు అందుబాటులో ఉంచాలి: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** సముద్ర తీరాల్లో డిశాలినేషన్ ప్లాంట్లు ఏర్పాటు చర్యలను ఏపీ ప్రభుత్వం చేపట్టింది.పరిశ్రమలకు అవసరమైన మంచినీటిని అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంది.పరిశ్రమల అవసరాలకు మంచి నీటి ఇబ్బంది ఉండరాదనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలను చేపట్టింది.ఈ దిశలో కార్యచరణను చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.సముద్రపు నీటిని డిశాలినేషన్ చేసిన నాణ్యమైన జలాలను అందించాల్సి వుందన్నారు.సముద్రతీరాల్లో డిశాలినేషన్ ప్లాంట్లు విరివిగా అందుబాటులో ఉంచాలన్నారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి పరిశ్రమలకు డిశాలి నేషన్ చేసిన నీటిని, శుద్ధిచేసిన నీటిని అందించేఅంశంపై అదికారులతో సమీక్షను నిర్వహించారు.ఈ ≫2



# కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా అరుణ్‌గోయల్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మాజీ కార్యదర్శి అరుణ్ గోయల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమించారు. అరుణ్‌గోయల్ కార్యదర్శిగాపనిచేస్తూనే స్వచ్ఛంద పదవీవిరమణ చేసారు. ఆయన పదవీవిరమణకు ఆరువారాలముందే గోయల్‌ను కేంద్ర ఎన్నికలసంఘం కమిషనర్‌గా నియమించారు. గుజరాత్‌లో కీలకమైన అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలోనే గోయల్‌నియామకం జరిగింది. గడచిన ఆరునెలలుగా ఎన్నికల సంఘంలో ఈ మూడో కమిషనర్‌పోస్టు ఖాళీగానే ఉంటున్నది. న్యాయశాఖ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌కూడా జారీచేసింది. కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా గోయల్ నియామకాన్ని రాష్ట్రపతి ఆమోదించారని వెల్లడించింది. 1985 పంజాబ్‌కేడర్ అధికారి అయిన గోయల్ ఇపుడు ఎన్నికల సంఘంలో సిఇసి రాజీవ్‌కుమార్; మరో కమిషనర్ అనూప్‌చంద్రపాండేలతోకలిసి పని చేస్తారు. మాజీ కమిషనర్ సుశీల్‌చంద్ర ఈ ఏడాది మేనెలలోనే రిటైర్ అయ్యారు. బాధ్యతలను రాజీవ్‌కుమార్‌కు అప్పటించారు. ఇప్పటివరకూ ఇద్దరు సభ్యులు మాత్రమే ఎన్నికల సంఘంలో ≫2

# పంజా విసురుతున్న చలిపులి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్,నవంబర్20:** రెండు తెలుగు రాష్ట్రాలలో చలి పంజా విసురుతున్నది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోతుండటంతో క్రమంగా చలి తీవ్రత పెరుగుతున్నది. ఉత్తర, ఈశాన్య భారత ప్రాంతాల నుంచి తెలంగాణలోకి తక్కువ ఎత్తులో గాలులు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి అధికంగా ఉంటున్నది. దీంతో ఆదివారం తెల్లవారు జామున అత్యల్పంగా కొమురం భీం జిల్లాలో 7.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక సంగారెడ్డి జిల్లా సత్వార్‌లో 7.5 డిగ్రీలు,ఆదిలాబాద్ జిల్లాలో 8.3,నిర్మల్ జిల్లాలో 9.2,మెదక్ జిల్లా లింగాయిపల్లిలో 9.2,మంచిర్యాల జిల్లాలో 9.5,సిద్దిపేట జిల్లా హాబ్సీపూర్‌లో 10.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదివారం పగలు పొడి వాతావరణం ఉన్నా రాత్రి చలి తీవ్రత పెరిగింది. సోమవారం కూడా రాష్ట్రంలో పగలు పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో రాత్రిపూట చలి మరింత తీవ్రమవుతుందని వెల్లడించింది. ఆదిలాబాద్,నిర్మల్,నిజామాబాద్,కామారెడ్డి,సంగారెడ్డి,మెదక్,వికారాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రత 10 డిగ్రీలలోపు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ఆయా ప్రాంతాల్లో శీతల గాలులు వీస్తాయని వెల్లడించింది. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలిగాలులు వీస్తున్నాయని, క్రమంగా రాష్ట్రమంతా విస్తరించే సూచనలున్నాయని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.



# బూత్‌ల వారీగా మెజారిటీ రావాలి

## గుజరాత్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ

**వెరావల్, నవంబరు 20:** రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ బూత్ వారీగా కూడా బిజెపి అఖండ మెజార్టీసాధించాలని, ఆదిశగా కార్యకర్తలు పని చేయడంతోపాటు ప్రజలు ఆశీస్సులు పొందాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. గిరి సోమ్‌నాథ్‌జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ పోలింగ్‌రోజు మరింత ఎక్కువగాఓటర్లు బూత్‌లకు వచ్చేటట్లు కార్యకర్తలు కృషిచేయాలని, అలాగే పోలింగ్‌లో ఓటింగ్‌శాతం గత ఎన్నికల రికార్డులు బద్దలు కొట్టాలని కోరారు. పవిత్ర సోమ్‌నాథ్‌దేవాలయంలోప్రార్థనలుచేసిన తర్వాతమోడీ జిల్లాలో పలు ర్యాలీల్లో ప్రసంగించారు.

గిరిసోమనాథ్‌జిల్లాలో బిజెపిని అభ్యర్థుల విజయం కోసం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో బిజెపి ప్రతి పోలింగ్ బూత్‌వారీగాకూడా విజయం ≫2

సౌరాష్ట్ర రీజియన్‌లో
'వజ్రాల' రాజకీయం 5లో

### గోవా అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో

# చిరంజీవికి 'మెగా' గుర్తింపు

## 'ఇండియన్ ఫిలిం పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్' పురస్కారం



**న్యూఢిల్లీ,నవంబరు 20:** మెగాస్టార్ చిరంజీవికి ఇండియన్ ఫిలిమ్‌పర్సనాలిటీ ఆఫ్‌ది ఇయర్ టైటిల్ లభించింది. గోవాలో జరిగిన 53వ అంతర్జాతీయ ఫిలిమ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకల్లో ఆయనకు ఈ గౌరవ పురస్కారం లభించింది. భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత విజయవంతమైన, ప్రభావవంతమైన నటుడు అని ఇఫీ కొనియాడింది. 1978 నుంచి తెలుగు చలన చిత్ర రంగంలోప్రవేశించిన చిరంజీవి తన మొదటి చిత్రం పునాది రాళ్లతో అరంగేట్రంచేసారు. ఆ తర్వాత నుంచి అనేక భారీ బడ్జెట్ చలన చిత్రాల్లోనటించి బాక్సాఫీసువద్ద రికార్డులుబ్రేక్ చేసారు. నాలుగు దశాబ్దాల పాటు చలనచిత్ర రంగంలో ఉన్న చిరంజీవి తన నటనకు లెక్కలేనన్ని అవార్డులు, పురస్కారాలు పొందారు. వీటిలో పది ఫిలిమ్‌ఫేర్ అవార్డులు, నాలుగు నంది అవార్డులుకూడా ఉన్నాయి. ప్రస్తుతం సూపర్‌స్టార్ రెండు చిత్రాల్లో నటిస్తున్నారు. అవి విడుదలకు సిద్ధం అవుతున్నాయి. బాబి దర్శకత్వంలో వాల్తేరు వీరయ్య, మెహర్‌రమేష్ చిత్రం భోళా శంకర్‌లు విడుదలకానున్నాయి. చిరంజీవికి ఈ అవార్డు రావడంపై కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌లోప్రతిభ కలిగిన కళాకారులకు కొదవలేదని చిరంజీవి నాలుగు దశాబ్దాల నటనాకౌశలంతో అందరినీ ఆకట్టుకున్నట్లు పేర్కొన్నారు.

**హాజరైన అజయ్‌దేవ్‌గణ్, పరేశ్ రావల్, సునీల్‌శెట్టి, మనోజ్‌బాజ్‌పాయి**

గోవాలో ఆదివారం 53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం(ఇఫీ) ప్రారంభమైంది. ఈ నెల 28 వరకు ఈ ఉత్సవం జరగనున్నది. 9 రోజులపాటు జరిగే వేడుకను కేంద్ర సమా ≫2




గోవా ఇఫి ఉత్సవాల్లో ప్రముఖ కథా రచయిత విజయేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం



ముఖ్యమంత్రి మాట్లాడే వేదిక

# నరసాపురంలో నేడు జగన్ పర్యటన

**నరసాపురం - ప్రభాతవార్త :** అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా నరసాపురం నియోజకవర్గ తీరప్రాంతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం వస్తున్నారు. భారీ కార్యక్రమాలను ఈ సందర్భంగా రూపొందించారు. ముఖ్యమంత్రి 11 గంటలకు నరసాపురం టౌన్‌లోని చినమామిడిపల్లిలోని రైల్వేస్టేషన్ సమీపంలో హెలిపాడ్ వద్ద దిగుతారు. అక్కడ పార్టీ నాయకులతో మాట్లాడతారు. హెలిపాడ్ నుండి ముఖ్యమంత్రి నరసాపురం మార్కెట్ మీదుగా రుస్తుంబాద్‌లోని నక్కావారిపేటలో ఏర్పాటుచేసిన వేదికకు చేరుకుంటారు. మత్స్యకారుల దినోత్సవం కావడంతో మత్స్యకారులకు పడవల పంపిణీ వలల పంపిణీని కూడా పెట్టారు. నియోజకవర్గంలో చేపట్టే దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల పనులకు ఆయన శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ శిలాఫలకాలను వేదిక సమీపంలో ఏర్పాటుచేసారు. నూతనంగా నిర్మించిన బస్టాండ్, వంద పడకల ఆసుపత్రి, వశిష్ట వంతెన, హార్బర్ నిర్మాణం, దక్షిణాది రాష్ట్రాల్లోనే మొట్ట మొదటిసారిగా ఆక్వా యూనివర్శిటీ ఉప్పుటేరు డ్రెడ్జింగ్, మంచినీటి పథకం, వాటర్‌గ్రిడ్, అండర్ గ్రౌండ్ డ్రయినేజి వర్క్స్ తదితర పనులకు ఆయన భూమిపూజ చేస్తారు. దాదాపు 15 రోజులుగా అధికారులు, పార్టీ శ్రేణులు ఇందుకోసం తలమునకలై పనిచేసారు. హెలిపాడ్ నుండి మార్కెట్ వరకు బారిగేట్స్ నిర్మించారు. సభావేదిక వద్దకూడా పటిష్టమైన ఏర్పాట్లు చేసారు. వాహనాల రాకపోకలను మళ్లించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాద రాజు ప్రతిష్టాకరంగా తీసుకుని ఈ పను ≫2

# 'జగనన్న ఇళ్లు' 85% పూర్తి

## ఏలూరు జిల్లాలో 27 వేల మంది ఆప్షన్-3 ఎంపిక


### ఫేజ్-2లో నాన్ యుడి ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు చర్యలు



చొదిమెళ్ళ లేఔట్‌లోని జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్మించిన ఇళ్లు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రతి పేదవాడికి సొంతిల్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుకుని వడివడిగా అడుగులు వేస్తుంది. సాధ్యమైనంత వరకు నిర్మాణాలు పూర్తిచేస్తే ఎన్నికల్లో బ్రహ్మాస్త్రంగా ఉపయోగపడుతుందని భావిస్తున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లపై రోజు రోజుకు ఒత్తిడి పెంచుతోంది. దీంతో జగనన్న కాలనీల్లో నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసే దిశగా గృహ నిర్మాణ శాఖాధికారులు, మున్సిపల్ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. లబ్ధిదారుల నుండి వ్యతిరేకత వ్యక్తంకాకుండా సామరస్య ధోరణిలోనే గృహాలు నిర్మింపజేసేలా యంత్రాంగం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగానే ఏలూరు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుని జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ శాఖ చర్యలు చేపడుతుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జగనన్న కాలనీలనే రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రధానాస్త్రంగా సంధించనుండటంతో ఆ లక్ష్యాన్ని చేధించేందుకు ఇటు అధికారులతో పాటు అటు ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.

నిన్న మొన్నటి వరకు లబ్ధిదారుడు నచ్చిన రీతిలో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించిన ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితుల్లో లబ్ధిదారులు కొంత సొమ్ముును వెచ్చించి గృహ నిర్మాణాలు చేపట్టేపరిస్థితులు కానరాకపోవడంతో ప్రభుత్వం నిర్దేశించుకున్న గృహ నిర్మాణాల లక్ష్యం చేధింపు దిశగా అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా ప్రభుత్వమే గృహాన్ని నిర్మించి ఇచ్చేందుకు లబ్ధిదారుల ముందుంచిన ఆప్షన్-3 అవకాశం ప్రస్తుతం జిల్లాలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అనేక ప్రాంతాల్లో లబ్ధిదారు ≫2

21-11Pg2exHNWMJQE:Layout 1 11/21/22 12:12 AM Page 1





ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్‌ను ఇఫీ ఉత్సవాల్లో సన్మానిస్తున్న దృశ్యం

# 2023లో తెలంగాణలో అధికారం బిజెపిదే

## అడ్డదారుల్లో పలు పార్టీలు అధికారంలోకి వచ్చాయి: బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు20:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శామీర్‌పేటలో ఆదివారంనాడు బిజెపి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్‌ఛుగ్ ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర కార్యదర్శులు వివిధ జిల్లాల అధ్యక్షులు హాజరయ్యారు. శిక్షణ తరగతుల్లో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై చర్చించారు. ఒకప్పుడు రెండు సీట్లు గెలిచిన బిజెపి ఇప్పుడు దేశంలో వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చామని... మూడోసారి కూడా అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఏకాత్మ మానవతావాదమే బిజెపి మూల సిద్ధాంతమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. అలసమైనా మూల సిద్ధాంతం ఆధారంగానే తెలంగాణలోనూ అధికారంలోకి రావాలన్నదే పార్టీ లక్ష్యమని బండి సంజయ్ వెల్లడించారు. బిజెపి అధికారంలోకి రావాలంటే ఎప్పుడో వచ్చేవాళ్లం, అడ్డదారులు తొక్కి దేశంలో,రాష్ట్రాల్లో అనేక రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయన్నారు. 7వేల పార్టీలు ఈసీ దగ్గర రిజిస్టర్ అయి ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అధికారంలోకి వచ్చేందుకే ఇన్నాళ్లు పట్టిందని పేర్కొన్నారు. బిజెపి సిద్ధాంతాలను నమ్ముకొందని, అందుకోసమే ఓ లక్ష్యాన్ని ఏర్పరుచుకొందని, అందుకే దేశంలో అధికారంలోకి రావడానికి ఇన్ని సంవత్సరాలు పట్టిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ మూల సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకొని తెలంగాణలో అధికారంలోకి రావాలనే లక్ష్యంగా ఉన్నామని చెప్పడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మూడు రోజుల పాటు శిక్షణ తరగతుల్లో 14 అంశాలపై చర్చిస్తామని ఆయన వెల్లడించారు.

ప్రపంచంలో అతిపెద్ద సభ్యులు కలిగిన పార్టీ బిజెపి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.. బిజెపిపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అధికారంలో ఉన్నపార్టీ వివిధ పార్టీలపై విమర్శలు చేస్తోందని, గ్రామాల్లో చేసిన పనులు చెప్పుకోలేక టిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఆపుతామని బెదిరించి మునుగోడులో టిఆర్ఎస్ గెలిచిందన్నారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంలో పార్టీ శ్రేణులంతా దూకుడుగా ఉండాలని పిలుపునిచ్చారు. టిఆర్ఎస్‌లో ఉన్న కొంత మంది రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కుటుంబ పాలన కారణంగా బిజెపిపై కుటుంబపరంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఓట్ల కోసం హిందూయిజాన్ని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో బిజెపిని ప్రజలు ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని తెలిపారు. చెప్పుకోవడానికి ఏమీ లేక టిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని... 2023 ఎన్నికల్లో పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని కిషన్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ రోజు ఇక్కడ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉందో దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పార్టీని విమర్శించి గెలవాలనే చూస్తున్నారు. వారు చేసిన పనులు చెప్పే పరిస్థితుల్లో లేరన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2023 తెలంగాణలో మార్పు రానుందన్నారు.

# ఆలయాల్లో అవినీతిపై కొరడా

≫కెమెరాలు,ఇతర సాంకేతిక చర్యలను తీసుకుంటున్నారు. నూతనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చిన టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఆలయాల కార్యనిర్వాహణల్లోను,భక్తులకు సేవలు అందించడంలోనూ సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు.ఆలయాల్లో కార్యనిర్వాహణ సజావుగా సాగేదిశలో అధికార యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలన్నారు.నూతనంగా అమలులోకి తీసుకుని వచ్చిన వ్యవస్థను సద్వినియోగం చేసుకునే దిశలో భక్తులకు అవగాహన కల్పించాలన్నారు.ఆన్‌లైన్ సేవలను వినియోగించుకునే దిశలో వారికి అవసరమైన సమాచారాన్ని అందివ్వాలన్నారు.ఆన్‌లైన్ చెల్లింపులను సంబంధించిన అంశాలపైన భక్తులకు అవగాహనమయ్యే దిశలో సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ఆలయాలను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవడం వలన ఆయా ప్రాంతాల్లో మంచి అభివృద్ధిని సాధిస్తాయన్నారు. ఆలయాల అభివృద్ధితో పాటు, ప్రసిద్ధ దేవాలయాలున్న ప్రదేశాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పర్యాటక అభివృద్ధి జరగాలన్నారు. ఈ విషయంలో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.విజయవాడ శ్రీకనకదుర్గమ్మ ఆలయానికి అన్ని ఆధునిక సదుపాయాల కోసం రూ.70కోట్లు నిధుల కేటాయించిన ఆ దిశలో పనులు వేగవంతంగా ఆరంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి దేవాదాయ శాఖాధికారులతో సీఎం జగన్ తరచు ఇంటరాక్ట్ అవుతున్నారు.

ఈ సందర్భంగా జగన్ అధికారులతో మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి,సంప్రదాయాలకు, అత్యున్నత భావజాలానికి వారసత్వ సంపదన్నారు. వీటి విశిష్టతను కాపాడుకోవడంతో పాటుగా మరింతగా అభివృద్ధి చేయాల్సి వుందన్నారు.ఆధ్యాత్మిక చింతను, ఆలోచింపజేయడానికి ఇవి నిలయాలన్నారు. వీటి అభివృద్ధితో పాటుగా కార్యనిర్వాహణ ఎంతో ముఖ్యమన్నారు. దేవాలయాలకు సంబంధించిన సమాచారంలో పారదర్శకత ఉండాలన్నారు.ఎక్కడా అవినీతికి అవకాశములకు అవకాశం ఉండకూడదన్నారు. ఆలయాలకు వచ్చే ఆదాయం, ఆక్కడ చైన వసతిఅన్ని అన్నీ సేవలు,దేవాలయ సమాచారం,ఆన్‌లైన్ సర్వీసులు, యాత్రికులకు అవసరమైన సేవలు,దేవాలయాల ప్రొఫైల్స్,ఆస్తుల నిర్వహణ, క్యాలెండర్, ఆర్జిత, ఇతర సేవలు, పర్వదినాల నిర్వహణ, ఆదాయం, ఖర్చుల వివరాలు,డాష్‌బోర్డ్,సిబ్బంది వివరాలు అన్ని కుడా టెంపుల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థలో ఉంటాయని తెలిపారు.భక్తులు ఇ-హుండీ కానుకలను సమర్పించే అవకాశం లభిస్తోందన్నారు.ఆన్‌లన్ పెమెంట్‌వ్యవస్థను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించ నున్నదన్నారు. ఈ నెలాఖరుకు నాటికి ఆయా దేవాలయాల్లో ఆన్‌లైన్ పేమెంటు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి అన్నవరం టెంపుల్‌కు రూ.10,116లను ఇ-హుండీ ద్వారా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు సీఎం జగన్ సమక్షంలో కానుకగా సమర్పించారు.

# అరుణ్ గోయల్

≫ఉన్నారు. జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌పై అనర్హత వేటుకు సంబంధించిన కేసులు లాంటివి ఎన్నో పరిశీలనకు వచ్చాయి. ఇక రానున్న నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర, కర్ణాటక అసెంబ్లీలకు నోటిఫికేషన్ విడుదలచేసే నాటికి ఇపుడు ఎన్నికలసంఘం పూర్తిస్థాయిలో పని చేస్తున్నది. కమిషనర్‌గా జాయిన్ అయిన గోయల్ రాజీవ్‌కుమార్ తర్వాత ఆయనే చీఫ్‌కమిషనర్‌గా వచ్చే అవకాశం ఉంది. రాజీవ్‌కుమార్ 2025లో ఆ కొలువునుంచి వైదొలగాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘంలో కమిషనర్లుగాపనిచేసే ప్రముఖులు ఆరేళ్లపాటు లేదా 65 ఏళ్లు వచ్చేవరకూ పని చేస్తారు. గోయల్ పదవీకాలం 2027 డిసెంబరు వరకూ ఉన్నందున ఆయనే తదుపరి చీఫ్‌కమిషనర్ అయ్యే అవకాశం ఉంది.

# 'మెగా' గుర్తింపు

≫చార, ప్రసారశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రారంభించారు. అజయ్‌దేవ్‌గణ్, పరేశ్‌రావల్, సునీల్‌శెట్టి, మనోజ్‌బాజ్‌పాయిలాంటి బాలీవుడ్ నటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐఫీ ఉత్సవం మొదటిరోజున మెగాస్టార్ చిరంజీవికి కేంద్రం ప్రభుత్వం ఇండియన్ ఫిల్మ్ పర్స నాలిటీ..2022 అవార్డును ప్రకటించింది. ఈ వేడుక ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ దర్శకుడు విజయేంద్ర ప్రసాద్ ప్రసంగించారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తదితర సూపర్‌హిట్ చిత్రాలకు కథలు సమకూర్చిన విజయేంద్రప్రసాద్ వేదికపై ఏం మాట్లాడ్తారా..అని అంతా ఆసక్తిగా గమనించారు. అయితే, ఆయన ఎక్కువగా ప్రసంగించకుండా.. వ్యాఖ్యాతగా వ్యవహరించిన నటుడు అపార్‌శక్తి ఖురానా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పిన తీరు కార్యక్రమానికి హాజరైనవారి ముఖాల్లో నవ్వులు పూయించింది. రచయితల వల్లే నటులు, యాంకర్లు, తదితరులకు మనుగడ ఉంది. కాబోయే రచయితలకు మీరు ఎలాంటి సలహా ఇస్తారని ఖురానా అడిగారు. దానిపై స్పందించిన విజయేంద్ర ప్రసాద్..రూ.100 నోటు చూపిస్తూ నాకు గాంధీజీ స్ఫూర్తి అన్నారు. డబ్బు అవసరం అన్నీ నేర్పిస్తుంది అన్న భావనతో ఆయన ఆ వ్యాఖ్య చేశారు. దాంతో, హాజరైన అతిథుల చప్పట్లతో సభా ప్రాంగణం మారుమ్రోగింది.



ఆదివారం ఖతార్ పర్యటనకు వెళ్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ దంపతులు

# నీటిశుద్ధి ప్లాంట్‌లు

≫ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రతీరంలో ఏర్పాటు చేసే డిశాలినేషన్ ప్లాంట్లును ప్రమోట్ చేసే కార్యక్రమాన్ని ప్రమోట్ చేయడంతో పాటుగా,రీసైకిల్ చేసిన నీటిని కుడా పరిశ్రమలకు ఇవ్వాలన్నారు.కాల్వల్లో,రిజర్వాయర్లులోని ఉపరితల జలాలను పూర్తిగా ఆదా చేసుకోవాలన్నారు. కాల్వలపైన ఎక్కడిక్కడ నీటిని శుద్ధిచేసే ప్లాంట్లు అందుబాటులో ఉండాలన్నారు. పరిశ్రమలకు అందుబాటులో నీటిని ఉంచాల్సిన బాధ్యత ఏపీఐఐసీదన్నారు. పరిశ్రమలు అవసరమైన క్వాలిటీనీటిని అందించాలన్నారు. సుమద్రతీరాల్లోని డిశాలినేషన్ ప్లాంట్లు నుంచి నీటిని పైపులైన్ ద్వారా తరలించాల్సి ఉందన్నారు.సీ వాటరును పరిశ్రమలకు అందించే విషయంలోను,పారిశ్రామిక వాడలకు సరఫరా చేసే విషయంలోను ఏపీఐఐసీ సమన్వయంతో వ్యవహారాలను నిర్వహించాలన్నారు.సాగు అవసరాలకు వినియోగించే నీటిని పరి శ్రమలకు వినియోగించకూడదన్నారు.దీనికి ప్రత్యామ్నాయంగా డిశాలినేషన్ నీటిని వినియోగించాలన్నారు. ఇందుకు సంబంధించి ఒక కార్యచరణ ప్రణాళికను తయారు చేయాల్సి వుందన్నారు.ఎక్కడెక్కడ పరిశ్రమలు ఉన్నాయి,ఎక్కడెక్కడి నుంచి ప్రస్తుతం నీటిని వాడుతున్నారనే విషయంలోను అవగాహన అవసరమన్నారు.ఆ నీటికి బదులుగా డీశాలినేషన్‌వంటి మార్గాలను అనుసరించడంతో పాటుగా,ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. ఆయా అంశాలపై పూర్తి స్ధాయిలో పరిశీలన చేసి ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.కాల్వల నీటిని శుద్ధి చేయడంతో పాటుగా,ఆ నీటిని మంచినీటి అవసరాలకు వినియోగించుకునే దిశలోను చర్యలు చేపట్టాలన్నారు. వీటితో ప్రతి పట్టణంలో,గ్రామాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.

# జగన్ పర్యటన

≫లను పూర్తిచేయించారు. స్వాతంత్ర్యం వచ్చాక వేలకోట్ల రూపాయల పనులను ఒకేసారి చేయడం ఇదే మొదటిసారి. ఇందుకోసం ఆయన రెండు సంవత్సరాలుగా కసరత్తుచేస్తున్నారు.కీలకమైన వశిష్ట వంతెన ప్రకటన కూడా ముఖ్యమంత్రి చేస్తారు. దాదాపు రూ.500 కోట్లతో నిర్మించే ఈ వారధికి సెంటిమెంట్ కారణంగా శంకుస్థాపన చేయడంలేదు. అయితే పూర్తిస్థాయిలో మంజూరు మాత్రం లభించింది. ముఖ్యమంత్రి దాదాపు ఇక్కడ నాలుగు గంటల సేపు ఉంటారు. 11 గంటలకు వచ్చి తిరిగి రెండు గంటలకు వెళతారు. రాష్ట్రంలోని ముఖ్య నాయకులతోపాటు అధికారులు కూడా ఆదివారానికే ఇక్కడకు విచ్చేసారు. పెద్ద ఎత్తున పోలీస్ బలగాలు దిగాయి.

## వారం - వర్జ్యం

**21-11-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
ద్వాదశి ఉ.07-01; చిత్త రా.10-42
వర్జ్యం ఉ.6-28 ల 08-05
తిరిగి వర్జ్యం తె.04-16 ల 05-51
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** బాల్య మిత్రుల సహాయ సహకారాలు అందుతాయి. వాహన యోగం.

**వృషభం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి. వ్యాపారులకు సామాన్యం.

**మిథునం:** చిరకాల కోరిక తీరుతుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కర్కాటకం:** రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగం లభిస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆశించిన ఫలితాలుంటాయి.గృహ యోగం.

**కన్య:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. కుటుంబంలో కలతలు.

**వృశ్చికం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. ఉద్యోగస్తులకు పనివత్తిడి అధికం.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు. హోల్ సేల్ వ్యాపారస్తులకు యథాతథం.

**మకరం:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు.

**కుంభం:** తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక తీరే సూచనలున్నాయి. గృహ యోగం.

**మీనం:** సొంతింటి కల సాకారం. దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బూత్‌ల వారీగా మెజారిటీ రావాలి

≫ సాధించాలని కోరారు. నాకోసం మీరంతా చేస్తారా అని ప్రశ్నించారు. ఈసారి నాఫోకస్ అంతా కూడా అన్ని పోలింగ్ బూత్‌లలోను మనం విజయం సాధించాలని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. నా లక్ష్యం నెరవేర్చేందుకు మీరంతా సహకరించాలని, మీసహకారంతోనే నాలక్ష్యం పూర్తిచేయగలనని ప్రధానిమోడీపేర్కొన్నారు. మీరు సహకరిస్తే బిజెపి అభ్యర్థులు అసెంబ్లీకి చేరుకుంటారని పేర్కొన్నారు. ప్రధానిమోడీ తన ఎన్నికల ప్రచారంలోభాగంగా సౌరాష్ట్ర ప్రాంతంపై దృష్టిసారించారు. రాజ్‌కోట్‌జిల్లాలోని ధోర్జాయ్‌లోకూడా ఆయన ర్యాలీ నిర్వహిస్తారు. అక్కడినుంచి అమ్రేలి, బోటాడ్ ప్రాంతాల్లోకూడా ర్యాలీలునిర్వహించి ఎన్నికల ప్రచారంనిర్వహిస్తారు. ఇప్పటికే వల్సాద్ జిల్లాలో ఆయన ఎన్నికలప్రచారాన్ని పూర్తిచేసాడు. గుజరాత్‌ప్రతిష్టను దెబ్బతీసిన వారికి మళ్లీ రాష్ట్రంలో స్థానం కల్పించకూడదని, గుజరాత్ అభివృద్ధికి ప్రగతినిరోధకులకు స్థానం లేకుండాచేయాలని ఆయన ర్యాలీల్లో పిలుపునిచ్చారు.

# 'జగనన్న ఇళ్లు' 85% పూర్తి

≫లకు కేటాయించిన స్థలాల్లో సంపూర్ణంగా ఇల్లు నిర్మించుకోని వారిని గుర్తించి ప్రభుత్వమే 2.15 లక్షలతో ఇల్లు నిర్మించి అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంది. ఈ విధంగా ఏలూరు జిల్లాలో సుమారు 27 వేల మంది ఆప్షన్-3 క్రింద గృహాలను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరడంతో వాటిని 2023 జూన్ నెలాఖరులోగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టింది. ఈ ఆప్షన్ క్రింద ఇల్లు నిర్మించి ఇవ్వడానికి కాంట్రాక్టర్లు సైతం మొగ్గు చూపుతుండటంతో ఏలూరు జిల్లాలో ఇళ్ళ నిర్మాణం జోరందుకుంటుంది. మొదటి దశలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, మున్సిపాల్టీ ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపడుతుండగా రెండవ దశలో నాన్ యుడి ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం 2023వ సంవత్సరం ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఏలూరు జిల్లాలో 88952 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేయగా మొదటి విడతగా 84,264 మందికి జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 755 లేఔట్లు ఏర్పాటు చేయగా వాటిలో ఏలూరు సబ్ డివిజన్‌లో 458 లేఔటర్లలో 60,439 మందిని అర్హులుగా గుర్తించి మొదటి దశలో 57,540 మందికి గ్రౌండింగ్ చేసి ఇల్లు నిర్మిస్తున్నారు. వీరిలో 43,754 మందికి ప్రభుత్వం గుర్తించిన లేఔట్లలో ఇల్లు నిర్మిస్తుండగా మరో 16,685 మంది సొంత స్థలాలు, ఎప్పిసిలు కలిగిన వారు వున్నారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణాల అధికారిక గణాంకాల విషయానికి వస్తే ఏలూరు సబ్ డివిజన్‌లో 39,687 ప్రారంభ దశలో, 4,663 గృహాలు బేస్‌మెంట్ దశలో, 1,830 గృహాలు రూఫ్ ప్లాసింట్ లెవెల్ దశలో, 3,483 రూఫ్ సీలింగ్ దశలో, 7,877 గృహాలు ముగింపు దశలో వున్నాయి. అలాగే నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో 14,987 మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయగా 14,085 మందికి జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించేందుకు గ్రౌండిగ్ చేశారు. ఈ గృహాలు నిర్మాణం కోసం 151 లేఔట్లను సిద్ధం చేసి 9,456 మందికి గృహాలు నిర్మిస్తుండగా మరో 5,531 మంది లబ్ధిదారులు సొంత స్థలాలు, ఎల్పిసిలు కలిగి వున్నారు. వీటిలో ప్రారంభ దశలో 8,681 గృహాలు, బేస్‌మెంట్ లెవెల్ దశలో 2,282 గృహాలు, రూఫ్ లెవెల్ దశలో 828 గృహాలు వుండగా రూఫ్ సీలింగ్ ప్లాస్టింగ్ దశలో 906 గృహాలు, ముగింపు దశలో 1,388 గృహాలు వున్నాయి. అదే విధంగా జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలో 13,526 మందిని అర్హులుగా గుర్తించి స్థలాలు అందించారు. వారిలో మొదటి దశలో 12,639 మందికి గ్రౌండింగ్ చేయగా 887 మంది వివిధ కారణాలతో నిలుపుదల చేశారు. వీరిలో 7,204 మందికి జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించేందుకు 146 లేఔట్లు ఏర్పాటు చేయగా 6,322 మంది వ్యక్తిగత స్థలాలు కలిగి, ఎల్పిసిలు వున్న వారు వున్నారు. దీంతో జగనన్న కాలనీల్లో 5,929 గృహాలు ప్రారంభ దశలో వుండగా, 2,481 గృహాలు బేస్‌మెంట్ లెవెల్ దశలో, 770 గృహాలు రూఫ్ లెవెల్ దశలో, 1,085 గృహాలు రూఫ్ సీలింగ్ ప్లాస్టింగ్ దశలో వుండగా, 2,374 గృహాలు ముగింపు దశలో వున్నాయి. ఈ విధంగా ఏలూరు జిల్లాలో ప్రస్తుతం 54,297 గృహాలు ప్రారంభ దశలో వుండగా 9,426 గృహాలు బేస్‌మెంట్ లెవెల్ దశలో 3,428 గృహాలు రూఫ్ లెవెల్ దశలో, 5,474 గృహాలు రూఫ్ సీలింగ్ ప్లాస్టింగ్ దశలో వున్నాయి. ప్రస్తుతం జిల్లాలో పరిపూర్ణ స్థాయిలో 11,639 గృహాలు నిర్మాణం పూర్తికాగా 2023 మార్చి నెలాఖరు నాటికి మరో 25 వేల గృహాలు పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం, గృహ నిర్మాణ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఇందు కోసం లబ్ధిదారుల ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతూ తమ లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేస్తుంది. లబ్ధిదారుడికి ప్రభుత్వం మొత్తం 340 చదరపు అడుగుల స్థలంలో ఇంటిని నిర్మిస్తుండగా ఇందలో 272 చదరపు అడుగుల స్థలంలో ఇల్లు, 68 చదరపు అడుగుల స్థలంలో వసారా నిర్మిస్తుంది. ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న గృహాలకు లబ్ధిదారుడి పేరు మీద ఐసిఐసిఐ బ్యాంకులో ఒక ప్రత్యేక అక్కౌంట్ తీయించి (పిఎఫ్ఎంఎస్ యూనిక్ నెంబర్) ఆ అక్కౌంట్‌లో నాలుగు దశల్లో సొమ్మును జమ చేస్తున్నారు. ఒక వేళ సొమ్ము వద్దని చెప్పిన వారికి అందుకు అవసరమయ్యే సిమెంట్, ఇటుక, ఇసుక, ఇనుమును కాంట్రాక్టర్‌కు అందిస్తున్నారు. ఏలూరు జిల్లాలో అర్బన్ డెవలప్‌మెంట్ పరిధిలో లేని పోలవరం, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఫేజ్-2 క్రింద ఇళ్ళు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం ఇప్పటికే స్థల సేకరణ పూర్తి చేసింది. అదే విధంగా ద్వారకాతిరుమల, నూజివీడు, ముసునూరు, చాట్రాయి ప్రాంతాల్లో కూడ 2023వ సంవత్సరంలోనే ఇల్లు నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు
64.29 కోట్లు
మరణాలు-66.25 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 492
మరణాలు - 4

**తెలంగాణలో**
తాజా కేసులు- 12
మృతులు -0

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:20/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 889978
2nd Prize Rs.7000/- 56832
3rd Prize Rs.3500/-
01800 08574 21879 55274 57167
71743 77084 81466 83278 87013
4th Prize Rs.200/-
2704 3899 4514 4713 5486 6397 8645
8792 9382 9500
5th Prize Rs.100/-
1055 1545 1624 1852 4611 5381 7104
7382 8059 8596
6th Prize Rs.50/-
0091 1737 3541 5158 7121 8131 9061
0173 1872 3611 5249 7234 8161 9159
0187 2084 3712 5402 7324 8286 9197
0255 2088 3771 5421 7391 8288 9282
0433 2238 3780 5507 7534 8304 9302
0446 2264 3849 5509 7539 8319 9512
0541 2341 3906 5558 7552 8457 9695
0628 2445 3924 5668 7633 8464 9876
0737 2472 4138 5818 7712 8506 9880
0911 2635 4151 5915 7751 8513 9976
1268 2879 4268 5957 7851 8514
1355 3198 4445 5979 7932 8872
1387 3231 4631 6014 7977 8878
1482 3348 4676 6244 8037 8912
1530 3353 4985 6423 8127 8958

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 353421
2nd Prize Rs.7000/- 01513
3rd Prize Rs.3500/-
03654 06316 12628 27140 28653
54773 61951 79473 86578 98155
4th Prize Rs.200/-
0284 1537 5750 5829 6440 7518 7608
7672 8584 9374
5th Prize Rs.100/-
0239 1610 1689 4856 5247 6305 7121
7971 8277 8781
6th Prize Rs.50/-
0074 1007 2432 3846 5031 7124 9354
0199 1305 2485 3891 5060 7438 9376
0264 1407 2488 3917 5153 7565 9487
0278 1592 2527 4026 5237 7595 9494
0373 1621 2694 4088 5244 8204 9513
0383 1649 2828 4233 5358 8280 9516
0409 1691 2958 4254 5361 8305 9517
0523 1700 3027 4342 5370 8536 9740
0667 1847 3175 4418 5525 8598 9800
0677 1853 3326 4469 5709 8960 9976
0748 1907 3395 4471 6043 8999
0867 1988 3465 4474 6192 9136
0869 2224 3475 4544 6235 9142
0947 2272 3546 4549 6462 9174
0951 2285 3584 4813 6786 9317

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:20/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 233586
2nd Prize Rs.7000/- 83184
3rd Prize Rs.3500/-
01832 24686 40474 44029 54080
57127 61099 71967 79857 99889
4th Prize Rs.200/-
0011 0928 1187 1499 2987 5429 6730
7929 8756 9131
5th Prize Rs.100/-
0053 2613 2699 4414 5175 5287 5839
6038 6628 8390
6th Prize Rs.50/-
0000 1285 2893 4169 5985 7477 8864
0037 1404 2927 4212 6191 7716 8938
0261 1632 2984 4400 6303 7865 8981
0314 1656 2994 4477 6394 8005 9096
0439 2023 3119 4734 6556 8053 9269
0588 2077 3396 4753 6698 8139 9364
0647 2236 3398 4796 6845 8274 9483
0708 2314 3548 5016 6878 8283 9789
0759 2355 3570 5045 6907 8330 9869
0804 2384 3640 5411 6917 8372 9981
0823 2390 3784 5495 6938 8387
0848 2581 3808 5514 7032 8461
0875 2590 3964 5641 7246 8702
0959 2712 4023 5703 7289 8802
1084 2820 4159 5884 7336 8838

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 925347
2nd Prize Rs.7000/- 71014
3rd Prize Rs.3500/-
24119 29950 54944 56322 71806
72216 74083 79828 80970 92725
4th Prize Rs.200/-
0264 0273 0694 0883 1540 1938 3299
6536 8920 9316
5th Prize Rs.100/-
3308 3841 4319 4910 5162 5430 5442
7019 7582 9706
6th Prize Rs.50/-
0049 1369 3225 4466 5911 7020 8753
0052 1453 3281 4594 6038 7091 8837
0055 1516 3309 4648 6044 7112 8856
0136 1740 3311 4858 6221 7279 9052
0142 1798 3474 4940 6248 7290 9087
0144 1836 3644 4966 6268 7325 9125
0225 1943 3680 4967 6356 7416 9222
0259 2048 3910 4968 6525 7747 9255
0446 2101 3990 5123 6582 7980 9823
0458 2260 4112 5134 6650 8023 9949
0810 2272 4126 5193 6662 8081
0962 2867 4234 5370 6904 8151
1057 2968 4329 5585 6938 8450
1197 3149 4332 5595 6979 8463
1236 3168 4352 5808 6981 8579

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:20/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 726479
2nd Prize Rs.7000/- 72732
3rd Prize Rs.3500/-
25452 30849 68591 82933 85939
86552 88008 90381 92737 94200
4th Prize Rs.200/-
0517 2213 3138 4070 4296 5631 6663
8391 8873 9041
5th Prize Rs.100/-
0783 1345 1697 1743 2877 4895 4912
5435 5671 7753
6th Prize Rs.50/-
0026 1936 3293 5242 6433 7399 9180
0088 1943 3445 5255 6604 7446 9283
0126 2036 3466 5311 6628 7570 9329
0188 2095 3733 5379 6734 7844 9432
0214 2216 4036 5526 6863 7891 9471
0503 2345 4047 5604 6866 7933 9608
0579 2509 4127 5682 6867 8141 9620
0635 2513 4458 5757 6891 8359 9730
0836 2552 4476 5909 7013 8600 9740
0883 2589 4477 5918 7034 8631 9770
1148 2624 4557 5937 7038 8635
1241 2668 4750 5984 7043 8921
1573 2752 4861 6183 7078 8973
1768 2760 4963 6199 7163 9028
1819 2872 5131 6415 7334 9056

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 432975
2nd Prize Rs.7000/- 21120
3rd Prize Rs.3500/-
11257 13429 24621 40737 48981
70072 70177 91651 96676 99227
4th Prize Rs.200/-
2414 3915 4184 4315 4352 6946 7627
8582 8741 9734
5th Prize Rs.100/-
0317 0408 3971 4123 4480 5406 6052
7202 7826 9720
6th Prize Rs.50/-
0097 1819 3146 4364 5909 7524 9596
0152 1916 3327 4535 6018 7573 9751
0160 2025 3473 4599 6070 7597 9804
0218 2085 3631 4666 6130 7743 9839
0240 2206 3647 4707 6147 7790 9856
0508 2278 3656 4738 6227 7922 9886
0661 2369 3684 4765 6279 7980 9910
0709 2462 3724 4848 6402 8117 9968
0762 2617 3763 5069 6533 8219 9974
0827 2633 3885 5146 6551 8447 9977
1209 2844 3966 5203 6714 8828
1356 2960 4023 5460 6737 8835
1548 3038 4107 5551 6740 9275
1648 3071 4288 5578 6961 9321
1693 3134 4350 5603 7046 9397

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:20/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 635708
2nd Prize Rs.7000/- 26128
3rd Prize Rs.3500/-
00302 02552 18413 19533 21626
44049 47388 78531 86569 95357
4th Prize Rs.200/-
1208 2300 4058 4794 5932 7459 8058
8255 8441 9122
5th Prize Rs.100/-
2155 3171 4138 4698 7587 7672 8444
9158 9885 9911
6th Prize Rs.50/-
0052 1387 3116 4897 5949 7840 9043
0058 1603 3190 4941 6002 7892 9053
0077 1777 3636 4945 6144 8053 9298
0089 1851 4091 4949 6262 8090 9323
0137 2006 4098 4981 6376 8210 9344
0362 2030 4168 5172 6614 8227 9433
0562 2200 4370 5264 7246 8326 9684
0613 2254 4399 5367 7342 8471 9822
0787 2270 4475 5445 7369 8506 9896
0845 2481 4536 5460 7535 8673 9942
1139 2679 4607 5484 7553 8840
1150 2720 4616 5577 7586 8899
1159 2796 4693 5583 7711 8915
1218 2935 4821 5591 7808 8946
1334 2962 4848 5805 7831 9024

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 869219
2nd Prize Rs.7000/- 93176
3rd Prize Rs.3500/-
42613 52391 60196 62889 69840
70597 75282 79395 82692 92168
4th Prize Rs.200/-
0916 1277 1953 2944 3635 3684 4396
4457 7613 9701
5th Prize Rs.100/-
0652 2021 2215 3698 4346 4932 5718
5981 7467 7681
6th Prize Rs.50/-
0395 1875 3551 5278 6604 7767 8835
0398 2131 3556 5321 6841 7857 9029
0501 2208 4041 5507 6938 7869 9326
0532 2362 4085 5629 6954 7875 9340
1059 2697 4138 5931 6962 7885 9463
1105 2735 4149 5941 7061 7919 9484
1273 2745 4378 6037 7172 7926 9500
1314 2887 4472 6122 7301 8077 9643
1491 3010 4532 6216 7389 8119 9937
1558 3038 4555 6305 7420 8169 9948
1612 3153 4647 6406 7468 8306
1727 3202 4654 6473 7696 8388
1749 3325 4716 6485 7708 8540
1795 3381 4945 6564 7741 8596
1850 3515 5206 6595 7752 8638

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:20/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 327682
2nd Prize Rs.7000/- 55442
3rd Prize Rs.3500/-
03154 12909 24223 32950 35478
48296 57946 83274 86412 95786
4th Prize Rs.200/-
3532 4903 6366 6442 6572 6679 8093
9176 9287 9744
5th Prize Rs.100/-
2843 4122 5128 5508 6303 6434 7850
8050 9029 9359
6th Prize Rs.50/-
0065 1668 3475 4432 5452 7197 8755
0151 1739 3554 4474 5709 7253 9067
0166 1760 3710 4548 5873 7257 9132
0450 1994 3756 4680 5875 7318 9252
0456 2101 3851 4854 5965 7352 9465
0701 2215 3916 4875 6348 7362 9570
0719 2251 3931 4931 6494 7429 9596
0827 2512 3987 4988 6542 7674 9729
0931 2637 4053 5061 6630 7832 9831
0951 2755 4096 5200 6636 8199 9920
0976 2990 4168 5216 6779 8245
1224 3282 4181 5242 6917 8263
1304 3291 4204 5396 6926 8443
1633 3359 4228 5427 6937 8587
1643 3448 4360 5450 6946 8594

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 145483
2nd Prize Rs.7000/- 85131
3rd Prize Rs.3500/-
01115 01794 22244 67668 77639
79746 85796 88055 94017 97821
4th Prize Rs.200/-
0794 1165 1543 2954 3315 3654 4537
7217 7580 9546
5th Prize Rs.100/-
0836 1209 1802 5733 7295 7953 8747
8766 9032 9762
6th Prize Rs.50/-
0083 1734 3336 5217 6354 7537 9115
0125 1871 3374 5264 6467 7542 9351
0328 1880 3478 5313 6551 7772 9392
0542 2002 3593 5342 6883 7932 9401
0628 2050 3665 5389 6992 7968 9408
0661 2115 3863 5593 7049 7975 9432
0742 2363 3874 5676 7060 8377 9525
0764 2504 4233 5775 7112 8384 9558
0875 2510 4388 5874 7117 8579 9648
0915 2651 4684 5925 7234 8624 9760
1063 2886 4700 5960 7401 8665
1363 3074 4806 6028 7443 8722
1421 3190 5026 6088 7454 8830
1441 3244 5059 6236 7528 8894
1592 3320 5142 6307 7533 8939

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:20/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 258226
2nd Prize Rs.7000/- 71992
3rd Prize Rs.3500/-
14214 25233 36411 36836 47519
58727 69322 71320 82521 93409
4th Prize Rs.200/-
1843 2482 2765 3235 3690 3898 4200
5915 8055 9264
5th Prize Rs.100/-
0757 1329 2240 5574 5689 5882 6132
6182 6674 6789
6th Prize Rs.50/-
0046 1682 3052 4429 5764 7015 8471
0077 1803 3098 4552 5829 7072 8590
0149 1878 3254 4771 5926 7163 8698
0224 1994 3308 4883 6122 7713 8705
0251 2019 3372 4893 6201 7725 9128
0275 2367 3407 5103 6241 7864 9365
0351 2496 3438 5278 6317 7867 9411
0666 2515 3456 5330 6334 7888 9595
0708 2651 3608 5331 6352 8159 9643
0893 2659 3768 5452 6478 8162 9774
0916 2681 3803 5488 6486 8171
1144 2779 3872 5550 6506 8212
1484 2918 4041 5580 6822 8270
1522 3005 4335 5605 6888 8276
1555 3016 4354 5667 6915 8383

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 513479
2nd Prize Rs.7000/- 35602
3rd Prize Rs.3500/-
13691 24661 35434 46475 57211
68359 79124 79996 81529 92742
4th Prize Rs.200/-
0519 1017 2609 4656 5586 6944 7418
7573 8616 9391
5th Prize Rs.100/-
1084 2849 3278 4303 5437 5740 5994
6374 6651 9090
6th Prize Rs.50/-
0053 2176 3774 4866 6627 7563 9390
0067 2185 3824 4979 6710 7566 9441
0106 2291 3874 5000 6761 7666 9480
0362 2323 3891 5140 6799 7709 9526
0420 2503 3944 5304 7000 7827 9559
0440 2530 4069 5676 7033 8177 9640
0464 2608 4162 5867 7141 8331 9720
0592 2703 4347 6158 7154 8354 9834
0607 2892 4416 6365 7355 8614 9899
0750 2901 4448 6499 7395 8751 9948
0968 3109 4551 6526 7405 8851
1095 3112 4559 6566 7408 9026
1309 3147 4648 6582 7414 9176
1523 3331 4745 6604 7475 9314
1895 3757 4775 6613 7516 9330

# 'శ్రీవాణి' నిధులతో ఆలయాల నిర్మాణం

## సనాతన హిందూ ధర్మవ్యాప్తికి సహకారం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సనాతనధర్మ వ్యాప్తికి చేస్తున్న కృషిలో భాగంగా "శ్రీవాణిట్రస్ట్"నిధులతో విస్తృతంగా ఆలయాల నిర్మాణం, ఆలయాల అభివృద్ధికి దృష్టి సారించింది. ఇందుకోసం శ్రీవాణిట్రస్ట్ విరాళాల నిధులు దాదాపు 500కోట్ల రూపాయలకుపైగా చేకూరాయి. ఈ నిధులతో 25కోట్ల రూపాయలతో రెండవదశలో 502 ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు రూపొం దించి అమలుచేసేదిశగా చర్యలుతీసుకుంటోంది. సనాతన ధర్మ వ్యాప్తిలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో ఎస్‌సి, ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో మతమార్పిడులను అరికట్టేందుకు శ్రీవాణిట్రస్ట్ ఆధ్వర్యంలో ముందుగా 111 ఆలయాల నిర్మాణం చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రిక అయిన శ్రీవాణి ట్రస్ట్‌ను మరింత బలోపేతం చేసుకుని అవసరమైన చోట్ల నూతనఆలయాల నిర్మాణం, పలు ప్రాంతాల్లో ప్రజల నుంచి, ఆయా ఆలయాల నిర్వాహకుల నుంచి వస్తున్న విజ్ఞప్తులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు టిటిడి సుముఖత చూపుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో రెండో దశలో ఎస్సీ,ఎస్టీ,బిసి మత్స్యకార ప్రాంతాల్లో ఎంపికచేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో ఆలయాల నిర్మాణం జరగనుంది. వీటిలో తొమ్మిది శ్రీవారిఆలయాలు, రామాలయాలు 77, రెండు హనుమంతుని ఆలయాలు, మూడు శివాలయాలు, ఇరవై వరకు గ్రామదేవతల ఆలయాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇప్పటికే శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 1342 ఆలయాల నిర్మాణం చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించగా, ఇందులో మొదటి దశలో 502 ఆలయాలను నిర్మించారు. ఈ ఆలయాల్లో నిత్యధూపదీప నైవేద్యాలను కూడా టిటిడి పర్యవేక్షిస్తోంది. ఇప్పటికే ఆలయాల నిర్మాణం పూర్తయిన 502 ఆలయాలకు, నిర్మాణం జరగనున్న 111 ఆలయాలకు అవసరమైన భజన సామాగ్రి అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో భక్తుల భాగస్వామ్యంతో భక్తిభావాన్ని పెంపొందించే దిశగా కార్యాచరణ సిద్ధం చేసి అమలుచేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాల నిర్మాణం, పునరుద్దరణ, జీర్ణోద్ధారణ పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు సమీకరించే ఆశయంతో 2019లో శ్రీవాణిట్రస్ట్‌ను అప్పటి అదనపు ఇఒ, ప్రస్తుత టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దూరదృష్టితో ఏర్పాటుచేశారు.

గత మూడుసంవత్సరాలలో సుమారుగా 500కోట్ల రూపాయల మేరకు ట్రస్ట్‌కు నిధులు సమీకరించారు. ఈ ట్రస్ట్‌ద్వారా ప్రతిరోజూ 10,500 రూపాయలకు విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్ రూపంలో భక్తులకు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రశాంత దర్శనం చేయిస్తున్నారు. ఇందులో 10వేల రూపాయలు విరాళంగా స్వీకరిస్తున్నారు. శ్రీవాణిట్రస్ట్‌కు భక్తులనుంచి వస్తున్న స్పందనతో ఆన్‌లైన్‌లో కూడా విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను టిటిడి మంజూరు చేస్తోంది. ప్రత్యేకంగా రోజుకు సుమారుగా 500 మంది వరకు భక్తులు ఈ ట్రస్ట్‌ద్వారా సంతృప్తికరంగా కులశేఖరపడి వరకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిట్రస్ట్ ద్వారా విరాళాల స్వీకరణ, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో జారీచేసే విధానంకూడా భక్తుల సౌలభ్యం కోసం తిరుపతిలోని మాధవంవిశ్రాంతి నిలయంకు మార్పుచేస్తున్నారు. రానున్న డిసెంబర్ 1వతేదీ నుంచి తిరుపతిలోనే మాధవంలో ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు ఇక్కడే వసతి కూడా అందుకునేందుకు చర్యలు తీసుకున్నారు. ఆన్‌లైన్‌లోటిక్కెట్లు పొందిన భక్తులకు మాధవంలోనే వసతి కల్పించనున్నారు. ఈ ఆలయాల నిర్మాణంతో ప్రజలు భక్తివాతావరణం నెలకొంటుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



ఆదివారం అనంతపురంలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# 2019 ఎన్నికల్లోనే ముగిసిన చంద్రబాబు కథ

## కర్నూల్ జిల్లాలో ఫ్రస్టేషన్‌తోనే బాబు వ్యాఖ్యలు

### హైకోర్టు కావాలని అడిగితే అసభ్యంగా మాట్లాడతారా ?

### ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబరు 19 ప్రభాతవార్త బ్యూరో :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు 2019 లోనే చివరి ఎన్నికలు అయిపోయాయని, అప్పుడే ఆయన కథసమాప్తమైందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా, డ్రామాలు ఆడినా మరోసారి చంద్రబాబుకు అధికారం దక్కదని స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని 9వ డివిజన్‌లో కార్పోరేటర్ దేవితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరిస్తూనే స్థానికంగా వున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినాయకత్వంలో మూడేళ్లుగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రజలు సంతోషంగావుంటే టిడిపి, ప్రతిపక్ష పార్టీల నాయకులు మాత్రమే ఏడుస్తున్నారన్నారు. కర్నూల్ పర్యటనలో చంద్రబాబు వాడిన భాష, చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే అనంత ఖండించారు. కర్నూల్‌లో హైకోర్టు కావాలని అక్కడి ప్రజలు నిరసన తెలిపితే సమాధానం చెప్పుకోలేని చంద్రబాబు ఫ్రస్టేషన్‌లో నేను రౌడీని, తరిమి కొడతా అంటూ దూషించడం తగదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో సిఎం జగన్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు, బిజెపితో పాటు వారికి మద్దతు తెలిపిన జనసేన పార్టీలవల్ల రాష్ట్ర ప్రజలకుఒరిగింది ఏమిలేద న్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను అప్పుడు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.

2019లోనే చంద్రబాబుకు చివరి ఎన్నికలు అయిపోయాయని, 2024ఎన్నికల్లో చంద్రబాబుతో కలిసి వచ్చే పార్టీలకు చివరి ఎన్నికలు అవుతాయని జోస్యం చెప్పారు. ఓటమిని ముందే గ్రహించే అన్ని పార్టీలు ఒకటవుదామని చంద్రబాబు అంటున్నారన్నారు. ఏముసుగులో వచ్చినా, ఎంత మంది కలుసుకున్నా వచ్చేఎన్నికల్లో వైఎస్సార్సీ అఖండ విజయం ఖాయమని ఎమ్మెల్యే అనంత ధీమా వ్యక్తం చేశారు.



# తిరుమలలో భారీగా పెరిగిన భక్తులు

## దర్శనానికి 24గంటలు

**తిరుమల,నవంబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైనకార్తీకమాసంలో హరిహరులను దర్శించుకుంటే మోక్షం లభిస్తుందనే విశ్వాసంతో వారాంతంలో తిరుమలకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు. ఆదివారం ఉదయానికి సామాన్యభక్తులు స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సి న అవసరం ఏర్పడింది. తిరుమలకు చేరుకున్న భక్తులకు కంపార్టుమెంట్లలోనే గంటల తరబడి నిరీక్షణతో దేవుడు కనిపిస్తున్నాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయానికి వైకుంఠమ్ 2లోని కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తులకు 24గంటలు సమయం పడుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అత్యంత పవిత్రమెన మాసం కావడంతో కాలినడకనకూడా ఎక్కువగా వస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి సాధారణ సర్వదర్శనం కోసం భక్తులు కంపార్టుమెంట్లలో వేచివున్నారు. సాయంత్రంవరకు 55వేలమంది భక్తులు మహాలఘులో వెంకన్న దర్శనం చేసుకున్నారు. శనివారం రాత్రి వరకు 79,471మంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

# కవులు,కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి



జాతీయ సాంస్కృతిక సమ్మేళనంలో రెండవ రోజు కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న లక్ష్మీపార్వతి

**విజయవాడ,నవంబరు20, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కవులు, కళాకారులకు ప్రభుత్వం ఇకపై అండగా ఉంటుందని ఏపీ తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు.తెలుగుకు అత్యంత ప్రాధాన్యతను కల్పించేదిశలో తమ అకాడమీ చర్యలు తీసుకుంటుందన్నారు.ఆదివారం మల్లెతీగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతి ఉత్సవాల రెండవ రోజు కార్యక్రమంలో అంతర్భాగంగా ఆమె ప్రారంభ సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.నవ్యాంధ్రరచయితల సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె ప్రసంగిస్తూ ఆర్ధికపరమైన వనరులు లేకున్నా,తన సోదరుడు కలిమిశ్రీ నేతృత్వంలో మల్లెతీగ కరోనానంతర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన సాంస్కృతిక సమ్మేళనం స్ఫూర్తిదాయకమన్నారు. లోహం, మోహంమోజులోపడితే జీవితం అగాధమేనన్నారు.సంపాదనపై మోజుతో మనిషి పనిచేస్తే జీవితం అంతవరకే పరిమితం అవుతుందన్నారు. తక్కువ,ఎక్కువలకు భిన్నంగా సమ్మేళన నిర్వహించిన తీరుబాగుందన్నారు. ఇందులో సమిష్టి కృషిఉన్న ఏకవ్యక్తి సేన కృషే అధికమన్నారు.ఈ సమావేశంలో ఆర్టీఐ కమీషనర్ శ్యామూల్ జోనాధన్ సూచించినట్లుగా ఇకపై విజయవాడలో సాంస్కృతిక సమ్మేళనాలను ప్రభుత్వ ఖర్చుతో నిర్వహిస్తామన్నారు.బిక్కి కృష్ణ అధ్యక్షోపన్యాసంలో సాహిత్యం,కళలు పట్ల పాలకవర్గాల విధానాలను తప్పుపట్టారు.ఆఖరికి సాంస్కృతిక సంస్థలను నిర్వహించే వారు ఒక గుంపును తయారు చేసుకుని వారేనే కవులుగా గుర్తిస్తూ. ఓ చట్రంలో కొందరు కవులను చేర్చివారికే బాకాలు ఊదే పరిస్థితి ఏర్పడిందన్నారు.

ప్రతిభకన్నా సిపార్సులు,బానిసలుగా వ్యవహరించేవారికి అవార్డులు ఇవ్వడం దారుణమన్నారు.సాహిత్య అకాడమీ అవార్డులుకు ఏ పుస్తకాన్ని పరిశీలించారనేది లేకుండా కొందరు భజన పరులకు అవార్డు ఇస్తున్నారన్నారు.ఈ ఏడాది మాత్రమే సమర్దుడైన యువకవికి ఇచ్చారన్నారు.ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.దీనికి అనుసరణగా జరిగిన కార్యక్రమంలో ఘంటా స్మారక పురస్కారాలను వ్యంగ్య చిత్రకారులకు,పాత్రికేయులకు లక్ష్మీపార్వతి అందించారు. కలిమికొండ సాంబశివరావు, ఇస్కారాజేష్, చొప్పా రాఘువేంద్రశేఖర్, వెంకట రమణ, యేమినేని వెంకటరమణ,వల్లూరు ప్రసాద్,షేక్‌మూన్నూరు గౌస్ మోహిద్దీన్, హరిప్రసాద్, సురేష్‌బాబు తదితర జర్నలిస్టులను లక్ష్మీపార వ్వతి సత్కరించారు. ఆ వెంటనే తెలుగు కవిత్వం తీరు తెన్నులపై ప్రసిద్ద కవి బంగ్రాజు కంఠ సభాధ్యక్షులు జరిగిన సదుస్సులో గుంటూరు లక్ష్మీనర్సయ్య కీలక ప్రస్తావన చేస్తూ సమకాలీన వ్యవస్థ కవిత్వం తీరు తెన్నులు అనే విషయంలో సున్నిత విమర్శ,విశ్లేషణ జరగాలన్నారు.కవిత్వం వస్తువు వ్యక్తిత్వం ,అస్తిత్వం ప్రధానంగా రాస్తున్న తరుణంలో ప్రేమ విఫలమై గుండె పగిలిన వాడు రాసిన కవిత్వం కుడా వైరుధ్యంతో కూడుకున్నదన్నారు.నిన్నప్పుడోడే ప్రస్దిద్దులైన వ్యక్తుల కవిత్వాన్ని వస్తువుగా తీసుకోక పోవడం,అలా కవిత్వం రాయలేదనడం సరైన విమర్శకాదన్నారు.కవిత్వం వైరుద్యంతోనే వస్తుందన్నారు. ప్రతి కవిత్వం వస్తువు, శిల్పం పరుధులు దాటుతున్నప్పుడు సాహిత్య విస్తృతి గురించి పెద్దగా చర్చించినవసరం లేదన్నారు.ప్రసిద్ద కవి.విమర్శకులు కొపర్తి సమకాలీన కవిత్వం,సాహిత్య ప్రక్రియలు ఇతనపరిస్దితులపై సమగ్రంగా మాట్లాడారు.కోసూరి రవికుమార్ కవిత్వంలో గాఢత తదితరంశాలపై మాట్లాడుతూ కొత్త కవులు అవసరం చాలా ఉందన్నారు.ఇప్పటి సామాజిక పరిస్దితుల దృష్ట్యా కవులు శ్రీశ్రీ మహా ప్రస్తానం కనీసం పది పర్యాయాలు చదవాలని విరసం అధ్యక్షుడు అరసవల్లి కృష్ణ అన్నారు.

# జగన్ ప్రభుత్వం మహిళలకు అందించిన అస్త్రం దిశ యాప్

## 1.10 కోట్లు దాటిన దిశ యాప్ రిజిస్ట్రేషన్లు : విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం,నవంబరు 20, ప్రభాతవార్త:** దిశ యాప్ మహిళల రక్షణ కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన అస్త్రం, ఆధునిక సమాచార సాంకేతికతతో రూపొందించిన ఈ యాప్ మహిళల భద్రతకు పూర్తి భరోసా నిస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలు వెల్లడించారు. రికార్డు స్థాయిలో ఈయాప్‌ను మహిళలు డౌన్లోడ్ చేసుకుంటుండడమే ఇందుకు నిదర్శమని అన్నారు. ఇప్పటి వరకూ 1.10 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మహిళలకు అండగా నిలిచే దిశ యాప్ వ్యవస్థపై జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయనిఅన్నారు. 23 వేలకుపైగా కాల్స్‌కు తక్షణం స్పందించడం జరిగిందని, 3560 ఘటనల్లో బాధితులకు పోలీసులు అండగా నిలిచారని, 2323 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకుసంబంధించిన తేదీలు ప్రకటించడంతో పలు అంశాలపై తన వాణిని వినిపించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎదురుచూస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు. మహిళల భద్రత, ఉద్యోగ, ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణం, రైలు, రోడ్డు, విమాన మార్గాలకు చెందిన మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, మత్స్య సంపద ఉత్పత్తులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన సమస్యలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదతర అంశాలపై పార్లమెంట్‌లో తమ వాణిని గట్టిగా వినిపిస్తామని అన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం తదితర సామాజిక మాధ్యమాల యాజమాన్యం సంస్థ మోటా ఇండియాకు హెడ్‌గా, వైస్ ప్రెసిడెంట్‌గా ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థి సంధ్య దేవనాధన్ నియమించబడడం ఎంతో గర్వించదగ్గ విషయమని, ఈమేరకు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి తెలిపారు.

# ధర్మసత్రాల నిర్మాణంలో దాతల భాగస్వామ్యం

## కైలాస్ సదన్‌కు విరాళాల వెల్లువ



కైలాససదన్‌లో గదికి విరాళం అందిస్తున్న హైదరాబాదుకు చెందిన సత్యనారాయణ రాజు

**శ్రీకాళహస్తి, నవంబరు 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్మిస్తున్న ధర్మ సత్రాల నిర్మాణంలో దాతలు ముందుకు రావటం అభినందనీయమని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం హైదరాబాదుకు చెందిన టి.వెంకటసత్యనారాయణరాజు (టివిఎస్ ఎన్‌రాజు) పద్మావతి కుటుంబం రూ.15లక్షల విరాళం అందించారు. సత్యనారాయణ రాజు కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. దర్శనం చేసుకున్న వారికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు ఆలయంలో సేవలు, పూజలు, భక్తుల సౌకర్యార్థం భరద్వాజ తీర్థ పరిసరాల్లోని కైలాసగిరుల్లో తిరుమల తరహా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టారు. ఇప్పటికే ఇక్కడ టిటిడి డార్మెంటరీలు, దేవస్థానంచే 125 గదుల కైలాససదన్‌ను నిర్మించారు.ఇక్కడ ఆధునిక సదుపాయాలతో కూడుకున్న పార్కులు ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న రాజు కుటుంబానికి చైర్మెన్ కైలాససదన్ గురించి వివరించారు.వారిని కైలాసగిరులకు తీసుకెళ్ళి చూపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల బస సదుపాయంకోసం తీసుకుంటున్న చొరవను సత్యనారాయణ రాజు అభినందించారు. ఇక్కడ కొత్తగా మరికొన్ని బస సదుపాయాల కోసం ప్రణాళిక రూపొందించినట్లు చైర్మెన్ వివరించారు. ఒక్కొక్క సూట్ గదికి రూ.15లక్షలు సింగిల్ గదికి రూ.8 లక్షలు విరాళంగా నిర్ధారించినట్లు తెలిపారు.

దాంతో సంతృప్తి చెందిన సత్యనారాయణ రాజు వెంటనే రూ.15లక్షలవిరాళాన్ని సూట్‌గదికి చెక్కును అందజేసారు. ఎవరైనా సరే విరాళాలు అందించిన వారికిగాని వారి కుటుంబసభ్యులకు ఏడాదిలో 90 రోజుల పాటు ఉచితంగా గదులు కేటాయించబడుతుందని చైర్మెన్ శ్రీనివాసులువివరించారు.

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా తిరిగే మరో ఐదు రైళ్ల వేగం పెంపు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 20 ప్రభాతవార్త:** సీమాంధ్ర జిల్లాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళ వేగాన్ని నేటి నుంచి గరిష్ట వేగంతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని రేణికుంట-గుత్తి-వాడి సెక్షన్లలో ఈనెల 21 సోమవారం నుండి గంటకు 130 కిలోమీటర్ల వేగంతో తిరిగే రైళ్ళ వివరాలు ఇలా ఉన్నాయి. 1.జైపూర్-యశ్వంత్‌పూర్-జైపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 82654/53 సువిధ వీక్లిఎక్స్‌ప్రెస్. 2. గోరఖ్‌పూర్-యశ్వంత్‌పూర్-గోరఖ్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 22533/34 వీక్లి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్. 3. తిరుపతి-జమ్ముతావి-కడపల మధ్య తిరిగే నెంబర్ 22705/06 తిరుమల డైలీ ఎక్స్‌ప్రెస్. 4: కడప-విశాఖపట్నం-కడపల మధ్య తిరిగే నెంబర్ 17487/88 తిరుమల డైలీ ఎక్స్‌ప్రెస్. 5. తిరుపతి-నిజామాబాద్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 12793/94 రాయలసీమ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అత్యాధునిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బీ బోగీలతో నడ పాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దీంతో ఈ రైళ్లకు సోమవారం నుంచి గరిష్టంగా గంటకు 130 కిలో మీటర్ల వేగంతో నడుపుతున్నామన్నారు.

# సిఫార్సు లేఖలకూ గదుల కొరత!

## భక్తులకు భారమవుతున్న వసతి



**తిరుమల, నవంబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** ఏడకొండలవాడా గోవిందా... గోవింద అంటూ తిరుమలకు చేరుకునే భక్తులకు వసతి పొందడం తలనొప్పి వ్యవహారంగా తయారైంది. రోజురోజుకూ కొండకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో కనీసం వసతి పొందడానికి ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలతోబాటు ఐఏఎస్, ఐపిఎస్,చివరకు టిటిడి అధికారులు,ఉద్యోగులు జారీచేసే సిఫార్సులేఖలను పట్టుకుని వచ్చే భక్తులకు తిరుమలలో నిరాశే ఎదురవుతోంది. ఈ సమస్య వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో మరీ అధికమవుతోంది. కొండపై అధికారులు ,వసతి కల్పన విభాగం అధికారులు కూడా పాలకమండలి సభ్యుల సిఫార్సులేఖలకు ఇస్తున్న ప్రాధాన్యత ఇతర ప్రజాప్రతినిధుల లేఖలకు ఇవ్వడంలేదనే అసహనం, అసంతృప్తి భక్తులు వ్యక్తం చేస్తున్నారు. టిటిడి అధికారులు, ఉద్యోగులు తమ బంధువులు ,సమీప బంధువులు, స్నేహితులు వచ్చినపుడు తమ నుంచి ఆశించే సాయంలో ఇచ్చిన సిఫార్సులేఖలు కూడా వసతి కల్పించలేని దౌర్భాగ్యంలో ఉందంటే కొందరి సిఫార్సుల భారం ఏ పాటిదో అర్థమవుతుందని టిటిడి ఉద్యోగుల ఆవేదన. ఓ వైపు ఉద్యోగులకు ప్రాధాన్యతనిస్తున్నామని ఏకంగా ఇఒ ఏవిధర్మారెడ్డిఎంబిసి ప్రాంతంలో ప్రత్యేకంగా ఉద్యోగుల సిఫార్సులేఖలపై గదులు కేటాయించే కౌంటర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. అయితే ఉద్యోగుల సిఫార్సులేఖలపై కనీసం గదులు కూడా ఇవ్వలేని పరిస్థితి టిటిడిలో తయారైందనే అసహనం, విమర్శలు లేకపోలేదు. భక్తులకు వసతి కల్పనలో చాలీచాలని గదులతో ,పదుల సంఖ్యలో వస్తున్న సిఫార్సులేఖలతో టిటిడి వసతి కల్పన విభాగం అధికారులకు తలనొప్పి వ్యవహారంగా తయారైంది. ఉన్న తక్కువ గదుల్లో చాలావరకు పాలకమండలి పెద్దలు 30 మంది వరకు ఒక్కొక్కరు ఐదారు సిఫార్సులేఖలు తమ అనుచరులకు ఇచ్చేస్తుండటంతో ఏమి చేయాలనే అంతర్మథనం టిటిడి అధికారుల్లో వ్యక్తమవుతోంది. ఏడుకొండలపైకి వచ్చిన భక్తులు తమకు మంచి గది కేటాయిస్తే చాలని ఆశిస్తుంటారు.

తిరుమలలో మొత్తం 7వేలకు పైగా గదులు ఉన్నాయి. ఇందులో ప్రముఖులు, ముఖ్యులు బసచేసే పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ముఖ్యులతోబాటు సామాన్యభక్తులు బసచేసే కాటేజీ,విశ్రాంతి గదులు ఎంబిసి పరిధిలో 683గదులు, సిఆర్ఓ, టిబి కౌంటర్‌ల పరిధిలో 6వేల వరకు గదులు ఉన్నాయి. ఈ గదులన్నీ రోజు వారీగా భక్తులకు కేటాయిస్తుంటారు. ఈ గదుల్లో 2వేల గదులు ఆన్‌లైన్‌లో భక్తులకు కేటాయిస్తున్నారు. అవసరాన్ని బట్టి, గదుల లభ్యత బట్టి కేటాయింపు జరుగుతుంటుంది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల సిఫార్సులేఖలను వసతికల్పన విభాగం అధికారులు ఖాతరుచేయలేకపోతున్నారంటే ఒత్తిడి ఏమేరకు ఉందో అర్థమవుతుంది. ఉన్నగదుల్లో రోజువారీగా పాలకమండలి పెద్దల సిఫార్సులేఖలతో ఒత్తిడి ఎక్కువ ఉన్నట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు గదులు కేటాయింపు అంతంతమాత్రంగానే ఉంటుంది. ఇప్పుడు ఏకంగా రోజువారీగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య 90వేలమందికిపైగా లక్షమంది వరకు వుంది.

వారాంతంరోజుల్లో లక్షమందికిపైగానే భక్తులు వస్తున్నారు. తిరుమలలో ఉన్న గదులు 35వేలమంది భక్తులకు మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది.ఆపై తిరుమలకు భక్తుల సంఖ్య పెరిగితే తంటాలు తప్పడంలేదు. ఇటీవల జరిగిన డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలోనూ పలువురు భక్తులు కొండకు వస్తే గదులు దొరకడం లేదని, ఆన్‌లైన్‌లో గదులబుకింగ్‌కు ఖాళీలు లేవని ఏకంగా ఇఒ దృష్టికి తీసుకువచ్చారు. ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా తిరుమలలో గదుల లభ్యత, కేటాయింపు వివరాలు వివరించారు. భక్తులు తిరుపతిలోనే బసచేయాలని, వసతి పొందాలని విజ్ఞప్తి చేశారు. వసతి కల్పన విభాగాన్ని కూడా తిరుపతికి మార్పు చేయాలనే ఆలోచన ఇప్పటికిప్పుడు కార్యాచరణ సాధ్యంకాదు.

# జగ్గయ్యపేట డ్రీమర్స్అసోసియేషన్‌కు 22 పతకాలు



**జగ్గయ్యపేట, నవంబరు 20 ప్రభాతవార్త:** నేపాల్‌లోని పోఖ్రాలోఎస్‌బికెఎఫ్7వ ఇంటర్నేషనల్ క్రీడా పోటీలలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్‌స్విమ్మర్స్ అసోసియేషన్ క్రీడాకారులు వయసుల వారీగా జరిగిన ఈత పోటీలలో 4రకాల కేటగిరులపోటీల్లో విజయదుందుభి మోగించారని డ్రీమర్స్ అసోసియేషన్ కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, టీమ్ మేనేజర్ అన్నంనేడి కల్యాణ్, అధ్యక్ష,కార్యదర్శులు మండడపు శ్రీనివాసరావు, కలాలి నరేష్‌లు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేపాల్‌లో నవంబరు 16నుండి 19వ తేదీ వరకు నిర్వహించిన పోటీలను ఇందు శ్రీ ఆర్గనేజేషన్ స్పాన్సర్‌షిప్‌తో, సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. ఈ పోటీలలో 9సంవత్సరాల నుండి 90సంవత్సరాల వయస్సు గల స్త్రీ, పురుషులకు ఫ్రీ-స్టైల్, బ్రష్ట్-స్టైల్, బటర్-స్టైల్, బ్యాక్-స్ట్రోక్ మొత్తం 4ఈవెంట్స్‌లో వయసులవారీ కేటగిరుల్లో పోటీలు నిర్వహించారన్నారు. జగ్గయ్యపేట డ్రీమర్స్ అసోసియేషన్ నుండి 4గురు మహిళలు, 7గురు పురుషులు మొత్తం 11మంది పాల్గొని స్వర్ణం-19, రజితం-2, కాంశ్యం-1 మొత్తం 22పతకాలను సాధించారన్నారు. విజేతలు కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, సీనియర్ జర్నలిస్ట్, కో-ఆర్డినేటర్ యలదండి శ్రీనివాసరావు, మహిళా కోచ్ పొట్టాబత్తిన లక్ష్మి, పరిణం రమాదేవి, ఏనుగుల సీతారావమ్మ, రాయపూడి నిహారిక, తుమ్మడపు తిరుపతిరావు, యంద్రాతి రామారావు, చిట్టాల మోహనరావు(ఏసుపాదం), దువ్వల రామకేశవులు, ఎన్.శ్రీనివాసరావులు పలు పతకాలను సాధించారన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు కెసిపి సిమెంట్స్ ముక్త్యాల యూనిట్ యాజమాన్యం క్రీడాకారులకు పూర్తి ఖర్చులను ఏర్పాటు చేయగా, ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రత్యేక చొరవచూపి పోటీలకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేసిందుకు వారికి క్రీడాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

21-11Pg4 :Layout 1 11/21/22 12:06 AM Page 1





వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.

–గాంధీజీ

## రుణభారంతో దాయాది

దాయాదికి ఆర్థిక కష్టాలు ఒక్కసారిగా వచ్చిపడ్డాయి. ద్రవ్యోల్బణం పెరగడం, విదేశీ రుణాలు భారీ సంఖ్యలో పేరుకుపోవడం, చెల్లించలేనిస్థాయికి గత ప్రభుత్వం నుంచే కొనసాగడం వంటి అంశాలు పొరుగుదేశం పాకిస్థాన్‌ను పట్టి పీడిస్తున్నాయి. ఆదేశానికి ఉన్న ఇపుడు మొత్తం రుణం పాకిస్థానీ రూపాయల్లోచూస్తే 12 లక్షలకోట్లుగా ఉన్నాయి. అంటే ఆదేశ జిడిపిలో 23.7శాతంగా ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం మొదటిత్రైమాసికంలోనే ఇలాఉంటే ఇక మొత్తం సంవత్సరం పొడవునా మరింతపెరిగే ప్రమాదం కూడా లేకపోలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో జులై, సెప్టెంబరు మూడు మాసాల్లోనే రుణాలు, ఇతర అప్పులు మొత్తం 62.46 లక్షలకోట్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం కంటే ఎక్కువగాఉంది. గత ఏడాది 50.49 లక్షలకోట్లుగా ఉంది. దేశీయంగా తీసుకున్న అప్పులు కూడా 24.7శాతంపెరిగాయి. అంటే 59.37 లక్షలకోట్లకు చేరుకున్నాయి. దీంతో మొత్తం అప్పులు దేశానికి జిడిపిలో 23శాతంగా ఉన్నాయి. అంటే 3.56 లక్షలకోట్లకు చేరాయి. విదేశీ అప్పులు వాటిపై రుణాలే ఎక్కువ పెరుగుతున్నట్లు తేలింది. అంతేకాకుండా డాలరుతో రూపాయి మారకం విలువల్లో పాకిస్థానీ రూపాయి భారీగా పతనం కావడంకూడా ఇందుకు కారణం అవుతున్నది. విదేశీ రుణాలన్నీ డాలర్ల ప్రామాణికంగానే కొనసాగుతాయి. దేశీయంగా నెలకొన్న పరిస్థితులతో ద్రవ్యోల్బణం పెరిగిందంటే ప్రజల్లో వినిమయశక్తి కూడా తగ్గుతుంది. ఇపుడు పాకిస్థానీ రుణం ఎక్కువపెరగడానికి ఐఎంఎఫ్‌వద్ద తీసుకున్నరుణం పేరుకుపోవడమేనని తెలుస్తోంది. ఐఎంఎఫ్ వద్ద రుణవిడత 120కోట్ల డాలర్లుగా ఉంది. అంతేకాకుండా ప్రస్తుతం పొరుగుదేశం ఆర్థికపరిస్థితి కూడా ఏమంత మెరుగుపడలేదు. దేశీయంగా ఎగుమతులు తగ్గిపోయాయి. దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇంధనభారం కూడా పెరుగుతున్నది. ఉత్పత్తిరంగంకూడా అంతంతమాత్రంగానే ఉంది. దీనికితోడు ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదుల చర్యలు వంటి వాటితో పాకిస్థాన్ అంతర్జాతీయంగా అప్రతిష్టపాలవుతోంది. సాక్షాత్తూ ఐక్యరాజ్యసమితిలో కూడా తరచూ సరిహద్దు వివాదాలు, ఉగ్రవాదంపైనే భారత్ పాకిస్థాన్‌ల మధ్య పతాకస్థాయిలో వాదనలు జరుగుతున్న ఈ తరుణంలో ఆదేశంఇపుడు ఆర్థికవిచ్ఛిత్తికి లోనవుతోంది. ప్రభుత్వానికి ఉన్న దేశీయరుణం 18.7శాతంపెరిగింది. 31.40 లక్షలకోట్లకు చేరింది. ఈ మొత్తంలో విదేశీ రుణం17.99 లక్షలకోట్లుగా ఉంది. గత ఏడాదికంటే చూస్తే 30.2శాతం పెరిగింది. పాకిస్థాన్ భారతీయ స్టేట్‌బ్యాంకు విడుదలచేసిన గణాంకాలనుచూస్తే ఆదేశ ఆర్థికముఖచిత్రం ప్రపంచంలో చిన్నదేశానికి కూడా లేదనిపిస్తుంది. విదేశీరుణాల పరంగా చూస్తే గత ఏడాదితో పోలిస్తే 33.4శాతంపెరిగి 28.94 లక్షలకోట్లకు చేరినట్లు అధికారిక గణాంకాలే చెపుతున్నాయి. రుణపరపతిని క్లియర్ చేసుకోవాలంటే ఇపుడు పాకిస్థాన్‌కు సవాల్‌తో కూడుకున్నపనేనని చెప్పాలి. ఆదేశానికి తొమ్మిదోవిడత జరిగే ఐఎంఎఫ్ సమీక్ష కూడా ఇపుడు కీలకం అవుతుంది. ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజి ఇపుడు పాకిస్థాన్‌కు కీలకం అవుతుంది. అకాలవర్షాలు, భారీ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలకారణంగా పాకిస్థాన్ పరిస్థితిని పరిగణనలోనికి తీసుకుని కొంతమేర సడలింపులు ఇవ్వాలని ప్రధాని షాబాజ్ హుస్సేన్ ప్రభుత్వం ఐఎంఎఫ్‌కు లేఖలురాసింది. పన్నురాబడులు జిడిపి నిష్పత్తిలో కనీసం 11శాతంగా ఉండాలని ఐఎంఎఫ్ షరతులు విధించింది. అందుకు ఆదేశంకూడా తప్పక అంగీకరించాల్సినపరిస్థితులు ఏర్పడ్డాయి. ఇపుడు ఐఎంఎఫ్ నిర్వహించనున్న సమీక్షపైనే విదేశీ రుణదాతలు కూడా ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. దీనికితోడు దిగుమతులపై చెల్లింపులు జరిపేందుకు పాకిస్థాన్‌వద్ద వనరులు కూడా అడుగంటిపోయాయి. దీనితో దిగుమతులపై చెల్లింపుల భారం కూడా అనూహ్యరీతిన పెరిగింది. విదేశీ రుణాల చెల్లింపులు, కనీసం వడ్డీ అయినా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కానీ పాకిస్థాన్‌కు ఉన్న ఆర్థిక వనరులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బాండ్లరూపంలో పాకిస్థాన్ ట్రెజరీ జారీచేసిన సెక్యూరిటీలకు ఐదేళ్లకాలపరిమితి తీరిపోవడంతో ఇపుడు వాటికిసైతం చెల్లింపులు జరిపే పరిస్థితి ఎదురవుతోంది. ఐదేళ్లకాలానికి విడుదలచేసిన సుకుక్ బాండ్ల కాలపరిమితి ఈ ఏడాది డిసెంబరు ఐదో తేదీతో ముగుస్తున్నది. దేశ ఆర్థిక పరిస్థితిపై పాకిస్థాన్ స్టేట్‌బ్యాంక్ గవర్నర్ జమీల్ అహ్మద్ మాట్లాడుతూ విదేశీ కరెన్సీ రిజర్వులు తొమ్మిది వందలకోట్లు మాత్రమే ఉన్నాయి. ఈ మొత్తం విదేశీరుణాలను కొంతమొత్తం, దిగుమతుల చెల్లింపులకు సరిపోతాయని భరోసా ఇస్తున్నారు. అయితే పెరుగుతున్న రుణపరపతి పరిస్థితిపై మాత్రం ఆయన స్పష్టంచేయలేదు. పాకిస్థాన్‌కు విపత్తుల సమయంలో ప్రధానంగా సౌదీఅరేబియా ఆదుకుంటూ వస్తోంది. సౌదీ యువరాజు పర్యటించినప్పుడల్లా పాకిస్థాన్‌కు ఎంతోకొంత రుణసాయం చేస్తుంటారు. ఇప్పటికే 100 కోట్ల డాలర్లవరకూ సాయం అందించింది. ఇంధన సరఫరాకూడా అతితక్కువ ధరలకే అందిస్తుంది అయినా దేశీయంగా ఆర్థికపరిస్థితిని మెరుగుపరుచుకోలేని స్థితిలో షాబాజ్‌ప్రభుత్వంఉంది. వనరులను పెంచుకోవడం, ఉత్పత్తి, సేవలరంగాలు మరింతగా మెరుగుపడాలి. ఆతిథ్య రంగం పరంగా పాక్‌లో అసలు లేనేలేదని చెప్పాలి. అభివృద్ధి చెందిన దేశాల పర్యాటకులు పాక్‌కు రావాలంటేనే భయపడతారు. వీటికితోడు పర్యాటకశాఖపరంగా కూడా పాకిస్థాన్ చర్యలు చేపట్టిన దాఖలాలు కూడాలేవు. అన్నింటి కంటే ముందు ఉగ్రవాదసంస్థల స్థావరాలను కదలించాలి. అలాగే రాజకీయ సుస్థిరత కూడా ఎంతో అవసరం అవుతుంది. ఇమ్రాన్‌ఖాన్‌ప్రభుత్వంనుంచి కూడా పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన దాఖలాలులేవు. ఈపరిస్థితి నుంచి బైటపడాలంటే ఉన్నతస్థాయి విదేశాంగవిధానం, ద్వైపాక్షిక వాణిజ్యం మెరుగుపడాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పకతప్పదు.

స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.



రమణమహర్షి

ఒక వర్గాన్ని అసహ్యించుకుంటూ సోదరత్వాన్ని సాగించలేం.



అబ్రహాం లింకన్

## ప్రజావాక్కు



### ధరలను నియంత్రించాలి

**ప్రభుత్వాలు** పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం లేదు కదా బతుకులు మరింత భారమవుతున్నాయి. దేశం మొత్తం పెట్రోధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటి గురించి పట్టించుకొనే నాయకుడే కనిపించడం లేదు. మనం ఓట్లు వేసి గెలిపించుకున్న నాయకులు వేదికలెక్కిఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం పరిమితమవుతున్నారు. మనిషికి ఇప్పుడు కావల్సింది ప్రణాళికలు కాదు. నిత్యావసర ధరలు, పెట్రోధరలు సాధ్యమైనంతవరకు పెరగకుండాచూడటం. దాదాపు అన్నినిత్యావసరాల ధరలు విపరీతంగాపెరిగిపోతున్నాయి. మరోవైపు కూరగాయలు కొనే పరిస్థితిలేదు. దీనివల్ల సామాన్యుడికిరోజు గడవడం కష్టంగా మారుతోంది. సరుకులను అక్రమంగానిల్వచేస్తూ, కృత్రిమకొరత సృష్టిస్తున్న వ్యాపారుల అక్రమ విధానాలకు అడ్డుకట్ట వేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రజలే గుణపాఠం చెప్పాలి

**ఇటీవలి** మునుగోడు ఉప ఎన్నిక పరాకాష్ఠకు చేరినా ఎన్నికల ప్రహసనానికి అద్దం పట్టింది. దేశంలో ఇప్పటివరకు జరిగిన అత్యంత ఖరీదైన ఉపఎన్నికగా రికార్డు పుటలోకి ఎక్కి బోలెడు అప్రతిష్ట మూట కట్టుకుంది. ఈ ఎన్నికలలో ధనం, మద్యం, ఓటర్లకు ప్రలోభాలు ఏరులైపారగా, పార్టీఫిరాయింపులు రికార్డు స్థాయిలో జరిగాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంస్కరణలకు ఎన్నికల సంఘం, కేంద్రప్రభుత్వం తక్షణం నడుం బిగించాలి. ప్రజాస్వామ్య స్ఫూర్తికిపట్టంకట్టేలా ఎన్నికల ప్రక్రియను సంస్కరించేందుకు వివిధ సంస్థలు, చేసిన మేలిమి సూచనలను తక్షణం బయటకు తీసి అమలు చేయాలి. వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా పార్టీలకుసీట్లు కేటాయించే దామాషా ప్రాతినిధ్య వ్యవస్థను అందిపుచ్చుకోవాలి. టివి, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకునే వీలు కల్పించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### తనిఖీలు, పర్యవేక్షణ పూజ్యం!

**రాష్ట్రంలో** పెద్దపెద్ద రసాయన కర్మాగారాల నుంచి బాణాసంచా వంటికుటీర పరిశ్రమలవరకు తరచూప్రమాదాలు జరగడం, ఎంతోమంది కార్మికులు, సిబ్బంది ప్రాణాలు పోగొట్టుకోవడం నిత్యం జరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి పర్యవేక్షణ, తనిఖీలు జరగకపోవడం ఈ ప్రమాదాలకు మూలకారణంగా భావించాలి. ప్రభుత్వం వెంటనే తగినంతమంది సిబ్బందిని నియమించిపరిశ్రమల్లో అన్నిభద్రతా చర్యలు తీసుకునేలా చూడాలి. ప్రాణాలుకోల్పోయిన కుటుంబాల పరిస్థితి దయనీయం.

-జి.రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణజిల్లా

### పెట్టుబడులు ఎందుకు రావడం లేదు?

**ఈజ్** ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మనమే నంబర్ వన్ అని ముఖ్యమంత్రి అంటున్నారు. అయితే మన రాష్ట్రంలోకి వస్తున్న పెట్టుబడులు క్రమంగా తగ్గుతున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అలాగే దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాల అమ్మకాలు గణనీయంగా పెరుగుతుంటే మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లో గాలిమరల ద్వారా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన పెట్టుబడిదారులు ఇక్కడ పెట్టుబడులకు అనువైన వాతావరణం లేదని గుజరాత్‌కు తరలిపోయారు. వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం ఖర్చుపెట్టి ప్రారంభించిన అమూల్ పాల సేకరణ కేంద్రాలకు కూడా గ్రహణం పట్టింది. ఈ పరిణామాలపై పాలకులు ఒసారి సమీక్షించుకోవాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### భూబకాసురులు

**రాష్ట్రంలో** భూకబ్జాలపర్వం నిరాటంకంగా సాగిపోతుంది. ఆర్థిక సంస్కరణల పిమ్మట పరిశ్రమల పేరుతో ఆశ్రితులకు వందల ఎకరాల భూముల కేటాయింపులతో మొదలైన అక్రమాలు అంతంతై వటుడింతై అన్నట్లు ప్రభుత్వం నియంత్రించే స్థాయి దాటిపోతుంది. కారణం కొందరు రాజకీయనేతలు, అధికారులు భాగస్వాములుగనుక, తెలంగాణ సమైక్యాంధ్ర ఉద్యమాల అల్లర్లతో పరిపాలన కొంతబలహీన పడటం ఆహాడావుడిలో సందట్లో సడేమియా అన్న చందాన కొందరు బడా రాజకీయ నాయకులు భూకబ్జాలు చేసి క్రమంగా క్రమబద్ధీకరణ చేయించు కున్నారు. ఇక అప్పటినుండి స్వామికార్యం స్వకార్యం అన్నట్లు రాజకీయ, అధికారపెద్దల భూకబ్జాలు, అవినీతి పెరిగిపోతున్నాయి. 2014 లో ఏర్పడిన టిడిపిప్రభుత్వం కూడా కొత్త రాజధాని, పోలవరం వంటి ప్రధాన సమస్యలు, సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### బాలల్లో పెరుగుతున్న ఊబకాయం

**ఒకటో** తరగతి నుంచే ర్యాంకులేలక్ష్యంగా నేడు కార్పొరేట్ చదువులు సాగుతున్నాయి. చదువుల ఒత్తిడికి గురై ఆటపాట లేని చిన్నారులు ఊబకాయంసమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ, నగరాల్లోని చిన్నారులు ఊబకాయంతో ఎక్కువ అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఎంతసేపూ స్కూలు, ట్యూషన్, హోంవర్క్, అనికూర్చునే ఉండడం, నిల్వఉన్న ఆహారపదార్థాలు, జంక్‌ఫుడ్ తినడానికి అలవాటు పడడం ఊబకాయ సమస్యకు ప్రధాన కారణం. చిన్నారుల్లో ఊబకాయం భవిష్యత్తులో పెద్దప్రభావం చూపుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతిని నిర్మూలించలేమా?

**అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి కేసులను సత్వర విచారణ జరిపి కఠిన శిక్షలు అమలుచేయాలి. ప్రభుత్వఉద్యోగైనా, ప్రజాప్రతినిధిఅయినా అవినీతికి పాల్పడితే వారిని కఠిన చట్టాలతో శిక్షించేలా సవరణలు రావాలి. ఈ అవినీతి అనే మదుపుటేనుగును కట్టడిచేసే అంకుశం లాంటి కఠిన చట్టాలు రావాలి. ఆ కఠిన చట్టాల అమలు తీరును బట్టి అవినీతి నిర్మూలించబడుతుంది. రాజకీయ అవినీతి నిర్మూలిస్తే అన్ని వ్యవస్థలు వాటి అంతట అవే సర్దుకుంటాయి. ఆ సేతు హిమాచలం భారతజాతి ఒక్కటై చైతన్యవంతమై నేనుసైతం తగ్గేదే లేదు అంటూపోరాడితే రాజకీయ విలువలు, అవినీతిరహిత సమాజాన్ని స్థాపించుకోగలం. గమ్యాన్ని ముద్దాడేవరకు అవిశ్రాంత పోరాటం నేటి భారత జాతికి అత్యంత అవశ్యకంగా భావించాలి.**



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్యం పేరుతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని యజమానినే అవినీతితో దోచుకుతినగల సేవకుడు గల రాజకీయ సంస్కృతి మనదేశంలో బలపడింది. నాయకుడంటే ఒకప్పుడు మాటలపై నిలబడేవాడు. ఇప్పుడు నోట్ల కట్టలతో ఓట్లనుకొనేవాడు. నారు పోయకుండా నీరు పెట్టకుండా పెరిగేవి రెండే రెండు. ఒకటి పొలంలో 'కలుపు'. రెండవది మనదేశంలో 'అవినీతి'. కలుపు వల్ల పొలం నాశనం అవుతుంది. అవినీతి వల్ల మనదేశం సర్వనాశనం అవుతుంది. నేడు అవినీతి ఇందుగలదందు లేదనే సందేహం లేదు. ఎందెందు వెతికినా అందందు సర్వ వ్యవస్థల్లో వికృత రూపంలో వ్యవస్థీకృతమై ఉంది. ఇంకా చెప్పాలంటే అవినీతి వటవృక్షానికి తల్లివేరు 'రాజకీయ అవినీతి' అని ఎన్నో అధ్యయనాలు, నివేదికలు స్పష్టం చేశాయి. అవినీతికి, రాజకీయాలకు అవినాభావ సంబంధాలు ఉన్నాయి. అవినీతి మూలంగా అక్రమ పద్ధతుల్లో సంపాదించిన ధనమంతా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండడంవల్ల దేశంలో ఆర్థిక అసమానతలు పెచ్చరిల్లుతున్నాయి. భారతీయ వ్యవస్థలను ఈ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతితో భ్రష్టుపట్టిస్తున్నారు. మొన్న ఈ మధ్య సుప్రీంకోర్టు న్యాయాధీశులే ఎల్గార్ పరిషత్ గౌతమ్ నవలఖా సామాజిక కార్యకర్త కేసులో ఆందోళన వ్యక్తపరిచారు. ఎంతో అవినీతికి పాల్పడినా ధనబలంతో కొందరు సునాయాసంగా కేసుల నుండి తప్పించుకుంటున్నారన్నారు. ఆ అవినీతిపరులే దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారనే స్వయం ప్రతిపత్తి కలిగిన అత్యున్నత న్యాయాధీశులే ఆవేదన వ్యక్తపరచడాన్ని బట్టి చూస్తుంటే పంచాయతీ నుండి పార్లమెంటు దాకా అవినీతి రూపంలో దోచుకున్నోళ్లకు దోచుకున్నంతగా మారింది అనిపిస్తుంది. చిన్నా చితక అవినీతి (మైనర్ కరప్షన్) జనజీవనంలో వివిధ కార్యాలయాల కలాపాల నుండి మొదలై భారీ అవినీతి మేజర్ కరప్షన్ రాజకీయ కుంభకోణాల వరకు చూస్తున్నాం. వింటున్నాం. ఈ అవినీతిపరులందరూ ఉద్యోగులైనా, రాజకీయ నాయకులైనా కొన్నాళ్లే వారికి గ్రహణం పట్టినట్లు ఉంటారు. ఆ తర్వాత వారే అత్యున్నత స్థాయిలో, స్థానాల్లో ఉంటున్నారు. ఇలా వ్యవస్థలలో అవినీతి సర్వసాధారణమనేలా ప్రజల్ని మానసికంగా తయారు చేశారు. ఇది నేరమనేది మరిచిపోయారు. అంతేకాదు అవినీతి అనే దానిని ప్రభుత్వపన్నులతోపాటు ఇదొక అదనపు (అడిషనల్ టాక్స్)పన్నుగా మార్చేశారు. ఈ పరిస్థితి మూలంగా అన్నివర్గాలు, అత్యున్నత వ్యవస్థలు చేతులెత్తేశాయి. అంటే ఆర్థిక, అధికార, అంగబలం ఉన్నవారే చేతులెత్తితే దీన్ని వ్యతిరేకించిన వారిని నామరూపాలు లేకుండా చేస్తున్నారు. అందుకే ఈస్థితి దాపురించింది. దీన్ని అరికట్టడానికి స్వాతంత్ర్య పోరాటం లాంటి మరో సాంఘిక ఉద్యమం రావాలి. మనదేశంలో ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టైన ఎన్నికల ప్రక్రియలో ఆర్థిక, అంగ బలం గలవారిని, సంపన్నులను, నేరచరిత్ర కలిగిన వారిని గెలుపు గుర్రాల పేరుతో రాజకీయపక్షాలన్నీ ఏరికోరి అభ్యర్థిగా నిలుపుతున్నారు. ఆనాడు ఓటుకు ఒక రూపాయి చొప్పున పంచిన రోజుల నుంచి నేడు ఓటుకు ఐదు వందల రూపాయల వరకు పంచడం చూస్తున్నాం. అంతేకాదు అవినీతితో సంపాదించిన డబ్బును వెదజల్లుతూ ప్రజలను ప్రలోభాల మత్తులో నిండా ముంచుతున్నారు. నేడది ఎక్కడికి దారి తీసింది అంటే డబ్బు ఇవ్వకుంటే ఓటు వేసేదే లేదు అనే స్థాయికి దిగజార్చినారు.



ఇదంతా అవినీతి సొమ్ము కాదాన. ఎన్నికలవేళ కోట్లకు కోట్లు వెదజల్లడం ఆ తర్వాత అంతకు రెట్టింపుగా రాబట్టుకోవడానికి విపరీతమైన అవినీతికి పాల్పడుతుంది నిజం కాదా! ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులపై అనేక ఆశలు పెట్టుకుంటారు. వారి జీవితాలను ఆర్థిక, సామాజిక స్థితిగతులను మార్చి వారికి మంచి భవిష్యత్తును ఇచ్చే చట్టాలతో పాలన అందించాలి. కానీ అది నెరవేరకపోగా సంతలో సరుకుల్లా అమ్ముడుపోతున్నారు. కొనబడుతున్నారు. ప్రజా తీర్పుకు, ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వకుండా అధికారం, పదవి వ్యామోహంలో నైతిక విలువలకు తిలోదాకాలిస్తున్న తీరులో అన్ని రాజకీయ పార్టీలు 'ఎర్ర గురివింద నీతినే' అవలంబిస్తున్నాయి. జనాల ఓట్లతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులను కొంటున్నారు. సామాన్యులు ఎన్నికల్లో నిలబడలేని పరిస్థితిని చూస్తున్నాం. ఇలా భారీ ఖరీదైనవిగా మారిన రాజకీయాల నుండి అవినీతిని ప్రక్షాళన చేయాలి. ఇకనైనా ఈ అవినీతి చీడపీడను కట్టడి చేయకపోతే భవిష్యత్ భారతం ఏమైపోవాలి. ప్రజలను ఇలా తయారు చేసింది, ముమ్మాటికి రాజకీయ నాయకులే. అవినీతికి, రాజకీయాలకు ఉన్న అవినాభావ సంబంధాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి అవినీతికి వ్యతిరేకంగా నిలబడి స్వీయ ప్రయోజనాలు ఆశించని నైతిక విలువలకు కట్టుబడ్డ వారిని పార్టీలు అభ్యర్థులుగా నిలపాలి. అలాంటి వారిని ప్రజలు ప్రలోభాలకు లోబడకుండా ఎన్నుకోవాలి. నేడు రాజకీయాలకు దూరంగా ఉంటున్న మేధావులు, బుద్ధిజీవులు, యువకులు విశాల భారతజాతి భవితవ్య ఆకాంక్షల కోసం రాజకీయాల్లోకి రావాలి. రాజకీయ పక్షాలను నడపాలి. బతకడానికో, అవినీతితో ధనం సంపాదించడానికో రాజకీయాల్లోకి రావొద్దు. పార్టీలను పెట్టవద్దు. ప్రజల బతుకులను మార్చడానికి రాజకీయాల్లోకి రావాలి. పార్టీలు పెట్టాలి. ఎందుకంటే రాజకీయం గానీ పార్టీగానీ, ఉద్యోగమో, వ్యాపార సంస్థో కాదు. దానిని ఒక సామాజిక బాధ్యతతో చేసే సేవగానే, సంస్థగానే నిర్వహించాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవలసిన పత్రికాస్వేచ్ఛ సైతం అధికార పక్షాల కబంధహస్తాల్లో బంధించబడుతుంది. ప్రజల సమస్యలను, అసమ్మతులను నిర్భయంగా తెలియచేసే స్వేచ్ఛ కూడా అధికార పక్షాన చేరిపోతుంది. అంతేకాదు స్వయం ప్రతిపత్తి గల రాజ్యాంగ బద్ధ సంస్థలను, వ్యవస్థలను, దర్యాప్తు సంస్థలను అధికార రాజకీయాలకు ఊడిగం చేయించుకుంటున్నారు. ఇలాంటివేళ 75 ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్న స్ఫూర్తితో అవినీతి, రాజకీయ కల్మషంతో కొట్టుమిట్టాడుతున్న మన దేశంలో వెంటనే సమగ్రమైన సంస్కరణలతో కఠిన చట్టాలతో అవినీతి నిర్మూలించబడాలి. నాటి స్వాతంత్ర్య పోరాటంలోని జాతి నిర్మాతల స్వప్నాలు నెరవేరేలా అవినీతిరహిత, నైతిక విలువలతో కూడిన రాజకీయ నాయకుల కోసం పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి. అవినీతి మరకలేని వారిని అభ్యర్థిగా నిలిపి ధనాన్ని పంచకుండా ఉమ్మడి నిర్ణయాలతో ప్రజల వద్దకువెళ్లి ఓట్లు అడగాలి. అవినీతిరహిత విధానాలతో పంచాయతీ నుండి పార్లమెంటు వరకు బంట్రోతు నుంచి అత్యున్నత అధికారి వరకు పారదర్శకంగా పాలన అందించేలా చూసే బాధ్యతపాలకులపై ఎంతోఉంది. అదే వేళప్రజలు చైతన్యవంతులై అవినీతి లేకుండా మరో ప్రజాఉద్యమాన్ని నెలకొల్పి అన్నివ్యవస్థలను, వర్గాలను, పాలకులను సక్రమంగా నడుచుకునేలా చూడాల్సిన బాధ్యత ఉంది. నేతల అవినీతికి అడ్డుకట్ట వేయలేమా! రాజకీయ నాయకులు కూడబలుక్కొని అవినీతితో దేశ సంపదను వంతులవారీగా దోచుకుతింటున్న తీరుమారాలి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారి కేసులను సత్వర విచారణ జరిపి కఠిన శిక్షలు అమలుచేయాలి. ప్రభుత్వఉద్యోగైనా, ప్రజాప్రతినిధిఅయినా అవినీతికి పాల్పడితే వారిని కఠిన చట్టాలతో శిక్షించేలా సవరణలు రావాలి. ఈ అవినీతి అనే మదుపుటేనుగును కట్టడిచేసే అంకుశం లాంటి కఠిన చట్టాలు రావాలి. ఆ కఠిన చట్టాల అమలు తీరును బట్టి అవినీతి నిర్మూలించబడుతుంది. రాజకీయ అవినీతి నిర్మూలిస్తే అన్ని వ్యవస్థలు వాటి అంతట అవే సర్దుకుంటాయి. ఆ సేతు హిమాచలం భారతజాతి ఒక్కటై చైతన్యవంతమై నేనుసైతం తగ్గేదే లేదు అంటూపోరాడితే రాజకీయ విలువలు, అవినీతిరహిత సమాజాన్ని స్థాపించుకోగలం. గమ్యాన్ని ముద్దాడేవరకు అవిశ్రాంత పోరాటం నేటి భారత జాతికి అత్యంత అవశ్యకంగా భావించాలి. ●

# యేళ్లు గడుస్తున్నా మారని రోడ్ల దుస్థితి

**పిన్నింటి బాలాజీరావు**

రాష్ట్రవ్యాప్తంగా రహదారులు దెబ్బతిన్నాయి. ఎటు చూసినా రాళ్లు తేలిన దారులు. నోళ్లు తెరిచిన గుంతలే దర్శనమిస్తున్నాయి. ఈ రోడ్ల వల్ల వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. వీలున్న చోటల్లా ప్రజల దగ్గర నుంచి సొమ్ములు లాగుతున్న ప్రభుత్వం వారికి కనీసం సరైన రోడ్లు కూడా వేయలేకపోతోంది. పల్లెలు, పట్టణాలే అనుకుంటే నగర రహదారులూ వాటికి తీసిపోని స్థాయిలో దెబ్బతిన్నాయి. రద్దీ ట్రాఫిక్ నుంచి తొందరగా బయటపడి ఇల్లు చేరదామని బండి వేగం పెంచేలోపే వాహనదారులు గుంతల్లో పడిపోతున్నారు. ప్రజాప్రతినిధులు నివసించే ప్రాంతాల్లోని రహదారులపై చూపే శ్రద్ధలో పదోవంతు కూడా గుంతల రోడ్ల మరమ్మతులపై పెట్టడం లేదని పలు చోట్ల స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్ల దుస్థితి చూడలేక కొన్ని చోట్ల స్థానికులే భవన నిర్మాణ వ్యర్థాలను తెచ్చి గుంతలు పూడుస్తుండడం పరిస్థితి తీవ్రతను చెబుతోంది. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో చాలాచోట్ల రహదారుల మరమ్మతులకు టెండర్లు వేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. పల్లె, పట్టణమే కాదు నగరాల్లోనూ రహదారులు గుంతల మయమయ్యాయి. తారు, సిమెంటు పోయి వాహనదారులు ఒళ్లు హూనం చేస్తున్నాయి. తీరూతెన్నూ లేని రోడ్ల మీద ప్రయాణంతో వాహనాలు దెబ్బతింటున్నాయి. పెరిగిన పెట్రో ధరలకు ఈ ఖర్చూ కలిసి చేతి చమురు వదులుతోందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కాలనీల్లోని అంతర్గత రోడ్లు, నగరాల్లో విలీనమైన గ్రామాలకు వెళ్లే రోడ్లే కాదు. అక్కడక్కడా ప్రధాన రహదారులూ అధ్వానంగా మారాయి. సంవత్సరాలు గడుస్తున్నా యంత్రాంగం వాటిని బాగు చేయకపోవడం ప్రజలకు నిత్యం నరకం చూపిస్తోంది. రోడ్లు వేయండని జనం నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు వినతులు ఇస్తున్నారు. దీంతో అధికారులు కొన్ని చోట్ల నామమాత్రంగా హోల్స్ పూడ్చి చేతులు దులుపుకుంటున్నారు. కంకర, డాంబార్ పోసి వదిలేస్తున్నారు.



కొన్ని గంటల్లోనే మళ్లీ అక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి. కోట్ల రూపాయలు వెచ్చించి వేసిన అర్‌అండ్‌బి రోడ్లపై ఎవరి ఇష్టానుసారంగా వారు నడిరోడ్డుపై గుంతలు తీయడం వల్ల వాహనదారులు పడే ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. రోడ్లపై భారీస్థాయిలో గుంతలు తీయడంవల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతుండగా లక్షల రూపాయలు వెచ్చించిన కార్లన్నీ దెబ్బతిని రిపేరు షాపుల పాలవుతున్నాయి. ఆర్ అండ్‌బి రోడ్‌లను ఒకపక్క వ్యవసాయ దారులు, మరోపక్క మిషన్ భగీరథ వాళ్లు, ఇంకొక పక్క ప్రాజెక్టుల వాళ్లు నడిరోడ్డుపై గుంతలు తీయడం వాటిని సరిగ్గా పూడ్చకపోవడం వల్ల ఆర్టీసీ డ్రైవర్లు, కార్ల యజమానులు, ద్విచక్ర వాహనదారులు పడే అవస్థలు అంతాఇంతా కాకుండా పోయాయి. ఈ పరిస్థితులను నాయకులు, అధికారులు గమనిస్తున్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టలేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ముఖ్యంగా ఏదైనా ప్రమాదం సంభవించినా, ఎవరైనా గుండెపోటుకు గురైనా, పురిటినొప్పులతో బాధపడుతున్నా గర్భిణీలను ఆస్పత్రికి తరలించాలన్న ఈ రోడ్ల వల్ల సకాలానికి చేరుకోలేక మార్గమధ్యలో ఏమవుతుందోనని ఒకపక్క వాహనాల వారు, మరోపక్క వారి కుటుంబ సభ్యులు పడే ఆందోళనలు అంతా ఇంతాకాదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గుంతలమయమైన రోడ్లపై చర్యలు తీసుకో వాలి. రోడ్లపై గుంతలు తీసేవారిపై చర్యలు తీసుకోవాలి. ఎవరైతే గుంతలు తీస్తారో పూడ్చేబాధ్యత కూడా వారిదే అనేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ఏదో నామమాత్రంగా గుంతలను పూడ్చడం వల్ల ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఎవరు గుంతలు తీసినా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఈ ఆలోచన మారాలి. రోడ్లపై గుంతలు తీసేవారే పూడ్చే బాధ్యతను చేపట్టాలి. ప్రైవేటు సంస్థలు అయినా, ప్రభుత్వ సంస్థలు అయినా, వ్యక్తిగత అవసరాల కోసం గుంతలను తీసేవారు ఎవరైనా పూడ్చే బాధ్యతను చేపట్టాలి. అప్పుడే రోడ్లు సక్రమంగా ఉంటాయి. ఎటువంటి ఇబ్బందులు ఉండవు. ●

# ద్రవ్యోల్బణంతో ఆర్థిక మందగమనం

**బి.లలితానంద ప్రసాద్**

తాజా ప్రపంచ ఆర్థిక గణాంకాలు రాబోవు కాలపు కష్టాలకు, పెరిగిన ద్రవ్యోల్బణంతో అధిక వడ్డీల కారణంగా, సూచికలుగా ఉన్నాయి. అన్ని దేశాల్లో తక్షణమే తగు చర్యల అవశ్యకతను హెచ్చరిస్తున్నాయి. అమెరికా వృద్ధి మందగించింది. వినిమయ డిమాండ్ కొరవడింది. యూరోప్‌లో ఆర్థికసంక్షోభం రష్యాలో ఆర్థిక సంఘర్షణతో అవధులు మీరుతున్నది. చైనా కూడా అన్ని వైపుల నుండి ఎదురుగాలులు ఎదుర్కొంటుంది. పరస్పర అనుసంధానం కారణంగా వీటన్నింటి పరిణామాలు అన్నిదేశాలపై ఏదో రూపంలో ప్రతిఫలిస్తున్నాయి. అమెరికా, యూరోప్ వాణిజ్య కార్యకలాపాలు అక్టోబర్‌లో పతనం దిశగా పయనిస్తున్నట్లు సరికొత్త సర్వేలు తెలుపుతున్నాయి. అంతర్జాతీయంగా అత్యంత శక్తిమంతంగా ఆర్థిక చక్రాన్ని నడిపి సేవారంగం అమెరికాలో పరిణామాల కారణంగా కుదేలయింది. ఎస్‌అండ్‌పి ప్రపంచ సర్వేల ప్రకారం యూరోప్‌లోని జర్మన్ కర్మాగారాలు ఉత్పత్తిని గణనీయంగా కొవిడ్ కాలంనుంచి తగ్గించి వేశాయి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యాపై అమెరికా ఆంక్షలతో అక్కడ నుండి ఇంధన సప్లయ్‌పై ప్రభావం అమితంగా పడింది. అన్నింటా ద్వంద్వ విధానాలు, ద్వంద్వ మారకపు కరెన్సీలు, ద్వంద్వ ప్రమాణాలు ప్రబలంగా సర్వసాధారణమవుతున్నాయి. చైనా ఆర్థికం గత సెప్టెంబర్ ఆఖరుకు ముగిసిన మూడు నెలల కాలంలో ఆంక్షల తగ్గింపు వలన ఉత్పత్తులు పెంచుకోగలిగింది. ప్రపంచ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా ఎగుమతులవృద్ధి మందగించింది. అదే సమయంలో దేశీయ వినిమయం కూడా తగ్గుముఖం పట్టింది. రియల్ ఎస్టేట్ మార్కెట్ నేలచూపులు చూస్తోంది. ఈ పరిణామాల్ని అమెరికన్ ఆర్థికవేత్త ర్యాన్‌వాంగ్ అంతర్జాతీయ అభివృద్ధికి ఇవి సవాలుగా అభివర్ణించారు. ఎస్ అండ్ పీ గ్లోబల్ ప్రకారం అమెరికా సమ్మిళిత ఉత్పత్తి సూచిక (సేవారంగం, తయారీ రంగం కలిపి) అక్టోబర్‌లో 47.3కు తగ్గింది. సెప్టెంబర్‌లోని 49.5 నుండి ఇది 2009 తర్వాత రెండో అతిపెద్ద తరుగుదల. 2020 కొవిడ్ ప్రారంభంలో సూచిక50కి కుదించుకుపోతే ఆర్థిక పతనంగా పరిగణిస్తారు. అమెరికా సంస్థలు దీనికి కారణం రోజురోజుకీ డాలర్ బలపడటం, మరోపక్క అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ఆయా దేశాల ఆర్థిక పరిస్థితులు లాంటివి విదేశీ డిమాండ్ కొరతకు ఎగుమతుల క్షీణతకు కారణంగా భావిస్తున్నాయి. అమెరికా ఆర్థిక మంద



గమనం అక్టోబర్‌లో మరింతగా పెరగడంతో నిరాశాజనక పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు క్రిస్ విలియంసన్. ముఖ్యంగా వాణిజ్య ఆర్థికవేత్త ఎస్‌అండ్‌పి గ్లోబల్లో అమెరికా, యూరోప్ సర్వేల ప్రకారం అక్కడ ద్రవ్యోల్బణం ఒత్తిడి తీవ్రంగా ఉన్నాయి. అమెరికా సంస్థలన్నీ అక్టోబర్‌లో పెరిగి ముడిసరుకుల ధరలన్నీ భరించక తప్ప లేదు. వీటికి అదనంగా వడ్డీరేట్ల పెరుగుదల, సరఫరాల కొరతలు, వేతనాలఒత్తిళ్లతో అక్కడి సంస్థలన్నీ సతమతమవుతున్నాయి. తీవ్ర ద్రవ్యోల్బణం ఒకపక్క బలహీన వృద్ధిరేటు, మరొక పక్క ఏక సమయంలో దాడితో ప్రపంచంలో ఆయాదేశాల విధానకర్తలు అత్యంత కఠినసవాళ్లను ఎదుర్కొంటూ ఉన్నారు. ఇదే సమయంలో పలు కేంద్ర బ్యాంకులు ద్రవ్యోల్బణం తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా వడ్డీరేట్లు పెంచుకుంటూపోతున్నారు. వృద్ధి విషయంలో రాజీలకు సిద్ధపడి, యూరోప్ సెంట్రల్ బ్యాంక్ కీలక వడ్డీ రేట్లను 0.75 శాతం నుండి 1.5 శాతంకు పెంచింది. గత నెల చివరి నుండి అదేబాటలో ఫెడరల్ రిజర్వు కూడా పయనిస్తుంది. ఎప్పటి నుంచో దీని ప్రభావానికి ఏదో రూపంలో ఏదేశం అతీతంకాదు. ఇప్పుడు రేషన్ లేకుండానే ధరల పెరుగుదలతో సీజనల్ డిమాండ్ పెరగడంతో అక్కడ ఆర్థికవ్యవస్థ మరింత బలహీనం కానుంది. అక్కడి సరికొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ గడ్డు పరిస్థితులు ఎలా ఎదుర్కోగలదో రాగలకాలం తెల్పుతుంది. దీనిపై ఆ దేశంతోపాటు ప్రపంచమంతా కూడా ఆతురతతో ఎదురుచూస్తుంది. ఎస్‌అండ్‌పి గ్లోబల్‌కు చెందిన పర్చేజ్ మేనేజర్ సూచిక ప్రకారం యూరోజోన్కు సంబంధించి తయారీ, సేవా రెండు రంగాల్లో ఉత్పాదన అక్టోబర్‌లో 47.1గా, సెప్టెంబర్‌లో 48.1 నుండి తగ్గినట్లు వరుసగా నాలుగో నెలలో మందగించడం సూచిస్తుంది. మొత్తం యూరోప్ అంతా తయారీ రంగంలో ఈ ప్రభావం అధికంగా ఉంది. ఇది మరీ అత్యధికంగా ఇంధన ఆధార కెమికల్స్, ప్లాస్టిక్స్ తయారీల్లో మరింతగా ఉంది. ఈపరిణామాలతో అవి అనేకం కుదేలయినాయి. జర్మనీలో అత్యధికంగా ఈ పతనం కనిపిస్తుంది. అందునా మే 2020 తర్వాత. దీని సంయుక్త పిఎంఐ (పర్చేస్ మేనేజర్స్ ఇండెక్స్)ఎన్నడూ లేనంత కిందకుదిగజారింది. అప్పుడు అక్కడ అధికభాగంలో లాక్‌డౌన్‌లో ఉన్నాయి. తగినటువంటి సత్వర దిద్దుబాటు చర్యలతో ద్రవ్యోల్బణ ప్రేరకాలు సడలించి ప్రపంచ ఆర్థిక పతనం తగ్గి స్థిరపడే దిశగా అడుగులు వేయగల సూచనలు ఉన్నాయంటున్నారు నిపుణులు. మెటల్స్, మరికొన్ని కమోడిటీస్ ఈ సంవత్సరం గరిష్ట ధరల నుండి గణనీయంగా తగ్గాయి. అలాగే రవాణా వ్యయం, నౌకా రేవుల్లో అడ్డంకులు చాలా వరకు తొలగడం లాంటివి శుభసూచికం. ఇలాంటి సానుకూల పరిణామాలతో తమఅవసరాలు తీరుతాయని, నిరంతర కష్టాల నుండి గట్టెక్కాలని ప్రపంచ మానవాళి అంతా ఎదురుచూస్తున్నది. ●

21-11Pg5:Layout 1 11/21/22 12:05 AM Page 1



## స్వతంత్రులుగా నామినేషన్ వేసిన ఏడుగురు బిజెపి నాయకుల సస్పెన్షన్

**అహ్మదాబాద్, నవంబరు 20:** గుజరాత్‌లో ఆధికార బిజెపి ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు సహా ఏడుగురు పార్టీ నాయకులను ఆదివారం పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో వారికి పార్టీ టిక్కెట్లు నిరాకరించడంతో వారంతా స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో పార్టీ ఈ మేరకు చర్యలు తీసుకుంది. సదరు ఏడుగురు అభ్యర్థులు ఆయా సీట్లలో పోటీకి బరిలో ఉన్నారని, వారు పోటీకి దిగిన అసెంబ్లీ నియోజకవర్గాలకు డిసెంబరు 1న జరిగే మొదటి విడతలో పోలింగ్ జరగనున్నది.

## వచ్చే నెల 5న ప్రధాని మోడీ బెంగాల్ సిఎం మమతతో భేటీ

**కోల్‌కతా, నవంబరు 20:** న్యూఢిల్లీలో వచ్చే నెల 5న జరగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ కలుసుకొనే అవకాశం ఉందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాని మోడీతో జరిగే సమావేశంలో కేంద్రం నుంచి రాష్ట్రాన్ని రావాల్సిన నిధుల బకాయిల గురించి ఒత్తిడి చేసే అవకాశం ఉందని ఆ ప్రకటన తెలిపింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 492, మృతులు 4 దేశంలో మొత్తం బాధితులు 4,46,69,015

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 492 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,69,015కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,31,952 మంది కోలుకోగా 6489 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,574కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,135కి చేరగా, 79,85,936 మంది వరకు కోలుకున్నారు. 1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,124కి చేరింది. అందులో 67,51,747 మంది కోలుకున్నారు. 71,461 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,762కి చేరింది. అందులో 40,28,916మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,818కి చేరింది. అందులో 35,55,254 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## 64.29 కోట్లకు పెరిగిన కరోనా కేసులు 66.25 లక్షలకు చేరుకున్న వైరస్ మరణాలు

**జెనీవా, నవంబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 64.29 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 66.25 లక్షలమంది చనిపోయారు. మరో 36,149 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 23.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.55 లక్షలమంది చనిపోయారు. మరో 7640మందికి సీరియస్‌గా ఉంది. రికవరీలు 23.11కోట్లకుపైగా నమోదయితే మరో 37.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.86 కోట్లమందికి కరోనా సోకి వారిలో 15.60 లక్షలమంది చనిపోయారు. మరో 7938 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.72 కోట్లకుపైగా నమోదుకాగా 14.94 లక్షలమందిచనిపోయారు. మరో9487 మందిపరిస్థితి విషమించింది. రవకీరలు 18.92 కోట్లకుపైగా నమోదయ్యాయి. 64.50 లక్షల మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనగానే ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,118 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,06,733 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,57,994 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,26,177 మందిపరిస్థితి ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,997 మందిచనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,88,812 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలందాయి.

# సౌరాష్ట్ర రీజియన్‌లో 'వజ్రాల'రాజకీయం!

### అరడజను నియోజకవర్గాల్లో ఓట్లు కీలకం

**సూరత్, నవంబరు 20:** గుజరాత్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల్లో సుమారు డజనువరకూ స్థానాల్లో డైమండ్స్ కార్మికుల ఓట్లు కీలకం కానున్నాయి. సౌరాష్ట్రప్రాంతంలోని వజ్రాల యూనిట్లలో సుమారు 15లక్షలమంది కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో ఏడులక్షలమంది కేవలం నిట్లలోనే ఉన్నారు. వీరిలో ఎక్కువశాతం పటీదార్ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారు. ఇతరులు ఉన్నా కూడా ఇరువురూ పరస్పరం సహకరించుకుంటూనే ఉంటారు.



సూరత్‌లోనే పనిచేస్తున్నారు. సూరత్ ఆసియాలోనే వజ్రాల కటింగ్‌పాలిషింగ్‌కు అతిపెద్ద హబ్‌గా ఉన్న సంగతి తెలిసిందే. మిగిలినవారంతాకూడా భావ్‌నగర్, రాజ్‌కోట్, అమ్రేలి, జునాగఢ్, మరికొన్ని ఉత్తర జిల్లాల్లో ఉన్నాయి. వీరంతా అక్కడి పారిశ్రామిక యూనిట్లలోనే పనిచేస్తున్నారు. వజ్రాల కార్మికసంఘం ప్రతినిదులు సూరత్‌లో ఇప్పటికే భారతీయ జనతాపార్టీ, విపక్షంలోని కాంగ్రెస్ పార్టీలకు తమతమ సమస్యలను ఏకరువుపెట్టారు. ఆమ్ ఆద్మీపార్టీకి కూడా ఇటీవలి కాలంలో వివరించారు సూరత్ మున్సిపాలిటీ తమ కార్మికులనుంచి నెలనెలా సుమారు రెండొందల రూపాయలు వృత్తిపనున్న కింద కోత పెడుతున్నదని వీటిని మినహాయించాలని, అలాగే వజ్రాల పరిశ్రమలో కార్మికచట్టాలను అమలుచేయాలని కూడా కోరామన్నారు. అయితే ఇప్పటికీ తమ సమస్యలుపరిష్కారం కాలేదని వారు చెపుతున్నారు. ఈ ఓటర్లు ఇపుడు అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానున్నారు. మొత్తం 120 స్థానాల్లో పోటీచేసిన ఆమ్ ఆద్మీపార్టీకి సూరత్ మున్సిపాలిటీలో 27 స్థానాలు గెలుపొందింది. అయినా కానీ వీరేమీ పట్టించుకోలేదని కాంగ్రెస్‌పార్టీ తమ సమస్యను అసెంబ్లీలో లేవనెత్తిందని గుర్తుచేస్తున్నారు. రత్నకళాకార్స్‌గా గుర్తింపబడే వజ్రాల కార్మికులు ఎక్కువగా కటింగ్, పాలిషింగ్ యూ వీరంతా కూడా సూరత్‌లోనే స్థిరపడి ఈ పరిశ్రమపైనే ఆధారపడి బతుకుతున్నారు. అయితే సూరత్‌లోని వజ్రాల వ్యాపారులు మొత్తం బిజెపికే మద్దతిస్తుంటారు. వారి నిర్ణయాలే కార్మికులపైనా అమలవుతుంటాయి. ఏపార్టీకి మద్దతివ్వాలో వారే చెపుతుంటారు. వరచ్చారోడ్, కాటర్ గామ్, కర్నాజ్; క్రమేజ్, సూరత్ ఉత్తర అసెంబ్లీ సీట్లలోని అభ్యర్థుల గెలుపు ఇపుడు వీరిపై ఆధారపడి ఉంది. ఈ అసెంబ్లీ సెగ్మెంట్లలోకి వచ్చే 27 స్థానాలను ఆప్ గెలుపొందింది. అయితే ఆనాడు పటీదార్ సామాజికవర్గం ఆప్‌కు మద్దతిచ్చింది. ఇపుడు ఆపరిస్థితి లేదని చెపుతున్నారు. కార్మికసంగ నేతలు మాట్లాడుతూ ఆప్ ఈ నియోజకవర్గాల్లో భారీగా ప్రభావంచూపుతుందని చెపుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో కనిపించడంలేదని ఈ కార్మికనేతలే పేర్కొంటున్నారు. గుజరాత్‌చీఫ్ గోపాల్ ఇటాలియాను కటర్‌గామ్‌నుంచి ప్రధాన కార్యదర్శి మజోజ్ సోరాథియాను కరంజ్‌నుంచి పోటీకి దింపింది. పటీదార్ కోటా ఉద్యమనేత అల్పేష్ కథారియాను వరచ్చారోడ్‌నుంచి సూరత్ ఆఫ్ చీఫ్ మహేంద్ర నవాడియాను సూరత్‌నార్త్‌నుంచి పోటీకి దింపింది. పార్టీ కార్యకర్త రామ్ ధదుక్‌ను క్రమేజ్‌నుంచి పోటీచేయిస్తోంది. గత ఎన్నికల్లో ఈ స్థానాలన్నింటిలోను బిజెపి గెలిచింది. ఈస్థానాల్లో అందరికీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్ ఇచ్చింది. క్రమేజ్‌స్థానంలో మాత్రం ప్రఫుల్ పన్సేరియాను బరిలోకి దించింది. గుజరాత్ వజ్రాభరణాల ఎగుమతుల ప్రోత్సాహకమండలి జిజెఇపిసి రీజనల్‌ఛైర్మన్ దినేశ్ నవాడియా మాట్లాడుతూ తాను బిజెపి టికెట్‌పై పోటీచేయాలనుకున్నాడు. అయితే ఆయనకు టికెట్ ఇవ్వలేదు. అయినాకూడా ఆప్ ప్రభావం ఈప్రాంతంలో ఏమంత చురుకుగా లేదని వెల్లడించారు. ఎలాంటి ప్రభావం ఉండబోదన్నాడు. డైమండ్ యూనిట్ యజమానులు తమ మద్దతు మొత్తం బిజెపికే ఇస్తున్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ గెలుపు కాంగ్రెస్ స్థానాలనుంచి సాధించిందని బిజెపి స్థానాలు కాదని అందువల్ల బిజెపికి ఎలాంటిప్రభావం ఉండదన్నారు. ఓట్ల వాటానుపరిశీలించినా కొత్తగా ఏమీ పెరగలేదని ఆయన చెప్పారు. సూరత్ డైమండ్‌యూనిట్ కార్మిక యూనియన్ ఉపాధ్యక్షుడు భవేష్ ట్యాంక్‌మాట్లాడుతూ కాంగ్రెస్, ఆప్, బిజెపిలను తమ సమస్యలు ప్రస్తావించాలనికోరినా ఇప్పటికీ తీరలేదన్నారు. సూరత్‌మున్సిపల్‌కార్పొరేషన్ తమనుంచి 36 కోట్లు పన్నురూపంలో ప్రతినెలా వసూలుచేస్తోందన్నారు. ఐదేళ్లక్రితం ప్రవేశపెట్టిన ఈ విధానం ఆనాటినుంచి ఎత్తివేయాలని తాము కోరుతున్నా ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వంతో పారిశ్రామికవేత్తలు కుమ్మక్కవడం వల్లనే ఇలా జరుగుతున్నదన్నారు. సూరత్‌లో ఆప్ ఆధిపత్యంలో ఉందని ప్రజలు అనుకుంటున్నా క్షేత్రస్థాయిలో అలాలేదని ఆయన అన్నారు. ఆప్ కూడా మున్సిపాలిటీలో తమ సమస్యలు ప్రస్తావించలేదని, ఆత్మహత్యలపాలయిన వజ్రాల కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, పరిహారం ఇప్పించాలన్న ప్రస్తావన కూడా తీసుకురాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం కార్మికచట్టాలు, వృత్తిపన్నుపై అసెంబ్లీలోప్రస్తావించిందన్నారు. సూరత్‌లో సుమారు ఐదువేల యూనిట్ల వరకూ ఉన్నాయని, వీటిఓల కేవలం 300కి మాత్రమే లైసెన్సు ఉందని మిగిలినవన్నీ కూడా ఫ్యాక్టరీల చట్టం పరిధిలో లేవని ఆయన ఆరోపించారు. బోనస్; శెలవులు వంటి వారికి ఉండవని, ముఖ్యమంత్రికి కూడా లేఖలు రాసామని, 16కంపెనీలపై కేసులునమోదయినట్లు తెలిపారు. ఏదిఏలా ఉన్నా వజ్రాల కార్మికులవల్ల సౌరాష్ట్రలోని కొన్ని జిల్లాల్లో ఓట్లపై ప్రభావం పడుతుంది. సూరత్‌లో స్థిరపడని వారు మాత్రమే వివిధ రాజకీయ పార్టీలను ఆశ్రయించడం లేదా వారే సొంతంగా నిర్ణయించుకోవడం జరుగుతోంది. ఇపుడు వీరంతా కూడా రాజకీయపార్టీలు ఏర్పాటుచేసిన బస్సుల్లో తమతమ సొంతూళ్లకువెళ్లి ఓట్లువేసేందుకు తరలివెళుతుండటం విశేషం.

# భారత్‌జోడోయాత్రకు బాలివుడ్ నటుల మద్దతు

### బుల్ధానాలో యాత్రలో చేరిన అమోల్ పాలేకర్ దంపతులు

**బుల్ధానా, నవంబరు 20:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర మహారాష్ట్రలో కొనసాగుతున్న తరుణంలో ఆదివారం ప్రముఖ బాలివుడ్ నిర్మాత నటుడు అమోల్‌పాలేకర్, ఆయన భార్య సినీర చయిత్రి సంధ్యా గోఖలేలు రాహుల్‌ను కలిసి యాత్రలో పాల్గొన్నారు. మహారాష్ట్రలో చిట్టచివరిరోజు వీరిద్దరూ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక్కడినుంచే జోడోయాత్ర మధ్యప్రదేశ్‌లో ప్రవేశిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ట్విట్టర్ హాండిల్‌పై పాలేకర్; గోఖలేలు రాహుల్‌తో ఉన్న ఫోటోలను ట్వీట్‌చేసారు. దేశం పట్ల ఆయనకున్న బాధ్యతలను గుర్తుచేసుకుంటూ ప్రముఖ నటుడు నిర్మాత అమోల్‌పాలేకర్ తన సతీమణితో కలిసి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారని రాహుల్ వారిని అభినందించి ఆహ్వానించారని తెలిపింది. అంతకుముందు చలనచిత్రరంగంనుంచి పూజభట్, రియాసేన్, సుశాంత్‌సింగ్, మోనా అంబేగోంకార్, రష్మిదేశాయి, ఆకాంక్ష పూరిలు భారత్ జోడో యాత్రలోపాల్గొన్నారు. గత సెప్టెంబరు ఏడో తేదీన తమిళనాడులోని కన్యాకుమారినుంచి భారత్ జోడో యాత్రనుకాంగ్రెస్‌పార్టీ ప్రారంభించింది. మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈనెల ఏడోతేదీ ప్రవేశించింది. హింగోలి, వాషిమ్, అకోలా, బుల్ధానాజిల్లాల్లో పర్యటించిన యాత్ర ఆదివారం నాటికి 74 రోజులు పూర్తిచేసుకుంది. ఉదయం ఆరు గంటలకు భేంద్వాల్‌నుంచి బయలుదేరింది. సోమవారం



యాత్రకు విరామం ప్రకటించారు. ఆరోజు రాహుల్‌గాంధీ గుజరాత్‌లో కాంగ్రెస్‌కోసం ప్రచారంనిర్వహిస్తారు. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో రాష్ట్రంలోపోలింగ్ జరగనున్నందున ఎన్నికల్లో రాహుల్‌ప్రచారం అనివార్యం అయింది. పార్టీ కమ్యూనికేషన్స్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మాట్లాడుతూ యాత్రకు 21,22 తేదీల్లో బ్రేక్ ఇస్తున్నామని, మధ్యప్రదేశ్‌కు 23వ తేదీ చేరుకుంటున్నట్లుతెలిపారు.

ఈరెండురోజులు గుజరాత్‌లోని ఎన్నికల ప్రచారంలో రాహుల్ పాల్గొంటారని తెలిపారు.

## పాకిస్థాన్‌వైపునుంచి భారత్‌లోకి రెండు డ్రోన్లు బిఎస్‌ఎఫ్ కాల్పులతో వెనుదిరిగిన వైనం



**ఛండీగఢ్, నవంబరు 20:** పాకిస్థాన్‌వైపునుంచి రెండుడ్రోన్లు భారత అంతర్జాతీయ సరిహద్దువద్ద తారట్లాడుతున్నట్లు గుర్తించిన సరిహద్దు భద్రతా దళం సిబ్బంది కాల్పులుజరపడంతో తృటిలో తప్పించుకుపోయాయి. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌జిల్లా కస్సోవాల్ ప్రాంతంలో పాకిస్థాన్‌వైపు నుంచి ఈ డ్రోన్లు వస్తున్నట్లు కనిపించాయని ఆర్మీ వెల్లడించింది. మానవరహిత వాహనం ఒకటి కాల్పులతో వెనువెంటనే పాకిస్థాన్‌వైపునకు పరారయిందని శనివారం రాత్రి ఈసంఘటన జరిగినట్లు ఆర్మీ వెల్లడించింది. బిఎస్‌ఎఫ్ సిబ్బంది కనీసం 96 రౌండ్ల కాల్పులు జరిపారని, అంతేకాకుండా ఐదు లైటింగ్ బాంబులు కూడా వినియోగించారని తెలిపారు. ఇప్పటికీ గాలింపు జరుపుతున్నట్లు ఆర్మీ వివరించింది. మరొక డ్రోన్‌ను అమృత్‌సర్‌జిల్లాలోని చన్నా పటన్ ప్రాంతంలో రాత్రి 11.46 గంటలకు గుర్తించారని ఈ డ్రోన్‌పైనా బిఎస్‌ఎఫ్ బృందాలు పదిరౌండ్ల కాల్పులుజరిపినట్లు తెలిపారు. ఇప్పటికీ గాలింపు చర్యలుకొనసాగుతున్నాయన్నారు. సరిహద్దుల్లో మళ్లీ చొరబాట్లు, డ్రోన్ల కలకలం ఇటీవలికాలంల పెరగడంతో భద్రతా బలగాలు మరింత అప్రమత్తం అయ్యాయి.

## జార్ఖండ్‌లోని వివిధ ప్రాంతాల్లో మావోల 120 మందుపాతరలు!



**రాంచి, నవంబరు 20:** రాష్ట్రంలో నిర్వహించిన నక్సల్స్ ఏరివేత కార్యక్రమాల్లో యాంటి నక్సల్స్ పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో మావోయిస్టులు ఏర్పాటు చేసిన అధునాతన పేలుడు సామగ్రి మందుపాతరలను గుర్తించి వాటిని వెలికి తీసారు. ఆధునిక పేలుడుసామగ్రిని కేవలం మావోయిస్టులే పెట్టారని బుడాపహాడ్‌ప్రాంతంలో వీటిని గుర్తించినట్లు తెలిపారు. లతేహార్‌జిల్లాలోని ఈప్రాంతం అంతకుముందు మావోయిస్టుల డెన్‌గా ఉండేదని పోలీసులు తెలిపారు. వీటన్నింటినీ నిర్వీర్యంచేసామని గతంలో మావోయిస్టులకు షెల్టర్‌జోన్‌గా ఉన్న బుడాపహాడ్‌ప్రాంతం ఇపుడు సెక్యూరిటీ దళాలు అక్కడ శిబిరం ఏర్పాటుచేయడంతో మావోల ఉనికి తెరమరుగయిందని పోలీస్ అధికారులు వివరించారు. సెక్యూరిటీ దళాలు ఈ ప్రాంతంలో 15 కిలోల కుకర్‌బాంబ్‌ను, ఇక క్లేమోర్‌మన్‌ను, మూడు డిటోనేటర్లు, మోటారోలా వైర్‌లెస్‌సెట్, రెండు పేలుడుసామగ్రి సంచులు, నక్సల్స్ సాహిత్యం వంటివాటిని గుర్తించారు. లాతేహార్, గర్వావా జిల్లాల్లో ఈ మందుపాతరలు, పేలుడు సామగ్రిని గుర్తించి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అలాగే పశ్చిమసింగ్‌భుమ్‌జిల్లాలోని కోల్హాన్‌ప్రాంతంలో సెక్యూరిటీ దళాలు గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. మావోయిస్టు అగ్రనేత మిసిర్‌బెస్రా అలియాస్ సాగర్ ఈప్రాంతంలోనే తలదాచుకుంటున్నట్లు చెపుతున్నారు. ఆతనిపై కోటిరూపాయలు రివార్డును కూడా పోలీసులు ప్రకటించారు. కొల్హన్ ఆపరేషన్‌లో భాగంగానే సెక్యూరిటీ దళాలు 16 ఐఇడిలను నిర్వీర్యంచేసి ఆయుధాలు, సామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు.



## దలైలామాకు గాంధీ.. మండేలా అవార్డు ప్రదానం

**ధర్మశాల:** టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా(87)కు గాంధీ..మండేలా అవార్డును హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ రాజేంద్రవిశ్వనాథ్ అర్లేకర్ చేతుల మీదుగా అందించారు. ధర్మశాలలోని మైక్లోడ్జ్‌గంజ్ ప్రాంతంలో ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ అవార్డుకు దలైలామాకన్నా అర్హులు మరొకరు లేరని, ఆయన ప్రపంచ శాంతిదూత అని గవర్నర్ ప్రశంసలు కురిపించారు. అహింస, కారుణ్యాలతోనే ప్రపంచంలో శాంతి నెలకొంటుదని వేలవేళ్లుగా భారతీయ సంస్కృతిలో ఆ సూత్రాలు అంతర్భాగాలని దలైలామా అన్నారు. యువత దలైలామా బోధనలు అనుసరించాలని సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ కెజి బాలకృష్ణన్ పిలుపునిచ్చారు. ఈ అవార్డును గాంధీ..మండేలా ఫౌండేషన్ నెలకొల్పింది. బౌద్ధ మత గరువుయైన దలైలామా ఇప్పటికే నోబెల్ శాంతి బహుమతి కూడా అందుకున్నారు. 1959లో టిబెట్‌లోని లాసాను చైనా ఆక్రమించడంతో దలైలామా తన అనుచరులతో కలిసి ధర్మశాలకు కాందిశీకుడిగా వచ్చారు. భారత దేశ అతిథిగా ఆయన అక్కడ ఉంటున్నారు.



## అంబాని ఇంట కవలల సందడి

**ముంబై, నవంబరు 20:** బిలియనీర్ ముఖేష్ అంబాని కుమార్తె ఇషా అంబాని కవలలకు జన్మనిచ్చింది. ఇద్దరూ కూడా ఆడమగ కవలలుగా వచ్చినట్లు అంబాని కుటుంబం అధికారికంగా ప్రకటించింది. ఇషా అంబాని పిరమల్ కుటుంబంలోని ఆనంద్ పిరమల్‌ను వివాహమాడిన సంగతి తెలిసిందే. శనివారం ఇషా కవలలకు జన్మనించింది. వీరిద్దరికి ఆదియా, కృష్ణలుగా పేర్లుపెట్టారు. పిరమల్ రియాల్టీ వ్యవస్థాపకులు అజయ్‌పిరమల్, స్వాతి దంపతుల కుమారుడు ఆనంద్ పిరమల్‌తో 2018 డిసెంబరులో వివాహంజరిగింది. 2020 డిసెంబరులో ముకేష్ అంబానికుమారుడు ఆకాష్ అంబాని, కోడలు శ్లోకా అంబానిలకు కుమారుడు జన్మించాడు. ఇటీవలే ముకేష్ అంబాని తన కుమార్తె ఇషా అంబానిని తన రిటైల్ బిజినెస్ హెడ్‌గా ప్రకటించారు. ఆసంస్థ ఇప్పటికే రెండులక్షలకోట్ల టర్నోవర్‌ను అధిగమించి ఆసియాలోని టాప్ పది రిటైల్ సంస్థల్లో ఒకటిగా నిలిచిందని అంబాని వెల్లడించారు.

## మాన్‌జిల్లా జైలునుంచి తొమ్మిది మంది ఖైదీలు పరార్



**కోహిమా, నవంబరు 20:** నాగాలాండ్‌లోని మాన్‌జిల్లాలోని జైలునుంచి కనీసం తొమ్మిది మంది ఖైదీలు తప్పించుకుని పరారయినట్లు తేలింది. వీరికోసం ఇపుడు ముమ్మర గాలింపుచర్యలుచేపట్టామని పోలీసులు తెలిపారు. వీరిలో కొందరు అండర్ ట్రయల్ ఖైదాలుంటే హత్యకేసుల్లోని నిందితులు కూడా ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. శనివారం తెల్లవారు ఝామున వారంతా తప్పించుకునివెళ్లిపోయారని, వారి సెల్‌లకు సంబంధించిన తాళాలను సంపాదించారని దీనితోసులువుగా తప్పుకోగలిగినట్లు తెలిపారు. మాన్‌పోలీస్‌స్టేషన్‌లో ఇందుకు సంబంధించి కేసునమోదయింది. తదుపరి విచారణ జరుగుతోందన్నారు. రాష్ట్రసరిహద్దుల్లోను, ఇతర రాష్ట్రాలకు సైతం లుకౌట్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. ఖైదీలకు సంబంధించిన గ్రామమండళ్లను కూడా అప్రమత్తంచేసి వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరినట్లు జైలు అధికారులు తెలిపారు. వీరందరినీ ఖచ్చితంగా పట్టుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. అయితే సెల్ తాళాలు సాధించినా జైలు ప్రధాన ద్వారంనుంచి వెళ్లారా లేక జైలుగోడలు దూకి పరారయ్యారా అన్న వివరాలనుకూడా జైలు అధికారులు వెల్లడించలేదు.

# ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరించిన ఎలాన్ మస్క్

### ప్రస్తుతం ట్విటర్‌లో క్రియాశీలకంగా ఉండేందుకు ఆసక్తి లేదన్న ట్రంప్

**న్యూయార్క్:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరించారు. ట్విటర్‌లో పోల్ నిర్వహించగా, మెజార్టీ ట్రంప్‌నకు అనుకూలంగా ఓటు వేయడంతో ఆయన ఖాతాను పునరుద్ధరిస్తున్నట్లు ట్విటర్ అధినేత ఎలాన్‌మస్క్ ఆదివారం ప్రకటించారు. అయితే, తాజాగా ట్విటర్‌లో ఎలాంటి పోస్టులూ ట్రంప్ ఇంకా పెట్టలేదు. పాత సందేశాలతో ఆయన ట్విటర్ ఖాతా దర్శనమిస్తోంది. ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరించాలా? వద్దా? అని మస్క్ పోల్ నిర్వహించారు. మొత్తం 15 లక్షలమంది తమ స్పందన తెలియజేశారు. వారిలో 51.8 శాతంమంది పునరుద్ధరించాలని తెలపగా, 48.2 శాతం యూజర్లు వ్యతిరేకించారు. దాంతో, ప్రజల తీర్పే దైవ నిర్ణయం అనే అర్థం వచ్చేలా లాటిన్‌లో సందేశాన్ని ట్విటర్‌లో పోస్ట్ చేసిన మస్క్,,ట్రంప్ ట్విటర్ ఖాతాను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. బైడెన్ ప్రమాణ స్వీకారానికి వెళ్లడంలేద్ను అంటూ 2021, జనవరి 8న ట్రంప్ చేసిన చివరి ట్వీట్‌తో ఆయన ఖాతా దర్శనమిస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను వ్యతిరేకిస్తూ ట్రంప్ మద్దతుదారులు 2021 జనవరి 6న క్యాపిటల్‌హిల్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఆ ఘటన తర్వాత ట్రంప్ ఖాతాను శాశ్వతంగా రద్దు చేస్తున్నట్లు ట్విటర్ ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక ట్విటర్‌లో అప్పటి న్యాయ నిపుణురాలైన భారతీయ అమెరికన్ విజయగద్దె కీలక పాత్ర పోషించారు. మరింత హింస జరగకుండా ఉండేందుకే ట్రంప్ ట్విటర్ ఖాతాను రద్దు చేస్తున్నామని తెలిపారు. ట్విటర్‌ను ఎలాన్ మస్క్ సొంతం చేసుకున్న తర్వాత సిఇఒ పరాగ్ అగర్వాల్‌తోపాటు విజయ గద్దెను ఉద్యోగాల నుంచి తొలగించారు.



ట్విటర్‌లో పోల్ నిర్వహించడాన్ని స్వాగతించిన ట్రంప్..తిరిగి ట్విటర్‌లో క్రియాశీలకంగా ఉండేందుకు ఆసక్తి లేదని తెలిపారు. తనకు సొంత సామాజిక మాధ్యమమైన ట్రూత్ సోషల్ ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. ట్విటర్‌కన్నా ట్రూత్ సోషల్ మెరుగైన వేదిక అన్నారు. దీనిని ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ రూపొందించింది. అయితే, మస్క్‌ను తాను ఇష్టపడ్తానని ట్రంప్ అన్నారు. ట్విటర్‌ను మస్క్ కొనుగోలు చేయడమూ తనకు ఇష్టమేనని ట్రంప్ అన్నారు. 2024లో జరిగే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని ఇటీవలే ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే.



## ఆటోరిక్షాలో పేలుడు వెనుక ఉగ్ర కుట్ర

### భారీ ప్రాణ నష్టానికి ప్రణాళిక ప్రయాణికుడికి ఉగ్రవాదులతో లింకులు?: కర్ణాటక డిజిపి ప్రవీణ్‌సూద్

**మంగళూరు:** కర్నాటకలోని మం గళూరులో ఆటోరిక్షాలో జరిగిన పేలుడు ఉగ్రవాద చర్యేనని ఆ రాష్ట్ర డిజిపి ప్రవీణ్‌సూద్ తెలిపారు. పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కలిగించాలనే లక్ష్యంతోనే దుండగులు ప్రణాళిక వేసి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఆటోలోని ప్రయాణికుడికి ఉగ్రవాదులతో లింకులున్నట్లు డిజిపి అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై లోతైన దర్యాప్తు జరుగుతోందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల సాయం కూడా తీసుకుంటామని ఆయన అన్నారు. డిజిపి చెప్పిన విషయాన్ని కర్నాటక హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర కూడా ధ్రువీకరించారు.

శనివారం సాయంత్రం ఓ ఆటోరిక్షా మంగళూరులోని నాగూరి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనం దగ్గరకు చేరుకున్న సమయంలో(ఆటోలో) పేలుడు సంభవించింది. ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో డ్రైవర్‌తోపాటు అందులోని ప్రయాణికుడు గాయపడ్డారు. మంటల వల్ల కాలిన గాయాలు కావడంతో వారిని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. వారిరువురూ మాట్లాడలేకపోతున్నారని పోలీసులు తెలిపారు. ముక్కలైన కుక్కర్ ఆటోరిక్షాలో కనిపించింది. మొదట ఇది అగ్ని ప్రమాదమా..? పేలుడుకు కుట్ర పన్నగా జరిగిన సంఘటనా..? అన్న సందేహాలు వ్యక్తమ య్యాయి. మొదట సంఘటనా స్థలానికి వెళ్లిన పోలీస్ కమిషనర్ శశికుమార్ దీనిపై వివరణ ఇచ్చారు. ఆటోలో మంటలు లేచాయని, భయపడాల్సిన అవసరం లేదన్నారు. పేలుడుకు కుట్ర జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ఆయన అన్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబ్ నిపుణులతోపాటు ప్రత్యేక బృందం దీనిపై దర్యాప్తు చేస్తోందని తెలిపారు. తాజాగా ఈ సంఘటన వెనుక ఉగ్రవాదుల కుట్ర ఉన్నదని డిజిపి ధ్రువీకరించారు.

సంఘటనా స్థలం నుంచి కొన్ని నమూనాలను ఫోరెన్సిక్ బృందం సేకరించింది. సిసిటివి ఫుటేజీని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. కుక్కర్‌కు పేలుడు పదార్థాలను అమర్చారు. వాటికి వైర్లతో బ్యాటరీని లింక్ చేశారు. నిర్దేశిత ప్రాంతంలో పేల్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. దీని వెనుక ఉన్న ఉగ్రవాద సంస్థ భారీ ప్రాణ నష్టం కలిగించాలని ప్రణాళిక రూపొందించగా.. విఫలమైన ఆత్మాహుతి దాడిగా అంచనా వేస్తున్నారు. ఆటోలోని ప్రయాణికుడికి ఉగ్రవాదులతో ఉన్న లింక్‌లపై ఆరా తీస్తున్నారు.



# జగనన్న సాంస్కృతిక సంబరాల్లోమంత్రి రోజా స్టెప్పులు

**తిరుపతి,నవంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కళాకారులను ప్రోత్సహించి అన్ని విధాలా ఆదుకునేందుకు వారిలోని ప్రతిభను చాటిచెప్పేలా సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటకశాఖామంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. ఇందుకోసం పర్యాటకశాఖ కూడా తనదైన శైలిలో కళాకారులను ఆదుకునే దిశగా, పర్యాటక రంగాన్ని మరింత విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇప్పుడు తిరుపతినగరంలో మహతి కళాక్షేత్రంలో జరుగుతున్న జగనన్న స్వర్ణోత్సవ సంబరాల్లో రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన కళాకారులు తమతమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఈ సంబరాల్లో పాల్గొన్న మంత్రి ఆర్‌కె రోజా కళాకారులతో కలసి ఆనందంగా నృత్యం చేయడం, స్టెప్పులు వేసి కళాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. సాంస్కృతిక సంబరాల పోటీలను ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు.

# రాష్ట్ర స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ సలహాదారుగా మిలీనియం శ్రీధర్‌రెడ్డి నియామకం

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** రాష్ట్ర స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ సలహాదారుగా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి గాది శ్రీధర్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాబినెట్ ర్యాంకు హోదా కలిగిన ఈ పదవిలో ఆయన రెండేళ్ళు కొనసాగుతారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి శ్రీధర్‌రెడ్డి పార్టీ పటిష్టతకు కృషి చేశారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన వైఎస్సార్ జాబ్‌ఫెయర్స్ విజయవంతమవడంలో శ్రీధర్‌రెడ్డి పాత్ర కీలకమని చెప్పవచ్చు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ద్వారా కంప్యూటర్ ట్రైనింగ్ ఇస్తూ వివిధ కళాశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తూ వేలాది మందికి ఉపాధి ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేశారు. అదే రంగానికి చెందిన విభాగానికి సలహాదారునిగా ప్రభుత్వం నియామకం చేయడం విశేషం. ఈ పదవిలో నియామకం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోయువతకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన వివరించారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఏపిజిఇఎస్ఎ అధ్యక్షుడు వినుకొండ రాజారావు

# ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఏపిజిఎస్ఎ మొదటి వార్షికోత్సవం

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ (ఏపిజిఎస్ఎ) స్థాపించి, మొదటి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కార్యాలయ సబార్డినేట్ నుండి అధికారుల సభ్యత్వంతో అన్ని శాఖలకు ప్రాతినిధ్యమిస్తూ అనతికాలంలోనే ఉద్యోగుల సంక్షేమం కొరకు ప్రభుత్వ ఆహ్వానం మేరకు రాష్ట్ర సచివాలయంలో చర్చలకు వెళ్లి పరిష్కారాలు చూపడంతో సంఘం ఉద్యోగుల మన్ననలు పొందిందన్నారు. అలాగే ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చా నాగరాజు కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టి సంఘ ఆమోదం పొందడం జరిగింది. వాటిలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంపుదల, ఓపిఎస్ అమలు, అర్హులైన వారిని నియమించి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పని వత్తిడి తగించడం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎంటిఎస్ విధానం తొలగించి 100% గ్రేస్ శాలరీ మంజూరు లాంటి అనేక సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడతామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కాంట్రాక్ట్ మెడికల్ అండ్ హెల్త్ అవుట్ సోర్సింగ్ జెఎసి చైర్మన్ ఎవి నాగేశ్వరరావు, డాక్టర్ సిద్ధార్ధ తదితరులు పాల్గొన్నారు.



పోరుబాట పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

# చలి, అర్ధాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులు

## నేటి నుంచి టిఎన్‌ఎస్‌ఎఫ్ పోరుబాట

**తిరుపతి,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని, కనీస సౌకర్యాలు లేక చలికి వణికిపోతున్నారని నిరసనగా టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పోరుబాట చేపట్టింది. ఆదివారం తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో సంక్షేమ హాస్టళ్ళలో సమస్యలు పై చేపట్టే పోరుబాట పోస్టర్లును తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ సప్తగిరిప్రసాద్, టిఎన్‌ఎస్‌ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్‌రాయల్, ప్రధాన కార్యదర్శి ఆశోక్ ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకుడు శేషాద్రి, రామ్మోహన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు పరసబాబు, నాయకులు జ్ఞానేష్, గురవ తదితరులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సప్తగిరిప్రసాద్, హేమంత్‌రాయల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటున్న హాస్టళ్ళను అందంగా తీర్చిదిద్దే కల తీరిగ్గా నిర్మించుకోవచ్చని ముందుగా చలితో, అర్ధాకలితో అలమటిస్తున్న హాస్టళ్ళ విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు పౌష్టిక, నాణ్యమైన ఆహారానికి దూరమవుతున్నారని, కనీస సౌకర్యాలు లేకపోతున్నాయని ఆరోపించారు. చాలీచాలని మెస్‌ఛార్జీలతో కడుపు మాడ్చుకుంటున్నారని, దుప్పట్లు లేక చలికి వణుకుతూ విద్యార్థులు అవస్థలు పడుతున్నా వైసిపి ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ప్రతి ఏడాది హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు ఫీజులు పెంచాలని గత తెలుగుదేశం ప్రభుత్వం జారీచేసిన జిఓ 82ను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని నిరసన తెలిపారు. హాస్టళ్ళు తెరిచి ఐదునెలలు కావస్తున్నా విద్యార్థులకు ఇప్పటికీ యూనీఫారంలు,దుప్పట్లు,కార్పెట్లుఇవ్వలేదని, దీనికి నిరసనగా టిఎన్‌ఎస్‌ఎఫ్ హాస్టళ్ళ పోరుబాట కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే మెస్ బిల్లుల బకాయిలును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సత్యసాయి సూక్తి..సేవానిరతికి స్ఫూర్తి

## జాతీయ సేవా సంస్థల అధ్యక్షుడు నిమిష్ పాండే, భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేసిన సంగీత కచేరి







పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ బృందం , భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సేవా సంస్థల జాతీయ అధ్యక్షులు నిమిష్‌పాండే, సంగీత కచేరి నిర్వహిస్తున్న పండిట్ దేవాశీష్ భట్టాచార్య బృందం


**పుట్టపర్తి, నవంబరు 20, ప్రభాతవార్త:** ప్రపంచ మానవాళిని సేవా మార్గంలో నడిపిన భగవాన్ సత్యసాయి బాబా సూక్తి..సేవానిరతికి స్ఫూర్తి అని సత్యసాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్ పాండే అభివర్ణించారు. భగవాన్ సత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు ఉద్దేశించి నిమిష్ పాండే సుదీర్ఘ ప్రసంగం చేశారు. తన జీవితమే ఒక సందేశం (మై లైఫ్ ఈజ్ మై మెసేజ్) అని చాటిచెప్పిన మహనీయుడు బాబా అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే కోటానుకోట్ల మంది సాయి భక్తుల మదిలో సేవా భావాన్ని అలవర్చారని, మానవ సేవే మాధవ సేవ అని చాటి చెప్పారన్నారు. సాటి వానికి సేవ చేయడమే మనిషి జీవితానికి పరమార్ధమన్నారు. విద్య, వైద్యం, త్రాగునీరు, అన్నదాన, నారాయణ సేవలు ప్రపంచ నలుమూలల అనునిత్యం సాయి భక్తులు చేస్తున్నారన్నారు. సేవా భావాన్ని బాబా ఆచరించి చూపి తన భక్తకోటిని ఆ మార్గంలో నడుపుతున్నారన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమ, సేవ అనే సద్గుణాలను ప్రవచించి భక్తులకు సత్యసాయి ఉపదేశించారన్నారు. బాబా సందేశాన్ని ఆచరణ మార్గంలో పెడుతూ ప్రపంచ వ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థల ద్వారా సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయన్నారు. బాబా చూపిన మార్గం, సందేశం అందరికీ ఆచరణీయమన్నారు.

ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభా మందిరం బాబా జయంతి ఉత్సవాలతో కలకల్లాడుతోంది. కన్నులు మిరుమిట్లుగొలిపే వెలుగులతో సత్యసాయి సన్నిధి వెలుగొందుతోంది. ఆదివారం సాయంత్రం ప్రముఖ సంగీత విద్వాంసులు పండిట్ దేభాషిష్ భట్టాచార్యబృందం నిర్వహించిన సంగీత కచేరి భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. సత్యసాయి దివ్య వైభవాన్ని సంగీత కచేరి గానాలాపనలతో దేశ విదేశీ ఆశేష భక్తజనాన్ని ఓలలాడించింది. అనంతరం రచించిన పుస్తకాన్ని సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఛాన్సలర్ చక్రవర్తి, జాతీయ అధ్యక్షులు నిమిష్‌పాండే, సభ్యులు డాక్టర్ మోహన్ తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

# కమ్మిన పొగ..ఊపిరాడక తండ్రీ కొడుకుల మృతి

- విషాదంలో నర్సీపట్నం
- కన్నీరు మున్నీరైన కుటుంబం
- ప్రమాదం నుంచి బయటపడ్డ తల్లీకుమార్తెలు

**విశాఖపట్నం, (అనకాపల్లి జిల్లా రూరల్), నవంబరు 20, ప్రభాతవార్త:** మరుసటి రోజు ఆదివారం కావడం తల్లిదండ్రులతో సరదాగా గడుపుదామని వచ్చిన కుమారుడితో ఆనందంగా ఆ కుటుంబం ఆదివారం తెల్లవారుజామున ఊహించని ప్రమాదం చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా విషాదం అలముకుంది. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో కృష్ణాబజార్ సెంటర్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం చోటుచేసుకుంది. నర్సీపట్నం కృష్ణ బజార్ సెంటర్‌లో అంభికా జ్యూయలర్‌ను నర్సీపట్నంకు చెందిన నవర మల్లేశ్వరరావు(45) ఎలియస్ నానాజీ బంగారం షాపు నడుపుతున్నారు. అదేషాపుపైనున్న రెండవ అంతస్తులో నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి షాపు మూసి విశాఖ దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న కుమారుడు మౌలేష్ (17)తో కలిసి ఇంటిలో ఉన్నారు. భోజనం చేసిన అనంతరం నిద్రలో ఉంటుండగా, ఆదివారం తెల్లవారుజాము 2.25 గంటల సమయంలో ఇళ్లంతా దట్టమైన పొగ వ్యాపించడంతో ఆందోళన చెందిన నానాజీ తన సోదరుడికి సమాచారం అందజేశాడు. హుటాహుటిన నర్సీపట్నం సి.ఐ గణేష్, టౌన్ ఎస్.ఐ, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పొగ ఇళ్లు మొత్తం వ్యాపించడంతో స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది








మృతి చెందిన కుమారుడు, తండ్రి (ఫైల్)

లోపలికి ప్రవేశించే సరికి వ్యాపించిన పొగకు ఊపిరి ఆడక మల్లేశ్వరరావు (నానాజీ) మృతిచెందాడు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చాలా ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతిచెందడంతో కుమారుడు మౌలేష్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అప్రమత్తమైన పోలీసులు మల్లేశ్వరరావు భార్య సుజాత, కుమార్తె జాస్వినిని కాపాడే ప్రయత్నం చేశారు. మెరుగైన వైద్యంకోసం హుటాహుటిన విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తెల్లవారుజాము కావడంతో పొగమంటలు వల్ల తండ్రికొడుకులకు ఊపిరి అందకపోవడం కారణంగా మృతిచెంది ఉంటారని, అప్పటికే ఇళ్లంతా దట్టమైన పొగ అలముకుందని పోలీసులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సి.ఐ నమ్మి గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**కన్నీరు మున్నీరైన కుటుంబం:** ఎవరూ ఊహించని ఈ సంఘటన, మరొక పక్క ఆదివారం సెలవని కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుదామని వచ్చిన కుమారుడు మృతి చెందడం, అది కూడా తండ్రి కొడుకులు చనిపోయిన విషయం తెలుసుకున్న ప్రతీ ఒక్కరూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒక పక్క ఏం జరిగిందో తెలియని పరిస్థితిలో ఆస్పత్రిలో ఉన్న మృతుడు మల్లేశ్వరరావు భార్య, కుమార్తె, మరొక పక్క భర్త, కుమారుడు కనిపించకపోవడం, వారు ఆస్పత్రిలో చికిత్స పొందడం ఆరోధనవర్ణనాతీతం. మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరంకాలేదు. సంఘటన జరిగిన వెంటనే సోదరుడి కుటుంబాన్ని రక్షించుకునేందుకు ప్రయత్నంచేశామని, అయినప్పటికీ తమ్ముడిని, తమ్ముడి కుమారుడిని కోల్పోయామని మల్లేశ్వరరావు సోదరుడు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

# శ్రీకాళహస్తికి పోటెత్తుతున్న భక్త జనం

**శ్రీకాళహస్తి,నవంబరు 20 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి శివభక్తులు పోటెత్తుతున్నారు. వరుస సెలవులతో ఆలయం కిట కిట లాడుతుంది. ఆదివారం శ్రీకాళహస్తి 'జన జాతరగా' మారింది. ఇక స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తుల తిప్పలు తప్పలేదు. అడుగడుగునా దళారుల దందా. అడ్డదారి దర్శనాలతో ఆలయంలో గందరగోళ పరిస్తితి చోటు చేసుకుంది. ఓ వైపు కార్తీక మాసంలో అంతరాలయ దర్శనాలకు బ్రేక్ అని ముందుగా ప్రకటించినప్పటికి ఆచరణలో ఎక్కడా అమలు జరగలేదు. ఇక సంప్రదాయ దుస్తుల అమలు ప్రశ్నార్థకంగా మారింది. సంస్కరణలు ప్రకటనలకే పరిమితం అన్నట్లు మారింది. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులు రాజకీయ ముసుగులో కొనసాగుతుండటంతో అడ్డదారి దర్శనాలను ప్రశ్నించిన ఉద్యోగులతో పేచీలు, భక్తుల ముందే బాహాబాహికి పాల్పడుతుండటంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి.

**శివనామస్మరణతో పునీతమైన శ్రీకాళహస్తి:** ఆదివారం సుమారు 40వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వచ్చారు. ఆదివారం వేకువ జాము నుంచి పట్టణంలో జనం జాతరగా మారింది. ఓ వైపు బస్సులు, మరో వైపు రైళ్ళు, ఇంకో వైపు తమ సొంత కార్లలో జనం

## అడ్డదారి దర్శనాలు: దళారుల అడ్డాతో భక్తుల తిప్పలు



స్వామి అమ్మవార్ల దర్శనానికి నిరీక్షిస్తున్న భక్త జనం

తండోపతండాలుగా తరలి వచ్చారు. దీనికి తోడు శబరిమలకు వెళ్ళు భక్తులు తిరిగి వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది. అంతేకాక కార్తీక మాసం కావటంతో శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే నమ్మకంతో మహిళా భక్తులు కడలిత రంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థానం ఈ నెల 22న స్వర్ణముఖి నదీమ తల్లికి హారతుల కార్యక్రమాలకు చేస్తున్న ఏర్పాట్లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. స్వర్ణముఖి తీరాన్ని ముస్తాబు చేస్తుండటంతో చుట్టుపక్కల భక్తులు కూడా తరలి వస్తున్నారు. ఆదివారం అటు కర్నాటక, ఇటు తమిళనాడుల నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా జనం పోలోమని తరలి వచ్చారు. దాంతో ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజల భక్తులు, మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది.

**లెక్కకు మించి అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. ఆదివారం వచ్చిన భక్తులు అభిషేకాలు చేయించుకోవటానికి చొరవ చూపారు. దాంతో అధికారులు వచ్చిన భక్తులను నిరాశ పరచకుండా అనుమతించారు. దాంతో అభిషేకాలు కూడా రన్నింగ్ దర్శనాలకే పరిమితమయ్యారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు ఆరువేలు తాకాయి. అభిషేకాలు 167కు చేరుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 63 జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణంగా ఒక కాలానికి అభిషేకాలకు పది మందిని అనుమతిస్తే అభిషేకం జరిగినంత సేపు దర్శించుకోవచ్చు. కానీ అందరికి అవకాశం లెక్కల్లో ఒక్కొక్క కాలానికి కనీసం 60 మందిని అనుమతించటంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఆలయంలో అడ్డదారుల దర్శనాలు, దళారుల దందాపై అధికారులు పెదవి విప్పని పరిస్థితి చోటు చేసుకుంది. దాంతో దళారులు తమ జేబులను నింపుకుంటూ శివయ్యకు పంగనామాలు పెడుతున్నారు. మరి ఈ దారుణాలకు చెక్ ఎప్పుడు పడుతుందో ఏమో అని పరిశీలకులు శివయ్యకే అప్పగిస్తున్నారు.

# అఫ్ఘానిస్థాన్‌లో 19మందికి కొరడా దెబ్బల శిక్ష

- షరియాను అమలు చేస్తున్నామన్న తాలిబన్లు



రహీమ్ రషీద్ వెల్లడించారు. వ్యభిచారం, దొంగతనం, ఇళ్ల నుంచి తప్పించుకుపోవడం లాంటి నేరాలకు పాల్పడిన 19 మందికి బహిరంగంగా కొరడా దెబ్బల శిక్ష అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు. శిక్షకు గురైనవారిలో 10మంది పురుషులు కాగా, 9 మంది మహిళలున్నారని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 11న పెద్దలు, విద్యావంతులు, స్థానికుల సమక్షంలోనే ఒక్కొక్కరికీ 39 కొరడా దెబ్బల్ని శిక్షగా విధించినట్లు ఆయన తెలిపారు. ఈశాన్య ప్రాంతమైన తఖార్ ప్రావిన్స్‌లోని తలూఖన్ నగరంలో ఈ శిక్షలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. గతేడాది ఆగస్టులో అఫ్ఘాన్‌లో పాలనా పగ్గాలు చేపట్టిన తాలిబన్లు తమ దేశంలో కొరడా దెబ్బల శిక్షను అమలు చేస్తున్నట్లు అధికారికంగా వెల్లడించడం ఇదే తొలిసారి.. అయితే, 1990ల్లో అఫ్ఘాన్‌లో ఇలాంటి శిక్షల్ని తాలిబన్లు శిక్షలు తిరిగి అమలు చేయమన్న సంకేతాలిచ్చిన తాలిబన్లు తమ వంకర బుద్ధిని మరోసారి ప్రదర్శిస్తున్నారు.

గతంలో తాము విధించిన షరియా నిబంధనలను పాటించని వారిని బహిరంగంగా ఉరితీయడం, రాళ్లతో కొట్టడంలాంటి దారుణాలకు తాలిబన్లు పాల్పడ్డారన్నది గమనార్హం. గతేడాది అఫ్ఘాన్ నుంచి అమెరికా తమ సైన్యాన్ని ఉపసంహరించుకోగా..అధికారం చేపట్టిన తాలిబన్లు మహిళలు, బాలికల హక్కులను కాపాడ్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదు. బాలికలను విద్యకు దూరం చేయడం, మహిళా ఉద్యోగులపై ఆంక్షలు విధించడం తిరిగి ప్రారంభించారు. దాంతో, అఫ్ఘాన్‌లో తాలిబన్ల అరాచకాలపై అంతర్జాతీయ సమాజం నుంచి మరోసారి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# రోడ్డుపక్క గుడిసెలోకి దూసుకెళ్లిన ట్రక్కు

## ఎనిమిది మంది చిన్నారుల మృతి

**పాట్నా, నవంబరు 20:** బీహార్‌లోని వైశాలి జిల్లా లోని మోహనార్ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది చిన్నారులు మృతి చెందారు. రోడ్డుపై వెళుతున్న ఒక ట్రక్కు రోడ్డుకపక్కనే నివసిస్తున్న ఒక సెటిల్‌మెంట్ గుడిసెలోకి దూసుకుపోవడంతో చిన్నారులుచనిపోయారు. ఈ ప్రమాద వార్త తెలుసుకున్న ప్రధానిమోడీ బాధిత కుటుంబానికి ఒక్కొక్కరికీ రూ.2 లక్షలచొప్పున పరిహారంప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి 50 వేల చొప్పున అందిస్తామని ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కూడా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. నిర్దేశితప్రమాణాలను అనుసరించి మృతులు, తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ కూడా గాయపడిన బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాక్షను వ్యక్తంచేసారు. బిజెపి జాతీయ ప్రతినిధి సయ్యద్ షానవాజ్ హుస్సేన్ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు.



## గోపాలపట్నం వద్ద మమ్స్ లిటిల్ మంక్సీ బేబి కిడ్స్ స్టోర్ ప్రారంభం

### ఘనంగా ప్రారంభించిన ఏపీ మారిటైం చైర్మన్ కాయల వెంకటరెడ్డి



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

గోపాలపట్నం వద్ద మమ్స్ లీటిల్ మంక్సీ బేబి కిడ్స్ స్టోర్ ఘనంగా ప్రారంభించిన ఆంధ్ర ప్రదేశ్ మారిటైం చైర్మన్ కాయల వెంకటరెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి మిగతా11లో



## జగన్ ప్రభుత్వం మహిళలకు అందించిన అస్త్రం దిశ యాప్

### - 1.10 కోట్లు దాటిన దిశ యాప్ రిజిస్ట్రేషన్లు : రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం

దిశ యాప్ మహిళల రక్షణ కోసం జగన్మోహ న్‌రెడ్డి ప్రభుత్వం అందిం చిన అస్త్రం, ఆధునిక సమాచార సాంకేతికతతో రూపొందించిన ఈ యాప్ మహిళల భద్రతకు పూర్తి భరోసా నిస్తోందని రాజ్య సభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అం శాలు వెల్లడించారు. రికార్డు స్థాయిలో ఈ యా ప్‌ను మహిళలు డౌన్లోడ్ చేసుకుంటుండడమే ఇం దుకు నిదర్శమని అన్నారు. ఇప్పటివరకూ 1.10 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మహిళలకు అండగా నిలిచే దిశ యాప్ వ్యవస్థపై జాతీయ స్థాయిలో పెద్దఎత్తున ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. 23 వేలకు పైగా కాల్స్‌కు తక్షణం స్పందించడం జరిగిందని, 3560 ఘటనల్లో బాధితులకు పోలీసులు అండగా నిలిచారని, 2323 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సంబంధించిన తేదీలు ప్రకటించడంతో పలు అంశాలపై తన వాణిని వినిపించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎదురుచూస్తోందని విజయసాయిరెడ్డి తెలిపారు. మహిళల భద్రత, ఉద్యోగ, ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణం, రైలు, రోడ్డు, విమాన మార్గాలకు చెందిన మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, మత్స్య సంపద ఉత్పత్తులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన సమస్యలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదతర అంశాలపై పార్లమెంట్‌లో తమ వాణిని గట్టిగా వినిపిస్తామని అన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం తదితర సామాజిక మాధ్యమాల యాజమాన్యం సంస్థ మోటా ఇండియాకు హెడ్‌గా, వైస్ ప్రెసిడెంట్‌గా ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థి సంధ్య దేవనాథన్ నియమించబడడం ఎంతో గర్వించదగ్గ విషయమని, ఈమేరకు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆయా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను కథనాలకు కట్టడి చేయాలని, నైపుణ్యం కలిగిన భారతీయులను మెటా ఇండియాలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.



## నేరస్తులను పరుగులు పెట్టిస్తున్న ఖాకీలు

- విశాఖ నగరమంతా విస్తృత తనికీలు
- గంజాయి అక్రమ మద్యం స్వాధీనం.. నిందితుల అరెస్ట్
- అసాంఘిక శక్తులపై పంజా..
- ప్రజా శాంతికి భంగం కలిగించే 94 మందిపై కేసులు
- 36 డ్రంక్ అండ్ డ్రైవ్, 1693 ఎంవి యాక్ట్ కేసులు నమోదు
- దిశా యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నేరస్తులను పోలీసులు పరుగులు పెట్టిస్తున్నారు. నేరాలను నియంత్రించేందుకు నగరమంతా విస్తృత తనికీలు నిర్వహించి నేరస్తులను కనిపెట్టి పంజా విసిరారు. అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ప్రజా శాంతికి భంగం కలుగజేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఈనెల 19న ఇసుక, మద్యం, ఎన్‌డిపిఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్స్, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పిఎంపాలెం , పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసులో మూడు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేశారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 325 వెహికల్స్‌ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో 77 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసి ముగ్గురిని అరెస్ట్ చేసి 3.04 కేజీల గంజాయి, 3.78 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 94 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నందు 36 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1693 కేసులు నమోదు చేశారు. నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 499 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్, బీచ్ సాండ్ బందోబస్తు నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్ లోన్ యాప్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## రాష్ట్ర స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ సలహాదారుగా మిలీనియం శ్రీధర్‌రెడ్డి నియామకం

ప్రభాతవార్త, విశాఖపట్నం



రాష్ట్ర స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ సలహాదారుగా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి గాది శ్రీధర్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాబినెట్ ర్యాంకు హోదా కలిగిన ఈ పదవిలో ఆయన రెండేళ్ళు కొనసాగుతారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి శ్రీధర్‌రెడ్డి పార్టీ పటిష్టతకు కృషి చేశారు. రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన వైఎస్సార్ జాబ్‌ఫెయర్స్ విజయవంతమవడంలో శ్రీధర్‌రెడ్డి పాత్ర కీలకమని చెప్పవచ్చు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ దా ్వరా కంప్యూటర్ ట్రైనింగ్ ఇస్తూ వివిధ కళాశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తూ వేలాది మందికి ఉపాధి ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేశారు. అదే రంగానికి చెందిన విభాగానికి సలహాదారునిగా ప్రభుత్వం నియామకం చేయడం విశేషం. ఈ పదవిలో నియామకం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, గుడివాడ అమర్‌నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో యువతకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన వివరించారు.

## ఎనిమిదవ అంతస్తు నుంచి దూకేస్తానని ఓ వ్యక్తి హాల్‌చల్

- చాకచక్యంగా కిందకు దింపిన పోలీసులు
- సీ.ఐలు ఇమ్మాన్యుయేల్‌రాజు, ప్రసాద్‌రావును అభినందించిన స్థానికులు



ఆరిలోవ, నవంబర్ 20, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్‌సిటీ ప్రాంగణంలో ఓ నిర్మాణంలో ఉన్న ఆస్పత్రిలో ఓ వ్యక్తి ఎనిమిదవ అంతస్తు ఎక్కి అక్కడి నుండి దూకేస్తానని హాల్‌చల్ చేసి అందరిని భయభ్రాంతులకు గురిచేశాడు. ఆరిలోవ సీ.ఐ. మిగతా11లో

## భవిష్యత్‌కు వెలుగు దీపాలు వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి

అనకాపల్లి, ప్రభాతవార్త

మామిడిపల్లి సచివాలయం పరిధిలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు 3.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు గ్రామాన్ని సరా ్వభిముఖంగా అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. పక్క ప్రణాళికతోనే గ్రామస్థాయి నుంచి





నిర్మాణాలు చేపడుతున్నామని, పథకాల ద్వారా గ్రామ ప్రజలకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని జలజీవన్ మిషన్ పేరిట ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం తమదని బూడి అన్నారు. అనంతరం గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నాడు-నేడు ద్వారా 18,47 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తప్పక పాటించాలి

మాధవధార, నవంబర్ 20 ప్రభాతవార్త

రోడ్డుపై ప్రతీ ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా ఉప రవాణా అధికారి రాజారత్నం అన్నారు. ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం ఆర్‌కే బీచ్, కాళీమాత ఆలయం వద్ద జిల్లా రవాణా శాఖ, ది ఎబిలిటీ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రవాణా అధికారి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నవంబర్ మూడవ ఆదివారం ప్రపంచ రోడ్డు ప్రమాద బాధితుల సంస్మరణ దినోత్సవం జరుగుతుందన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు రోడ్డు భద్రత క్రమశిక్షణ ముఖ్యమన్నారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతీ ఒక్కరి విధి కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలుగుతున్నామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు అండగా ఉన్నామనే ధైర్యం కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్యఉ ద్ధేశమన్నారు. జిల్లా ఉప రవాణా అధికారి అప్పలరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అధిక రోడ్డు ప్రమాదాలు ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతివేగం వలన జరుగుతున్నాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ రహదారి క్రమశిక్షణ తప్పక




పాటించాలని కోరారు. ది ఎబిలిటి పీపుల్ సంస్థ డైరెక్టర్ దిలీప్ పాత్రో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతీ సంవత్సరం అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని, శాశ్వత వికలాంగత్వంతో బాధపడుతున్నారని అన్నారు. తనకు జరిగిన రోడ్డు ప్రమాదం వలన జీవితాంతం కదలలేని స్థితిలో ఉన్నానని అన్నారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని సూచించారు. మద్యం తాగి నడపడం, మొబైల్ వాడుతూ డ్రైవింగ్ , అతివేగంగా ప్రయాణం చేయరాదని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాద బాధితుల కోసం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపరవాణా సిబ్బంది, ది ఎబిలిటీ పీపుల్ సంస్థ ప్రతినిధులు, రోడ్డు భద్రత సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనం ద్వారా మానసిక ఒత్తిడి దూరం

### జేడీ లక్ష్మీనారాయణ



ప్రభాతవార్త, విశాఖపట్నం

పుస్తక పఠనం ద్వారా మనిషి మానసిక ఒత్తిడిని తగ్గించి నూతన ఆలోచనల పెంపునకు మార్గం సుగమం చేస్తుందని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. విశాలాంధ్ర విశాఖ 21వ పుస్తక మహోత్సవ ప్రాంగణాన్ని ఆయన ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఆదిమ సమాజం నుంచి నేటి ఆధునిక యుగంలో అడుగుపెట్టి జీవిస్తున్న ప్రస్తుత నవీన జీవితానికి వారధులుగా పుస్తకాలు నిలిచాయనడంలో ఏమాత్రం సందేహం లేదని పేరొ ్కంటూ, పుస్తక పఠనం ద్వారానే మానవుడు తనను తాను తెలుసుకుంటూ గత సమాజ నిర్మాణాన్ని నాగరికత అభివృద్ధి అవపోసన పట్టి నేటి ఆధునిక యుగంలో మెరుగైన స్థితిలో ఉండేందుకు కృషి చేయాలని, భవిష్యత్తులో మరింత మెరుగ్గా జీవితాన్ని కొనసాగించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయడానికి పుస్తక పఠనం దోహదపడుతుందని అన్నారు. ఒక సమూహం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే పుస్తక మిగతా11లో

## కమ్మిన పొగ.. ఊపిరి ఆడక తండ్రీ కొడుకుల మృతి

### విషాదంలో నర్సీపట్నం - కన్నీరు మున్నీరైన కుటుంబం - ప్రమాదం నుంచి బయటపడ్డ తల్లికుమార్తెలు

విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

మరుసటి రోజు ఆదివారం కావడం తల్లిదండ్రులతో సరదాగా గడుపుదామని వచ్చిన కుమారు డితో ఆనందంగా ఆ కుటుంబం ఆదివారం తెల్లవారుజాముకు ఊహించని ప్రమాదం చోటుచేసుకోవడంతో ఒక్కసారిగా విషా దం అలము కుంది. అనకాపల్లి జిల్లా నర్సీ పట్నంలో కృష్ణాబ జార్ సెంటర్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదం చోటు చేసుకుంది. నర్సీపట్నం కృష్ణబజార్ సెంటర్‌లో అంబికా జ్యూయల రీను నర్సీపట్నంకు చెందిన నవర మల్లేశ్వర్రావు(45) ఎలియస్ నానాజీ బంగారం షాపు నడుపుతున్నారు. అదేషాపుపైనున్న రెండవ అంతస్తులో నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి షాపు మూసి విశాఖ దువ్వాడ విజ్ఞాన్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న కుమారుడు మౌలేష్ (17)తో కలిసి ఇంటిలో ఉన్నారు. భోజనం చేసిన అనంతరం నిద్రలో ఉంటుండగా, ఆదివారం తెల్లవారు జాము 2.25 గంటల సమయంలో ఇళ్లంతా దట్టమైన పొగ వ్యాపించడంతో ఆందోళన చెందిన నానాజీ తన సోదరుడికి సమాచారం అందజేశాడు. హుటాహుటిన నర్సీపట్నం సి.ఐ గణేష్, టౌన్ ఎస్.ఐ, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పొగ ఇళ్లు మొత్తం వ్యాపించడంతో స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది లోపలికి ప్రవేశించే సరికి వ్యాపించిన పొగకు ఊపిరి ఆడక మల్లేశ్వర్రావు(నానాజీ) మిగతా11లో





## అద్భుతంగా వంజంగి మేఘాల కొండల అందాలు

- తన్మయం చెందుతున్న పర్యాటకులు
- వంజంగి హిల్స్..కొత్తపల్లి జలపాతం పర్యాటక ప్రదేశాలకు పోటెత్తిన వేలాది మంది పర్యాటకులు
- పర్యాటకులతో కిటకిటలాడుతున్న వంజంగి మేఘాల కొండలు

పాడేరు, నవంబర్ 20,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రకృతి అందాలకు పుట్టినిల్లు.. ఎక్కడ చూసినా ప్రకృతి ప్రసాదించిన సహజ అందాలు పచ్చటి కొండలు.. లోయలు,, జలపాతాలు.వలిశపూల అందాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రకృతి సోయగాలు ఇలా అనేక అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తూ మన్యం అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. భారతదేశంలో రెండవ కాశ్మీర్‌గా రెండవ ఊటీగా ఖ్యాతి సంపాదించిన మన్యంలో ఉన్న అందాలు ఎంత వర్ణించినా తక్కువే. ఈ చలికాలంలో సీజన్‌లో అయితే మంచు కురుస్తూ.. అలాగే వలిశపూల అందాలు పర్యాటకులను మరింత మంత్రముగ్ధుల్ని చేస్తూ ప్రకృతి అందాలు సోయగాలు కనువిందు చేస్తూ మన్యం మిగతా11లో



### శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో..

## ప్రోటోకాల్ రగడ..!

### ట్రస్టుబోర్డుతో సమన్వయం లోపం-ఏకపక్ష నిర్ణయంతో కార్యకలాపాలు ఇష్టానుసారంగా ఆహ్వాన పత్రిక ముద్రణ



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉత్తరాంధ్రలో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారు ప్రతిష్టాత్మకమైన అమ్మవారు. కోరిన వరాలిచ్చే కొంగిబంగారమే కాదు... సిరులు కురిపించే అమ్మవారు కూడా. అటువంటి అమ్మవారిని కొలిచే భక్తులు సంఖ్య కోకోల్లాలు. ఆ అమ్మవారికి ప్రీతిప్రాతమైన మైనవి మార్గశిర మాసోత్స వాలు. అటువంటి మాసోత్స వాలను మిగతా11లో

# జులుం చేస్తే తాట తీస్తాం...!

## - సత్ప్రవర్తనతో మెలగండి - రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



ప్రశాంత విశాఖలో గ్యాంగ్ వార్‌లు, అలజడులు చేస్తూ రెచ్చిపోతున్న రౌడీలపై పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఎక్కడైనా రౌడీ కార్యకలాపాలు జరిగినట్టు తెలిస్తే ఉపేక్షించకుండా రౌడీషీటర్స్ రౌడీ మూకలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే నగరంలోని ఇద్దరు రౌడీషీటర్లకు నగర బహిష్కరణ చేసిన సంగతి తెలిసిందే. రౌడీషీటర్లలో మార్పు తెచ్చేందుకు అలాగే వారి కార్యకలాపాలు తెలుసుకొనేందుకు ప్రతీవారం కౌన్సెలింగ్ నిర్వహిస్తూ పద్ధతి మార్చుకోకపోతే తాట తీస్తామని హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా సీపీ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ ఆనందరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, ద్వారకా, హార్బర్ సబ్ డివిజన్ల పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్లలోనూ అదేవిధంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లలోనూ రౌడీషీటర్లకు సంబంధిత స్టేషన్ పోలీస్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన కలిగి ఉండాలని నేర సంబంధిత కార్య క్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. రోజువారీ పనులు ముగించుకున్న తర్వాత నేరుగా ఇంటికి చేరుకోవాలని అనవసరంగా రోడ్లపైన తిరగవద్దన్నారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్టు ఫిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాత్రిపూట పెట్రో, బ్లూకోట్స్ పోలీసులు రౌడీషీటర్లు నివసించే ప్రాంతాల్లో నిఘా పెట్టారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. డీ షీటర్లు క్షణికావేశంలో చేసిన తప్పును సత్ప్రవర్తనతో సరిదిద్దుకొని నేర కార్యకలాపాలు మానేసి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.



**రౌడీషీటర్లు కౌన్సెలింగ్‌కు గైర్హాజరైతే ఉపేక్షించను..**
**: టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు**

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధి సౌత్, వెస్ట్ హార్బర్ సబ్ డివిజన్లలో ఉన్న గాజువాక, దువ్వాడ, కంచరపాలెం, ఎయిర్‌పోర్టు, గోపాలపట్నం, పెందుర్తి, వన్‌టౌన్, మల్కాపురం, న్యూపోర్ట్ పోలీస్‌స్టేషన్లలోని రౌడీషీటర్లకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ త్రినాథరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. గతంలో కౌన్సెలింగ్‌కు గైర్హాజరు అవుతున్న వారిని హెచ్చరించారు. రౌడీషీటర్లు నేర ప్రవృత్తి కలిగి ఉండకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని, మంచి నడవడిక కలిగి ఉండేవారి రౌడీషీట్‌లు క్లోజ్ చేసేందుకు పరిశీలిస్తామన్నారు. కావాలని కౌన్సెలింగ్‌లకు గైర్హాజరయ్యే నేరాలకు పాల్పడే వారి కోసం ప్రత్యేక బృందాలను పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

గొలుగొండ నవంబర్ 20, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ పుట్టినరోజు సంధర్భగా చీడిగుమ్మలలో జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేషస్పందన లబించింది. ఈ శిబిరానికి విశాఖపట్నం చెందిని రెడ్‌క్రాస్ సొసైటీ వారు చీడిగుమ్మలలో శిబిరం నిర్వహించి దాతల నుండి రక్తాన్ని సేకరించారు. మండలంలో పలు గ్రామాల నుండి దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తం ఇచ్చారు. సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, పార్టీ నాయకులు తమ గ్రామాల నుండి దాతలను తీసుకోని వచ్చారు. మెత్తం 35మంది ఈశిభిరంకు హజరై రక్తం అందిచారని జెడ్పిటీసి గిరబాబు తెలిపారు. గ్రూప్ మెసెజ్ ద్వారా స్వచ్చదంగా వచ్చిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మత ప్రియతమ నాయుకులు గణేష్ పుట్టిన రోజుసందర్భంగా ఈ శిబిరంలో పాల్గోని కర్తం ఇస్తున్నామని,అపదలో ఉన్న ఏంతోమందికి రక్తం అందేలా కార్యకర్తలు కృషిచేస్తున్నారన్నారు. ఈ శిభిరంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల వైసిపి అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ,ఎంపిటీసిలు,లెక్కల అప్పలనాయుడు,సర్పంచ్ చిన్నబ్బాయి,అల్లు రాజు, తదితులు పాల్గోన్నారు.

## ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరం



గొలుగొండ నవంబర్ 20, ప్రభాతవార్త

ఓటరు నమెదకు ప్రత్యేక శిబిరాన్ని ఎఎల్‌పురంలో ఆది వారం నిర్వహించారు. స్ధానిక హైస్కూల్లో బిఎల్ఓ శ్రీధర్ అధ్వర్యంలో కోత్త ఓటర్లు చేపట్టారు. ఈ శిబిరంలో అర్ఐ నాగరాజు పరిశీనలో కోత్తగా ఓటు హక్కు నమోదు చేసుకునే వారివద్ద నుండి ధరఖాస్తును స్వీకరించి రశీదులు అందిచారు. ఓటరు నమెదు, సవరణలు, ఓటరు కార్డులకు అధార్ నమెదు చేయడం జరుగుతుందని అర్ఐ తెలిపారు. ప్రజలు యువత ఈ అవకాశాన్ని సద్వినియెగం చేసుకోని భారతరాజ్యాగం కల్పించి ఓటు హక్కును పోందాలని అన్నారు. సిబ్బంది పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీత్రినాథస్వామి వారి పూజ

పాడేరు, నవంబర్ 20,ప్రభాతవార్త

కార్తీక మాసోత్సవాల్లో భాగంగా పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో శ్రీ త్రినాధస్వామి వారి వ్రత పూజా కార్యక్రమం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సూపర్ సర్పంచ్ కొట్టగుల్లి సుబ్బారావు, కోడా సురేష్‌కుమార్, ఆధ్యాత్మిక భక్తి బృంధం సభ్యులు బాలన్న,బాబురావు, కొట్టగుల్లి రామారావు. బాలంనాయుడు, ఉప్పల వెంకటరత్నం, రాజాబాబు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ ఐ కేర్ అవేర్‌నెస్ వాక్




విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

చిల్డ్రన్ ఐ కేర్ వాక్‌లో భాగంగా, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్ ఐ కేర్ అవేర్‌నెస్ వాక్‌ను వెంచర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజాఫణి ఫ్లాగ్ చేశారు. విశాఖ ఆర్‌కె బీచ్ రోడ్డులో జరిగిన ఈ అవగాహన నడకలో గీతం విశ్వవిద్యాలయం, పీడియాట్రిక్ ఆప్తాల్మాలజీ సేవల విభాగాదిపతి డాక్టర్ వీరేందర్ సచ్‌దేవా, చైల్డ్ సైట్ ఇన్‌స్టిట్యూట్ డాక్టర్ స్నేహల్ గణత్రా,చైల్డ్ సైట్ ఇన్‌స్టిట్యూట్ కన్సల్టెంట్ డాక్టర్ విశ్వేస్ మాల్లి, ఎల్‌వీపీఐ కన్సల్టెంట్, పాఠశాల పిల్లలు, వైద్యులు ఎల్‌వీపీఐ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ నడకను, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ తన నెట్‌వర్క్‌లో చిల్డ్రన్ ఐ కేర్ వీక్‌లో బాగంగా మయోపియా దగ్గరి దృష్టి లోపంతో పోరాడే థీమ్‌తో నిర్వహించింది. జీఎంఆర్‌వీ క్యాంపస్‌లో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లోని పీడియాట్రిక్ ఆప్తాల్మాలజీ డాక్టర్ స్నేహల్ గణత్రా ప్రతీ సంవత్సరం బాలల దినోత్సవం సందర్భంగా ఎల్‌వీపీఈఐ అవగాహన నడకను నిర్వహిస్తుందని తెలిపారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పియంపాలెం నవంబర్ 20 ప్రభాతవార్త



శిల్పారామమందు నిర్వహించు వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీసిద్ధేంద్రయోగి నాట్యాలయం వారిచే కూచిపూడి శాస్త్రీయ జానపద నృత్యములు ప్రదర్శించబడినవి అని శిల్పారామం పరిపాలనాధికారి తెలిపారు.

## వేడుకగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

చోడవరం, నవంబరు 20, ప్రభాతవార్త



గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు చోడవరం గ్రంథాలయంలో వైభవంగా ముగిసాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ గాడి కాసులమ్మ విచ్చేశారు. వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు మరియు ప్రతిపాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు పాఠకులు మరియు చోడవరం గ్రంథాలయ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పుస్తక విక్షిప్త కేంద్ర పాలకులు విచ్చేశారు. గాడి కాసులమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించుకుని మంచి విజ్ఞాన వంతులుగా తయారు కావాలని మరియు గ్రంథాలయం అభివృద్ధికి తమవంతు కృషి చేసి గ్రంథాలయం భవనం మరమ్మతులకు పై అధికారులతో సంప్రదించి గ్రంథాలయాన్ని చోడవరం మండలంలో ఒక మంచి గ్రంథాలయం కావాలని గ్రంథాలయ అందరికి ఉపయోగకరమైన గ్రంథాలయంగా తీర్చి దిద్దుతామన్నారు. వారం రోజులు జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జి.తిరుమలకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధికారంలోకి వస్తే రైతులకు నెలకు రూ.5వేలు



చోడవరం, నవంబరు 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం చోడవరం మండలం చాకపల్లి గ్రామంలో చాలా మంది నిరుపేదలు రైతులు నిరుద్యోగులు వున్నారు. వారికి జనసేన పార్టీ అధికారంలోకి వస్తే మెనిఫెస్టోలో రైతులకు నెలకు రూ.5వేలు పింఛను గురించి మహిళలకు సంవత్సరానికి 8సిలండర్లు గురించి అలాగే జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాస్ గురించి వివరించారు. ఎందుకంటే గ్రామాలలో చదువులేని వారు ఎక్కువగా రైతులు మహిళలు వుంటారు. కావున ఇదే విషయం తెలియజేశారు. అలాగే ఈ ప్రాంతంలో చెరకు రైతులు ఎక్కువగా వుండటం వల్ల చెరకు మద్దతు ధర గురించి జనసేన పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ దృష్టికి మరియు పార్టీ పెద్దలు దృష్టికి అనకాపల్లి జిల్లాలో వున్న నాలుగు షుగర్ ఫ్యాక్టరీలలో ఇప్పుడున్న ఒక టన్ను చెరకు రేటుకు అదనంగా మద్దతు ధర ఇప్పిస్తామని చోడవరం నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు జెర్రిపోతుల నానాజీ తెలియశారు.

## ఉచిత దంత వైద్యశిబిరానికి విశేష స్పందన

గాజువాక, నవంబర్20, ప్రభాతవార్త




జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామంలో బంగారమ్మ గుడి ఏరియా వద్ద కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, న్యూ స్మైల్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పటిల్ సంయుక్తంగా ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గోపిశెట్టి గోపి, కోళ్ల అప్పలనాయుడు, సంద్రాన వరహాలరాజు, పల్లెల పరమేష్, మడెం అప్పలరాజు, సంద్రాన భాస్కర్, గోలవిల్లి నర్సింగరావు, వైద్యులు ముద్దపు కళ్యాణి, స్వరూప, సింహాచలం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ లైన్‌కు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన



గాజువాక, నవంబర్ 20, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు గుడివాడ అప్పన్నకాలనీలో గత 25సంవత్సరాల నుంచి రామాలయం ప్రాంతంలో నీటి సమస్యతో ఆ ఏరియా ప్రజలు నీరు సరిపోక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల గడపగడపకు వైసీపీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యను పరిష్కరించే క్రమంలో 15లక్షల రుపాయలు శాంక్షన్ చేసి కొత్తగా వాటర్ లైన్ వేయడానికి ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్‌నగర్‌లో గ్రంథాలయ వారోత్సవాలు

గాజువాక, నవంబర్ 20, ప్రభాతవార్త



జీవీఎంసీ 62వ వార్డు మల్కాపురం ప్రకాశ్‌నగర్‌లో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిద పోటీలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులను ఆయన చేతుల మీదుగా అందజేశారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



గాజువాక, నవంబర్ 20, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా స్థానిక నాతయ్యపాలెం శాఖా గ్రంథాలయంలో వివిద సాంస్కృతిక కార్య క్రమాలతో వారోత్సవాల ముగింపు సభ జరిగింది. గత వారం రోజులుగా పరిసర పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు గవర వెంకటరమణారావు అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.కనకరాజు, గోపిశెట్టి గోపి, గోపిశెట్టి రామకృష్ణ, అక్కిరెడ్డి శ్రీనివాసరావు, సంద్రాన వరహాలరాజు, పల్లెల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు తులసి మొక్కలు పంపిణీ

సింహాచలం, నవంబర్ 20, ప్రభాతవార్త



కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా సింహాచలం దేవ స్థానంలో స్వర్ణతులసీ దళార్చన ఉదయం 7.30నుండి 8గంటల వరకూ భక్తి శ్రద్ధలతో అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వధర్మ వాహిని భక్తుల ఆధ్వర్యంలో కాళీకృష్ణ సౌజన్యంతో పవిత్రమైన తులసి మొక్కల వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. తులసి మొక్కలను స్వర్ణతులసి దళార్చనలో స్వామి వారికి ఎదురుగా ఉంచి పూజా కార్యక్రమాలు నిర్వహించిన తరువాత వ్రత మహిళలకు పంపిణీ చేయడం జరిగింది. కోలాటం చేస్తున్న మహిళలు ఆహ్వానం పలుకుతుండగా పూజలో ఉంచిన మొక్కలను సాంస్కృతిక కళావేదిక వద్ద చేర్చడం జరిగింది. సాంస్కృతిక కళావేదిక వద్ద మొక్కలను ఉంచి భక్తులకు అందజేశారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు వారణాసి దినేష్‌రాజ్, సంపంగి శ్రీనివాసరావు దంపతులు, శ్రీదేవి వర్మ, సువ్వాడ శ్రీదేవి, దొడ్డి రమణలు మొక్కలను పంపిణీ చేశారు.

## భగవద్గీత ద్వాదశ అధ్యాయాలపై పోటీలు

పాయకరావుపేట, నవంబర్ 20 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంధాలయంలో ఆదివారం గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా భగవద్గీతలో ద్వాదశఅధ్యాయం, భక్తియోగంలలో పోటీలు దేశభక్తిగీతాలు నిర్వహించారు. గ్రంధాలయఅధికారి వామాలక్షణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పట్టణ పంచాయితీ వార్డుసభ్యులు ధనిశెట్టిమహేష్ హాజరయ్యారు. మండలంలోని పాల్తేరు జెడ్‌పిహైస్కూలు రత్నకుమారి, గరల్సుహైస్కూలు తెలుగు ఉపాధ్యాయుని ఎవిశాంతికిరణ్ పాల్గొన్నారు. భగవద్గీత పోటీలలో 40మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జీలుగా ఆర్‌విరత్నం, దాడికన్నారావు, అచ్చుతరావు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త

గ్రంధాలయాలు జ్ఞానసంపదకు నిలయాలని వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నక్కపల్లి మండల వైఎస్‌ఆర్‌సిపి ఉపాధ్యక్షులు వెలగాఈశ్వరరావు అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. గ్రంధాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఈశ్వరరావు విచ్చేశారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో బండార ఎచారిట్రబుల్ ట్రస్టు అధినేత బండారు గోవిందరావు మాట్లాడుతూ విద్యార్ధులు ఉన్నతశిఖరాలకు చేరుకోవడానికి గ్రంధాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రంధాలయం తరుపున ఈశ్వరరావుకు సన్మానం చేశారు. బండారు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు బండారు గోవిందరావు మాట్లాడుతూ విద్యార్థిదశలో పుస్తకాలు చదవాలని సెల్‌పోన్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ ముగింపు వారోత్సవాలలో విద్యార్ధులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. విద్యార్ధులు అందరికీ బహుమతులతో పాటు మెరిట్ సర్టిపికెట్‌లను గ్రంధాలయఅధికారి జనార్ధన్ అందజేశారు. గోవిందరావు ఉపాధ్యాయులు శ్రీదేవి, కెరంగరాజు, ఎస్‌పాల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

## తుని మాజీ ఎంపిపి శేషగిరిరావును పరామర్శ

పాయకరావుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



గత మూడు రోజుల క్రితం కాకినాడ జిల్లా తుని తెదేపా నాయకుడు మాజీ ఎంపిపి పొల్నాటి శేషగిరిరావును కత్తితో ఒకవ్యక్తి దాడిచేసి గాయపరచిన సంఘటన తెలిసిందే. ఈ నేపధ్యంలో ఆదివారం తుని తేదేపా శ్రేణులు యనమల కృష్ణుడుతో పాటు నర్సీపట్నం తేదేపా నాయకులు మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పేట మండల పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, తదితరులు వీరంతా శేషగిరిని ఆయన ఇంటివద్ద పరామర్శించారు. జరిగిన సంఘటనపట్ల అడిగి తెలుసుకున్నారు. తన మీదకత్తితో దాడిచేసిన వ్యక్తి చేతిమీద నుదిటిపైన తీవ్రంగా గాయపరచినట్లు శేషగిరి ద్వారా తెలుసుకున్నారు. సూరాసుబ్రహ్మణ్యం, లెక్క గోవిందు, పల్లా విలియంకేరి, జూరెడ్డిప్రసాద్, బొందు కాశీవిశ్వనాదం, వేములపూడి అప్పారావు తదితరులు పొల్నాటి శేషగిరిరావును పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ



కశింకోట, నవంబర్ 20, ప్రభాతవార్త

తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ ఘనంగా జరిగింది. ఈనెల 14న ప్రారంభమైన వారోత్సవాలు 20న ఆదివారంతో విజయ వంతంగా ముగిశాయి. సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న తాళ్లపాలెం యం.పి.టీ.సీ లగిశెట్టి భవాని గణేష్ విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. బి.ఆర్.అంబేద్కర్ గురుకులం వైస్ ప్రిన్సిపల్ ప్రసునంద మాట్లాడుతూ గ్రంథాలయంలో అనేక విషయాలకు సంబంధించిన పుస్తకాలున్నాయని పోటీ పరీక్షలకు వెళ్లే యువత వాటిని ఉపయోగించు కోవాలన్నారు. వై.ఎస్.ఆర్.పార్టీ జిల్లా యువజన అధ్యక్షులు అగిశెట్టి గణేష్ గ్రంథాలయాలకు వచ్చే పత్రికలు చదివాతే ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలిసికోవచ్చన్నారు. వారోత్సవాలు ఘనంగా జరిపించినందుకు గ్రంథాలయాధికారి కె.జగన్‌ను కొనియాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులచే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఆర్.అంబేద్కర్ గురుకులం లైబ్రేరియన్ యం.భారతీదేవి, గాయత్రి పాఠశాల ప్రిన్సిపల్ వై.నగేష్, జడ్.పి.హెచ్.స్కూల్ ఉపాధ్యాయులు ఎం.వి.కె.హరినాథ్, కె.మహాలక్ష్మినాయుడు, ఐ.ప్రశాంతి, కె.దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు. వారోత్సవాలను జయప్రదం చేసిన పాఠకులకు, యువతకు గ్రంథాలయాధికారి అభినందనలు తెలిపారు. సభను గ్రంథాలయాధికారి కె.జగన్ నిర్వహించారు.

## పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షుడు దొడ్డి బుద్దు మృతి

కశింకోట, నవంబరు 20, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట గవరపేటకు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షుడు దొడ్డి బుద్ద సత్యనారాయణ (బుద్దుడు) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ముఖ్య అనుచరుడిగా మెలిగాడు. అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యుడిగాను, జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్‌గా పి.ఏ.సి.ఎస్ అధ్యక్షునిగా పలు సేవలు అంధించారు. బుద్దుడుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, భార్య ఉన్నారు. బుద్దుడు మృతదేహాన్ని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పలువురు సందర్శించి సంతాపం తెలియజేశారు.

## పార్కు పనులకు శంకుస్థాపన



పియంపాలెం నవంబర్ 20 ప్రభాతవార్త


పియంపాలెం హెచ్‌పిసిఎల్ లేఔట్‌లో ఉన్న పార్కు 9.90 లక్షల వ్యయంతో జీవీయంసీ జనరల్ ఫండ్ తో పార్కు గోడలకు పెయింటింగ్, వాటర్ సప్లై, డస్ట్ బిన్స్, వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులకు మంజూరు కాబడినవి అని విశాఖజిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీయంసీ చీఫ్ విప్, 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియంక ఆదేశాల మేరకు వెస్ఆర్‌సీపీ నాయకులతో శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, 6వ వార్డు అధ్యక్షులు బొట్ట అప్పారాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్కయ్యపాలెంలో అయ్యప్ప అంబలం పూజ

### శ్రీధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో నిర్వహణ

### -శరణఘోషతో అయ్యప్ప కీర్తించిన స్వాములు

అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం 80 అడుగుల రహదారి మహారాణిపార్లర్ వద్ద ఆదివారం రాత్రి అయ్యప్ప అంబలం పూజను అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీధర్మశాస్త్ర పీఠం ఆధ్వర్యంలో మొల్లేటి రామారావు సమక్షంలో నిర్వహించారు. ఈ పూజలో పెద్దఎత్తున స్వాములు పాల్గొని దేవతా మూర్తులను కీర్తించారు. తొలుత వినాయకుడు, లక్ష్మీదేవి, అయ్యప్పలను శాస్త్రోక్తంగా పూజించారు. అనంతరం స్వాములంతా భక్తిపాటలతో అయ్యప్పను ప్రార్థించారు. ఈ సందర్భంగా పలువురు స్వాములతో పాటు ఇతరులు కూడా పూజలో పాల్గొని అయ్యప్ప ప్రసాదం స్వీకరించారు. వీరుమామ, రావు ఉదయ్ కొల్లితో పాటు అనేక మంది పీఠం సభ్యులు సేవలందించారు. అప్పన్న దర్మకర్తల మండలి సభ్యులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అయ్యప్పను పూజించారు. ఈ సందర్భంగా పీఠం సభ్యులు శ్రీనుబాబును ఘనంగా సత్కరించారు.

# సత్యసాయి నిలయం ప్రశాంతతకు మార్గదర్శకం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

భగవంతుడు మనం ఏ స్థాయిలో ఉన్నప్పటికీ కూడా మనకన్నా కింద స్థాయిలో ఉన్నటువంటి వారికి ఉన్నతంలో కొంత మేర సాయపడేటువంటి గుణం మనస్సు ప్రతి ఒక్కరు కూడా కలగ చేయాలని చెప్పిన ఆ భగవంతుని స్వరూప మైనటువంటి సత్య సాయి బాబా వారి వాక్కు ఆచరణీయం సమాజంలో మన కన్నా బాధ కలిగినటు వంటి కుటుం బాలకు కాస్త ఆసరా, సహా యాన్ని ఉన్నంతలో సహాయ పడితే భగవంతుడు



మనకు కూడా ఎనలేనటువంటి సహకారాన్ని ఆందిస్తాడ నేటువంటి ఆలోచన ప్రతి ఒక్కరు కూడా కలగజేసుకోవాలని ముత్యాల నాయుడు అన్నారు. దేవరాపల్లి మండలం పెదనంది పల్లి గ్రామంలోని సత్యసాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన సత్యసాయి 97 జన్మదిన వేడుకలు సందర్భంగా ఉపముఖ్యమంత్రి అతిథిగా పాల్గొని వృద్ధులకు వస్త్రాలు బాలవికాస్ పూర్తి చేసిన యువకులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పక్కవాడికి సాయం చేస్తే మనతో కలిసి వాళ్ళు కూడా ఆనందంగా జీవించడానికి కూడా అవకాశం ఉంటుందని అటువంటి ఆచరణ ప్రతి ప్రతి ఒక్కరు కూడా తనతో పాటుగా కలిపి అలవాటు చేసుకోవాలని ఈ ఆలోచనలని అందరి మనస్సులలో కలిగి ఉండాలని మంత్రి ముత్యాలనాయుడు భక్తులను ఉద్దేశించి అన్నారు.

# ఉచిత వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోండి

## మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఆరిలోవ, నవంబర్ 20, ప్రభాతవార్త

నగరంలో జరిగే ఉచిత వైద్యశిబిరాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం స్థానిక 11వ వార్డు ఆరిలోవ మేయర్ కార్యలయం వద్ద వైకాపా సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ఆమె చేతుల మీదుగా వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు 201 మందికి, ఈసీజీ 106 మందికి, బీపీ 327 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ వైద్యనిపుణులు డాక్టర్ రమావతి, మెడికల్ ఆఫీసర్ సి.హెచ్. అనిల్‌మోహన్, ఎస్.కుసుమ వార్డు అధ్యక్షులు నేదురు సత్యనారాయణ. వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బొని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ప్రవర్తన ఫిర్యాదుదారుల పట్ల ఇతరులతో మర్యాదపూర్వకంగా సున్నితత్వంతో వ్యవహరించాలి

## జిల్లా ఎస్పీ గౌతమి శాలి




అనకాపల్లి, ప్రభాతవార్త

క్రిమినల్ కేసులలో శిక్షలు పడేందుకు ఎస్‌హెచ్‌ఓలు నేరస్థలం సందర్శించి సమగ్రంగా దర్యాప్తు నిర్వహించాలి ఆస్తి దొంగతనాల కేసుల చేధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారీ నేరా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీవ్రమైన, సాధారణ పెండింగ్ కేసులు తగ్గించాలి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఫిర్యాదుదారులు పోలీసు స్టేషన్‌కు వచ్చినప్పుడు ఎంతో మానసిక శారీరకంగా వ్యధతో వస్తారు. అటువంటి వారి పట్ల సానుభూతితో పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా, సున్నితత్వంతో వ్యవహరించి వారిచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. పోలీసులు విధి నిర్వహణలో ఎంత పనిఒత్తిడి ఉన్న ఫిర్యాదుదారులతో మాట్లాడే సమయంలో మన ప్రవర్తనతో భరోసా కల్పించాలన్నారు. దర్యాప్తుధికారి నేరస్థలం సందర్శించి సమగ్రంగా విచారణ చేపట్టి ఆధారాలు సేకరించి కేసులులో శిక్ష పడే విధంగా దర్యాప్తుధికారి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ హోటల్స్ లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. అక్రమ ఇసుకు రెండు కేసులలో జరిమానా విధించినప్పుడు, మరల ఇసుక అక్రమ రవాణా చేస్తే అటువంటి వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. బీట్లు పునర్వ్యవస్థీకరణ చేసి ఆస్తి దొంగతనాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ ఫోర్స్మెంట్ కేసులు నమోదు స్టాపర్ బోర్డులు, డ్రమ్ము మ్ములు, రేడియం స్టిక్కర్లు స్పీడ్ బ్రేకర్లు రియు వాటిపై వైట్ పెయింట్ సంబంధిత శాఖలతో మాట్లాడి ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్తులకు, విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలు పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామదేవతల పండుగలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా స్థానిక మహిళా పోలీసుల సహకారంతో దాడులు నిర్వహించాలన్నారు.

**ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ:**

అనకాపల్లి ట్రాఫిక్ సిఐ టి శ్రీను, ఎలమంచిలి సర్కిల్ సిఐ షేక్ గఫూర్, ఎస్ హెచ్ ఓ అనకాపల్లి టౌన్ మోహన్‌రావు, రాంబిల్లి ఎస్సై కె పాపినాయుడు, ఎలమంచిలి టౌన్ ఎస్సై కె సన్నిబాబు, అనకాపల్లి టౌన్ ఎస్సైలు వి సత్యనారాయణ, జి దివాకర్‌యాదవ్, డి.వెంకన్న, పి సింహాచలం, ఐటీ కోర్ టీం ఆర్ రాంబాబు, డి సి ఆర్ బి కె సన్నిబాబు,లను జిల్లా ఎస్పీ గౌతమి శాలి అభినందించి, ప్రశంసాపత్రాలను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) బి లక్ష్మీనారాయణ, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ బి సునీల్,నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పి శ్రీనివాస్‌రావు,, ఇనెస్పెక్టర్లు నరసింహారావు, చంద్రశేఖర్, లక్ష్మణమూర్తి, అప్పలనాయుడు, ఎస్సైలు రామారావు, రఘువర్మ జిల్లా సిఐలు ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎంవిఆర్ తీర్థయాత్ర బస్సులు ప్రారంభించిన ముత్యాల సూర్యకుమారి



అనకాపల్లి, ప్రభాతవార్త

ఎంవిఆర్ సేవా ట్రస్ట్ తరుపున ముత్యాల వెంకటేశ్వర రావు (ఏంవియార్) సమాయ సహాకారంతో కొద్ది రోజులు నుంచి పేదలకు ముఖ్యంగా వృద్ధులకు ఉచిత తీర్థయాత్రలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం చోడవరం మండలం ముద్దుర్తి యలమంచిలి నియోజకవర్గం నుంచి ములకపాక తిమ్మరాజుపేత, అనకాపల్లి టౌన్ నుంచి లక్ష్మీదేవిపేట ఇతర వార్డుల నుంచి అనకాపల్లి టౌన్ పరిధిలో గల భక్తులు ఎంవీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత తీర్థయాత్రలకు 6 బస్సులలో 300 మంది భక్తులు వెళ్ళడం జరిగింది. ఈ బస్సులను ఎమ్‌విఆర్ సతీమణి ముత్యాల సూర్యకుమారి, వారి కుమారుడు సతీష్ (సంజుబాబు) పచ్చ జండా ఊపి యాత్ర బస్సులను పంపించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఎంవీఆర్ కార్యాలయానికి విచ్చేసిన యాత్రికులను ఎంవిఆర్ కుటుంబ సభ్యులను ఎమ్‌విఆర్ అంటూ భక్తులు పెత్తఎత్తున హర్షద్వానాల మధ్య ఆయన సతీమణి సూర్యకుమారి, తనయుడు సతీష్‌లకు కృతజ్ఞతలు అందజేస్తూ వారి అభిమానాన్ని వ్యక్తం చేశారు.

# బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రణాళికలతో అడుగులు వేయాలి

## ఏపీ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రణాళిక్లతో అడుగులు వేసినప్పుడే, వారి ముఖాల్లో దివ్వకాంతులు చూడగలమని ఏపీ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం వెల్లడించారు. బాలల వారోత్సవాల్లో భాగంగా శనివారం నగరంలోని సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ పాఠశాల మైదానంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బాలల హక్కులు చట్టాలపై నిర్వహించిన సదస్సు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఏపీ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్‌పిఎఫ్), రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్, రామ్‌కి ఫౌండేషన్, సీడ్ చైల్డ్ చలైన్, జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ముందుగా తమ్మినేని సీతారాం, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తదితర జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థలు ఇటువంటి మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. దేశ జనాభాలో నలభై శాతం మంది పిల్లలున్నట్టు గణంకాలు చెబుతున్నాయన్నారు. వీరి ముఖాల్లో చిరునవ్వులు చూసేందుకు ప్రభుత్వాలు తనదైన శైలిలో ముందుకు వెళ్తుండడం, దీనిలో మన రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుండడం గర్వంగా వుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నియమానుసారం ఎన్నో చట్టాలు రూపకల్పన చేసిందని, వాటిని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వాలతో పాటు యావత్ సమాజంపై వుందన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్... బాలలకు ఎంతో ఉపయుక్తమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం మంచిపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పారావు, కమిషనర్ సభ్యులు గొండు సీతారామ్, ఆదిలక్ష్మి, పద్మావతి, మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు జాన్‌వెస్లీ, కోలా గురువులు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొండా రమాదేవి, మాధవి, వర్మ, ఎల్లయ్య, వామనరావు, దేవి తదితరులు పాల్గొన్నారు.

# శిష్టకరణ సేవాసంఘం కార్తీక వనభోజనం పిక్నిక్‌లో పాల్గొన్న కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవధార తోటలో విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం ఏర్పాటుచేసిన కార్తీక వనభోజనం పిక్నిక్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొన్నారు. అందరూ అనందరం కలుసుకొని వారి ఆలోచనలను ఆనందాలను చిన్న ఆట పాటలతో సరదాగా పిక్నిక్‌లో గడిపారు. ఈ నేపథ్యంలో కె కె రాజు మాట్లాడుతూ ఇలా అందరూ కలుసుకొని వారి ఆలోచనలు అభిప్రాయాలను పంచుకుంటూ ఎప్పుడు జీవితంలో బిజీగా వుంటారని ఈ పిక్నిక్ ఇదో ఆటవిడుపుగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం శిష్టకరణం సంఘం ప్రెసిడెంట్ బలివాడ అప్పల నరసయ్య, ప్రధాన కార్యదర్శి బలివాడ హరిబాబు, సీతమ్మధార శిష్టకరణం సంఘం ప్రెసిడెంట్ ప్రభాకర్ దాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన లేని బొత్స రాజీనామా చేయాలి

## టీడీపీ నాయకులు నాగ జగదీష్ డిమాండ్



అనకాపల్లి, ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ప్రారంభంలో ఉపాధ్యాయుల బదిలీలు ఉంటాయని అవగాహన లేకుండా అసమర్ధ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడడం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నా చందంగా ఉందని ట్రాన్స్ఫర్ ఫైల్ ఇప్పటికీ అతిగతి లేకుండా ఉందని తక్షణం ఉపాధ్యాయులను బదిలీలు చేపట్టాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండల సభ్యులు బుద్ధ నాగజగదీష్ ప్రభుత్వ డిమాండ్ చేశారు. వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దుచేసి తీరుతామని గంప గుత్తుగా ఉద్యోగస్తుల ఓట్లు కాజేసి ఇప్పుడు ఇది సాధ్యం కాదని అవగాహన లేక ప్రకటన చేశామని కమిటీల పేరుతో ఇప్పటికీ కాలయాపన చేయడం ఈ ప్రభుత్వానికి తగునా ఇది ముమ్మాటికి అసమర్ధ అవగాహన లేని ప్రభుత్వం అని జగదీష్ మండిపడ్డారు ఎన్నికల ముందు ఉద్యోగస్తులకు డిఎంలు పెండింగ్ పెట్టడం ఏంటి నేనైతే మెరుగైన డిఏలు, పిఆర్సి ఇచ్చి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటామని చెప్పిన జగన్‌రెడ్డి తీరా ఎన్నికలయ్యాక నరకం, నరకం చూపిస్తున్నాడు, ఉద్యోగులకు పోలీసులతో ఎక్కడకక్కడే ఉద్యమాల్ని అణచివేసి ఒక పాసిస్టు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఏలుతున్నాడని జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. డిఏలు ఎప్పటికప్పుడే ఇవ్వలసినటువంటి ముఖ్యమంత్రి పిఆర్సిలో డీఏలు కలిపి మీకు జీతం పెరిగిందని ఉద్యోగులను నమ్మబలికిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని జగదీష్ అన్నారు. ఇప్పటికి పిఆర్సి తాలూకా బకాయిల్ని విడుదల చేయకపోవడం అదేవిధంగా పెండింగోల ఉన్న డిఏలు ఇవ్వకపోవడం విచారకరం అన్నారు. ఐఆర్ ప్రకటించి నాలుగు శాతం ఉద్యోగులకు నామం పెట్టిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిగా మిగిలిపోతారని అన్నారు. ఉద్యోగులు కోర్కెలు తీర్చలేదనిది అని విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ అనడం ఆయన బాధ్యతారహిత్యానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగస్తులు గొంతెమ్మ కోర్కెలు ఎవరు కోరలేదని గతంలో మీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలే నెరవేర్చమని ప్రాధేపడుతున్నారు. తప్పఅంతకు మంచి ఏమి లేదు అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వాలు పాలన చూసాం కానీ ఏనాడు ఇటువంటి దుర్మార్గమైన నీచమైన పరిపాలన మేము చూడలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యంగా ఒకటవ తేదీన కూడా జీతాలు ఇవ్వలేని అసమర్ధ అవగాహన రాహిత్య ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోతారన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్స్‌ని బదిలీ ఫైల్‌ని తక్షణం అమలుచేసి తీరలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఓడ ఎక్కే వరకు ఓడ మల్లన్న వాడ దిగినాక బోడు మల్లన్న చందంగా ప్రభుత్వం పనితీరు ఉందని జగదీష్ అన్నారు.

# ఏయూ ఇంటర్ కాల్‌గేట్ చెస్ టార్మెంట్ టీమ్ సెలక్షన్స్

## -ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు తృతీయ స్థానం



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో సమతా కాలేజ్‌లో జరిగిన ఏయూ ఇంటర్ కాలేగేట్ చెస్ టార్మోంట్ టీమ్ సెలక్షన్స్‌లో విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు తృతీయస్థానం సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీపి విద్యార్థిని శాఫల్యా 5/5 పోయింట్స్‌తో ఆల్ వుమెన్ చెస్ టీమ్ లో ప్రథమ స్థానంలో నిలిచింది. డిసెంబర్ 15 నుంచి 18వరకు రేవా యూనివర్సిటీ బెంగళూరులో జరగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వుమెన్ చెస్ కాంపిటిషన్‌లో ఏయూ తరుపున పాల్గొనే జట్టుకు ఎంపిక అయ్యిందని తెలిపారు. ఆదివారం కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ కిరణ్మయి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ అరుణపద్మ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపిసి ఆధ్వర్యంలో మత సామరస్యంపై ప్రచారం



పరవాడ, నవంబర్ 20, ప్రభాతవార్త

ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడం, శాంతి-మత సామరస్యం, జాతీయ సమైక్యతను కొనసాగించడానికి ప్రచారం నిర్వహిస్తున్నామని ఎన్టీపిసి సింహాద్రి సిజియం జిసి చౌక్సె అన్నారు. ఆదివారం ఎన్టీపిసి ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులతో మతసామరస్యంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించి విద్యార్థులచే నృత్య రూపకంగా మత సామరస్యంను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపిసి జియంలుతో బాటు డిఎల్‌సి సభ్యులు, బిబిపియస్ స్కూల్ పిల్లలు, యూనియన్ మరియు అసోషియేషన్ ప్రతినిధులు సిఐఎస్ఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# 45వ వార్డు శ్రీరామలింగేశ్వర ఆలయం వద్ద అన్నసమారాధన

## - విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు రామచంద్రనగర్‌లో కార్తీక మాసం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో



డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపారాటుకోట్ కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ పాల్గొని ప్రజలకు అన్నసమారాధన చేశారు. ముందుగా రామలింగేశ్వరస్వామి వారి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పైడి నాగరాజు, సన్నీ గణపతి, రాజుయాదవ్, బాబూరావు, సింహాద్రిరావు, లక్ష్మణ్‌రావు, రామారావు, రమణ, దుర్గ ఆదిలక్ష్మి, సువర్ణ, రవిశంకర్, ఆలయకమిటీ

# విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, క్విజ్, కవితాపఠన కార్యక్రమం




అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విశాలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వ్యాసరచన, క్విజ్, కవిత పఠన కార్యక్రమాలు జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్ 1 డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. విద్యార్థులలో జనరల్ నాలెడ్జి సాహిత్యం పట్ల అవగాహన కల్పించాలని దాని కొరకే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ ధరణి తెలిపారు. విజేతలకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామ్‌నరేష్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు.

# విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలి

## - విశాఖ బార్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ఎల్లపు వేణుగోపాల్



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకోవాలని విశాఖపట్నం బార్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ప్రముఖ న్యాయవాది ఎల్లపు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యా మందిర్‌లో భారత్‌వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ, విశాఖ పట్నం ప్రాంత శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భారత్‌కో జానో క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను శ్రీకృష్ణ విద్యామందిరంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి.రాధాకృష్ణ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. విశాఖపట్నం ప్రాంత స్థాయిలో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవం సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ బార్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ప్రముఖ న్యాయవాది ఎల్లపు వేణుగోపాల్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మేధాశక్తి పెంపొందించు చుకోవాలని అన్నారు. భారత్ వికాస్‌పరిషత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బివిపి ప్రతినిధులు పి వెంకటేశ్వరరావు, వి సన్యాసిరాజు రమేష్‌చంద్‌జైన్, డిహెచ్చి శాస్త్రి, ప్రోగ్రాం కన్వీనర్స్ ఎం వి రాజశేఖర్, ఎం జగదీష్‌ప్రసాద్, జి ఎస్ వి మాణిక్యాలరావు, సిహెచ్చి సత్యనారాయణ, పి భాస్కరరావు, జిల్లా స్థాయిలోని విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో విజేతలైన విద్యార్థులు ప్రాంత సాయిలో విజేతలైన విద్యార్థులకు ఆదివారం విజయవాడలో నిర్వహిస్తున్న దక్షిణ ప్రాంతీయ స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

# అల్లిపురం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



అల్లిపురం, నవంబర్ 20, ప్రభాతవార్త

అల్లిపురం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంధాలయ వారోత్స వాలలో భాగంగా ఆదివారం ముగింపు కార్యక్రమంలో వారం రోజుల వివిధ కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంధాల యాధికారి పివి నూకరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా 33వ వార్డు కార్పొరేటర్ బిశెట్టి వసంత లక్ష్మి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. రిటైర్డ్ లైబ్రేరియన్ ఏ వి ఏ ఎన్ ఎస్ ఎస్ మూర్తి విద్యోదయ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భగీరథకుమార్, ఆర్ ఎం పి ఎల్ స్కూల్ ప్రభాకర్‌రావు, సాయి దీప్తి హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీధర్‌లు పాల్గొన్నారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజల్వన పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించారు. రిటైర్డ్ లైబ్రేరియన్ మూర్తి నేపద్యంలో మాట్లాడుతూ గ్రంధాలయం ఉపయోగించుకోవాలని విద్యార్థులు అందరూ సభ్యులుగా చేరాలని కోరారు. కార్పొరేటర్ వసంతలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్దేశించి అందరూ గ్రంధాలయమునకు రావాలని చదువుకోవాలని సభ్యులుగా చేరాలని కోరారు. విద్యార్థిని విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికేట్స్ అందజేశారు. లైబ్రేరియన వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


## వార్త న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఎడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9848306312

## ఉపమాకలో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**నక్కపల్లి, నవంబరు 20 (ప్రభాతవార్త)** మండలంలోని ఉపమాక గ్రామంలో శనివారం రాత్రి కొల్లాటి రాజేశ్ స్వామి నివాసం వద్ద అయ్యప్పస్వామి పడిపూజ నేత్రపర్వంగా సాగింది. అరటి దొప్పలతో నిర్మించిన తాత్కాలిక మందిరం విశేషంగా భక్తులను ఆకట్టుకుంది. అందులో గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారు, శివుడు, అయ్యప్ప స్వామి విగ్రహాలను, ఫొటోలను ప్రతిష్ఠించి గురుస్వాములు మత్తుర్తి మణికంఠ, దవరసింగి రాంబాబు, పొన్నాడ ప్రసాద్, కొప్పిశెట్టి రమణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా అయ్యప్ప దీక్షా పరులతో కలిసి గురుభవానీ దవరసింగి రాం బాబు స్వామికి ఇచ్చిన సప్తహారతులు, అఖండ హారతులు భక్తులను తన్మయత్వానికి గురి చేశాయి.

## గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**కోటవురట్ల, నవంబర్20, (ప్రభాతవార్త)** గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి దత్తుడు సీతాబాబు విద్యార్థులకు సూచించారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కోటవురట్ల శాఖా గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వైస్ ఎంపిపి దత్తుడు సీతబాబు, జడ్పిటిసి సిద్దాబత్తుల ఉమాదేవి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ బాబు, దాసరి వెంకట్రావు శాఖ గ్రంథాలయశాఖాధికారి అప్పలనాయుడు పాల్గొన్నారు.



## ఏపీ ఏఎన్ఎం, హెచ్‌వి, పీహెచ్ఎన్, సిహెచ్ఓ అసోసియేషన్ చింతపల్లి తాలూకా కార్యవర్గం ఎన్నిక



**చింతపల్లి నవంబరు 20 (ప్రభాతవార్త)** ఏపీ ఏఎన్ఎం, హెచ్‌వి పీహెచ్ఎం, సిహెచ్ఓ అసోసియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి ఆధ్వర్యంలో చింతపల్లి తాలూక కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. (చింతపల్లి, జి.కే.వీధి, కొయ్యూరు మండలాలు) ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఏఎన్ఎం, హెచ్‌వి పీహెచ్ఎం, సిహెచ్ఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటలక్ష్మి హాజరై నూతన కార్యవర్గం అధ్యక్షురాలుగా వి.మంగలక్ష్మి, కార్యదర్శిగా ఎల్.భాగ్యలక్ష్మి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్.శాంతికుమారి, ఆర్గనైజింగ్‌గా సెక్రటరీ ఎస్.వి రాజేశ్వరి, కోశాధికారిగా జె.లక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా ఎన్.దివ్యభారతిల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అల్లూరు జిల్లా అధ్యక్షురాలు జి.ధనలక్ష్మి మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఏఎన్ఎం, హెచ్‌వి పీహెచ్ఎం, సిహెచ్ఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఏఎన్ఎం, హెచ్‌వి పీహెచ్ఎం, సిహెచ్ఓ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా కార్యదర్శి వి.మంగ, కోశాధికారి సిహెచ్ భాగ్యవతి, విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జే.ఎల్ నర్సమ్మ, ఏఎన్ఎంలు, హెచ్‌విలు, పీహెచ్ఎన్‌లు, సిహెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## లంబసింగి చక్కని పర్యాటక ప్రాంతం : జబర్దస్త్ ప్రేమ్

**చింతపల్లి నవంబరు 20 (ప్రభాతవార్త)** చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతాన్ని ఆదివారం జబర్దస్త్ ప్రేమ్ నాగి బుల్లి తెర నిర్మాత రెడ్డితో (రాకెట్ రాఘవ టీం) చూడడానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ లంబసింగి వచ్చాం చలి అయితే విరగేస్తుందని ఇవాళ వాటర్ ఫాల్స్ బోర్డ్ షికారు చేసి తిరిగివచ్చామని చాలా మంచి ప్రదేశాలు ఇక్కడ ఉన్నాయని ఎవరైనా లంబసింగు మిస్ అయితే వచ్చి సరదాగా గడపండని ఈ ప్రాంతం చూడడానికి చాలా చాలా బాగుందని షూటింగులకు వీడియోలు తీసుకోవడానికి అన్నిటికీ బాగుంటుందని ఇది ఎంతో చక్కని పర్యాటక ప్రాంతమని తెలిపారు.



## అరకులోయ పర్యాటకంలో మరో అద్భుతం.. మాడగడ మేఘాల కొండ

### హిల్స్ అందాలను తిలకించేందుకు పోటెత్తిన సందర్శకులు -హిల్స్‌పై సందర్శికుల సదుపాయాల గురించి ఆరా తీసిన అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



**అరకులోయ, నవంబర్ 20, (ప్రభాతవార్త)** అల్లూరి జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ ప్రాంతంలో ప్రకృతి అందాలు దోబూచులాడుతున్నాయి. ప్రపంచ పర్యాటకులను తన అంద చందాలతో ఇట్టే ఆకర్షించే అరకులోయ పర్యాటకంలో మరో అద్భుత అందం వెలుగుచూసింది. అరకులోయ మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో మాడగడ కొండపై కురుస్తున్న దట్టమైన మంచు పాల సముద్రాన్ని తలపిస్తుంది. దీంతో ఆ అద్భుత అందాలను తిలకించేందుకు మాడగడ హిల్ వద్దకు వేకువజాము నుంచే పర్యాటకులు బారులు తీరుతున్నారు. మంచు మేఘాల కదిలికలు చూసేందుకు సందర్శకులు మాడగడ వైపు అడుగులు తీస్తున్నారు. అరకు సమీపంలోని మాడగడ హిల్స్‌లో ఆదివారం ఉదయాన సూర్యోదయం చూసేందుకు ప్రజలు వేలాదిగా తరలి వెళ్లారు. కాగా అక్కడ సదుపాయాలు పరిశీలించేందుకు, సౌకర్యాలు కల్పించేందుకు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాడగడ హిల్స్‌కు వెళ్లారు. సందర్శకులతో కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ అరకు పర్యాటకంలో మాడగడ హిల్ అందాలు మరో అద్భుతం అని కొనియాడారు. అల సముద్రాన్ని తలపించే మాడగడ కొండ అందాలను తిలకించేందుకు విచ్చేస్తున్న పర్యాటకుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. త్వరలోనే సందర్శకుల కోసం మంచి నీటి సదుపాయంతో పాటు ఇతరత్రా సదుపాయాలను సమకూర్చనున్నట్టు తెలిపారు. ఇదిలా ఉండగా మాడగడ హిల్ అందాలను తిలకించేందుకు వేలాదిగా సందర్శకులు మాడగడ ప్రాంతంకు చేరుకోవడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. కాగా మాడగడ హిల్‌కు భారీగా సందర్శకులు చేరుకుంటుండంతో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.డి.బాబు నేతృతంలో సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ఉండేలా నిర్వాహకులకు పలు సలహాలు సూచనలను అందించారు. మాడగడ హిల్‌కు వెళ్లిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణతో పాటు వైసిపి నాయకులు కిరణ్, సాంబయ్య, గురు తదితరులు ఉన్నారు.

## ప్రపంచానికి చాటి చెప్పేలా మాడగడ మేఘాల కొండను తీర్చిదిద్దుతా

### అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ

**అరకులోయ నవంబర్ 20 (ప్రభాతవార్త)** అందాల అరకులోయలో నూతనంగా వెలుగు చూసినా మాడగడ హిల్ అందాలను ప్రపంచానికి చాటి చెప్పేలా తీర్చి దిద్దుతానని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఆదివారం మేఘాల కొండ అందాలను తిలకించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అక్కడి అద్భుత అందాలకు ఆనందం వ్యక్తం చేశారు. మేఘాల కొండ అందాలను వీక్షించేందుకు మాడగడ కొండకు చేరుకున్న పర్యాటకులతో ఎమ్మెల్యే కాసేపు మాట్లాడారు. అలాగే అక్కడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు పర్యాటకంలో మాడగడ మేఘాల కొండ మరో అద్భుతం అని కొనియాడారు. పాల సముద్రాన్ని తలపించే మేఘాల కొండ అందాలను ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందేలా తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. మాడగడ హిల్ వద్ద పర్యాటకులకు పలు సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. అరకులోయకు ప్రపంచ పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, ఆ పేరును మరింత పెంపొందేలా కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. వైసిపి నాయకులు బాలరాజు, కిరణ్ సాంబయ్య, గురు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రీన్ డేల్ స్కూల్ ముగింపు క్రీడా ఉత్సవాలు




**మధురవాడ, నవంబర్ 20 (ప్రభాతవార్త)** అల్వార్ దాస్ గ్రూప్ విద్యా సంస్థల్లో ఒకటైన మధురవాడలో గల గ్రీన్ డేల్ స్కూల్‌లో 2022 సంవత్సరం క్రీడోత్సవాలు గత వారం రోజుల క్రిందట స్కూల్ కరెస్పాండెంట్ డా.ఎస్.విజయ్ రవీంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ దీపికా దాస్, సూర్యతేజల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో రన్నింగ్, క్రికెట్, వాలీబాల్, కరాటే, హార్స్ రైడింగ్ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దీపికా మాట్లాడుతూ సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఈరోజు ముగింపు దశకు చేరుకున్నాయని పోటీల్లో గెలుపొందిన వారికి అథిధుల చేతుల మీదుగా బహుమతులు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తూర్పు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సీఈఓ క్రిష్ ధనం స్కైలైఫ్ సక్సెస్ యూఎస్ఏ పాల్గొన్నారు.

## ముగిసిన 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు



**యలమంచిలి, నవంబర్ 20 (ప్రభాతవార్త)** పట్టణంలో ఆదివారం శాఖా గ్రంథాలయంలో ముగింపు వారోత్సవ వేడుకలు యలమంచిలి గ్రంథాలయ పాలకులు వి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తాలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటి సేవలను వినియోగించుకుని ఉన్న త శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. తదుపరి రిటైర్డ్ అధ్యాపకులు, ఉపా ధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నత పదవులలో ఉన్న ప్రతీ ఒక్కరూ గ్రంథాలయాలకి వెళ్లినవారే అని అలాంటి వారిలో తాము కూడా ఉన్నామని అన్నారు. అలాగే పట్టణ శాఖా గ్రం థాలయాన్ని ఒక యూనివర్సిటీ లైబ్రరీని తలపించేలా అభివృద్ధి చేయించారని లైబ్రేరియన్ వి.ఆనంద్‌ని అభినందించారు. అనంతరం ఈ వారోత్సవాలలో భాగంగా పాఠశాల స్థాయి, కళా శాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, డిబేట్లలో గెలుపొందిన వారికి బహుమతు లు ప్రధానం చేశారు. బి.సి.సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.నాయుడు, రిటైర్డ్ అధ్యాపకులు ఉపాధ్యా యులు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జి.ఏసుదాస్‌లతో పాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### ఆయనకు 2019వే ఆఖరి ఎన్నికలు -ముసలికన్నీరు కార్చినా బాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడం కల్లే

**జి.మాడుగుల, నవంబర్20, (ప్రభాతవార్త)** రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు కర్నూలులో చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. 40 ఏళ్ల పాలనా అనుభవం ఉన్న నాయకుడిగా కాకుండా ప్రజలను రెచ్చగొట్టే విధంగా, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం సరికాదని భాగ్యలక్ష్మి అన్నారు. చంద్రబాబు నాయుడుకి 2019 చివరి ఎన్నికలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు 150 సీట్లు ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి అని అత్యధిక మెజార్టీ ఇచ్చినటువంటి పరిస్థితుల్లో టిడిపికి 23 సీట్లతోనే సరిపెట్టారంటే 2019 చంద్రబాబు నాయుడుకి చివరి ఎన్నికలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. తాను అధికారంలోకి వస్తే ఎటువంటి పాలనను అందిస్తానన్న విషయం తెలియజేయకుండా ముసలికన్నీరు కారుస్తూ విద్వేషాలు రెచ్చగొడుతున్న చంద్రబాబు నాయుడు ఇక భవిష్యత్తులో ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని ఆమె అన్నారు.



## సీతమ్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు




**మాధవధార, నవంబర్ 20 (ప్రభాతవార్త)** సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14న ప్రారంభించి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు గ్రంథాలయాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ స్థానిక గాజులరేగలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి 500 పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. రెండవ రోజు విద్యార్థులకు, అధ్యాపకులకు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. మూడవ రోజులో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరిగింది. నాల్గవ రోజులో భాగంగా విద్యార్థులకు రివర్స్ బుక్ రీడింగ్ పోటీలను, ఐదవ రోజు వారోత్సవాలలో భాగంగా కేవలం విద్యార్థులలోనే కాకుండా ఆధ్యాపకులలో కూడా ఉత్సాహాన్ని నింపేందుకు సెంట్రల్ లైబ్రేరియన్ డాక్టర్ ఎల్.సత్యవతి అధ్యాపకులందరికి బుక్ ట్రెజర్ హంట్ పోటీని నిర్వహించడం జరిగింది. ఆఖరి రోజులో భాగంగా అధ్యాపకులకు బుక్ విత్ ఫేస్ అనే పోటీని నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాల ముగింపు సభకు ముఖ్య అతిధిగా డాక్టర్ కె.సోమశేఖరరావు (ఫార్మర్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్‌ఇన్ఫర్మేషన్ సైన్స్, ఆంధ్రా విశ్వవిద్యాలయం) విచ్చేయడం జరిగింది. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని వారం రోజుల పాటుఈ కార్యక్రమాలను నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, గ్రంథాలయాల విశేషతను తెలియజేస్తూ లైబ్రరీలో అందుబాటులో ఉన్నటి వంటి ఈ-బుక్స్, జర్నల్స్, కోర్ బుక్స్ అన్నింటిని తరచూ వినియోగించుకుంటూ జ్ఞానాన్ని పెంచుకొవాలని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న మేనేజ్‌మెంటును అభినందిస్తూ కృతజ్ఞతలును తెలియజేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, అధ్యాపకులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల చైర్మన్ బొత్స సత్యనారాయణ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి అభినందన సందేశాలను విద్యార్థులకు, అధ్యాపకులకు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ రావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ్మూర్తి, లైబ్రేరియన్ డా.ఎల్.సత్యవతి, లైబ్రరీ కమిటి మెంబర్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత జీవన విధానం కావాలి

**మాధవధార, నవంబర్ 20 (ప్రభాతవార్త)** రహదారి భద్రత జీవన విధానంగా చేసుకోవాలని డి.టి.సి రాజారత్నం తెలియజేశారు. రహదారి ప్రమాద బాధితుల ప్రపంచ సంస్మరణ దినం సందర్భంగా ఆదివారం ఆర్.కె బీచ్ కాళీమాత గుడి వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డి.టి.సి రాజరత్నం మాట్లాడుతూ ప్రతి ఏడాది 12 లక్షల మంది రహదారి భద్రత నియమాలను పాటించక పోవడం వలన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. భారత దేశంలో 5 లక్షల మంది, రహదారి ప్రమాదాలలో లక్షన్నర మంది తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. రహదారి నియమాలను పాటించకపోవడం వలన 90 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నాయని గత ఏడాది రాష్ట్రంలో దాదాపు 17000 వరకు ప్రమాదాలు జరిగితే 7000 మంది వరకు ప్రాణాలను కోల్పోయారు. కాబట్టి రహదారి భద్రత ప్రమాదాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది నవంబర్ 3వ ఆదివారం ప్రమాద బాధితుల ప్రపంచ సంస్మరణ దినం చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ది ఎబిలిటీ పీపుల్ ఫౌండర్ దిలీప్ పాత్రో, మరొక రోడ్డు ప్రమాద బాధితుడు వారికి జరిగిన ప్రమాదం గూర్చి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వీడియోలు ద్వారా ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి అనంతరం కొవ్వొత్తుల వెలిగించి రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఆర్.టి.సి.ఆర్.ఎం. అప్పలరాజు, ఆర్.టి.ఓ.ఆర్.సిమెచ్ శ్రీనివాస్, ఎం.వి.ఐలు రామ్ కుమార్, వేణు గోపాల్ రావు, కె ప్రవీణ్ కుమార్ ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా మోదమాంబ కాలనీ ఆత్మీయ కలయిక



**మాడుగుల నవంబర్ 20, (ప్రభాతవార్త)** మాడుగులలో ఆదివారం మోదమాంబ కాలనీ ప్రజలు సంయుక్తంగా 400 కుటుంబాలతో శ్రీ మోదమాంబ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకున్న ఆత్మీయ కలయిక ఘనంగా జరిగింది. మోదమాంబ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అడవిలో ఉన్న ఉబ్బలింగేశ్వర ఆలయం పరిసర ప్రాంతాలలో జరిగిన ఈ వన సమారాధన కార్యక్రమానికి కాలనీవాసులు సుమారు 1200 మంది పాల్గొన్నారు. వారంతా ఉత్సాహంగా ఉల్లాసంగా ఆడుతూ పాడుతూ డాన్సులు చేస్తూ ఆనందంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం పాల్గొని సహపంక్తి భోజనం చేసుకున్నారు. కాలనీ ఏర్పడి సుమారు పాతిక సంవత్సరాలు అయినా 22 సంవత్సరాలుగా అందరూ ఒకే మాటగా ఉండి కాలనీ ప్రజల సహాయ సహకారాలతో మోదకొండమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తూ అనంతరం సహ భక్తి భోజనం ఏర్పాటు చేసుకొంటున్నారు. అంతేకాకుండా కాలనీలో ఉన్న వారందరూ మోదకొండమ్మ పండుగలో అమ్మవారికి రకరకాల పిండి వంటలతో సారె ఏర్పాటు చేసి అమ్మవారికి సమర్పిస్తున్నారు. ఇంకా కాలనీలో ఉన్న ఆంజనేయ స్వామికి హనుమాన్ జయంతి, వినాయక చవితి, సత్యసాయి బాబా జయంతి అందరూ కలిసికట్టుగా నిర్వహిస్తున్నారు. అయితే ఈసారి మొట్టమొదటిసారిగా మోదమాంబ కాలనీ తరపున వన భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో కాలనీ ప్రజలు సంతోషంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో కార్తీక వనభోజన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో కాలనీ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిధంగా అందరూ కలిసికట్టుగా ఉంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తూ అందరూ ఒకే మాటగా కలసిఉండాలని కాలనీ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జిగా ఏలుసూరి

**మాడుగుల నవంబర్ 20 (ప్రభాతవార్త)** మాడుగుల మండలం ఒమ్మల్లి గ్రామానికి చెందిన ఏలుసురి గాటిలు ఎమ్మార్పీఎస్ అనకాపల్లి నూతన జిల్లా ఇన్‌చార్జిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు వరకు ఈయన మాడుగుల నియోజవర్గ ఎంఆర్పిఎస్ ఇన్‌చార్జిగా పనిచేశారు. అయితే ఆయన సేవలు మెచ్చి రాష్ట్ర యూనియన్ అనకాపల్లి జిల్లాకు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లాలో ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని సూచించారు. ఆదివారం ఎమ్మార్పీఎస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏలుచూరి ఘాటీలు అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జిగా నియమకం అవ్వడం పట్ల నియోజవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



## పుణ్యక్షేత్రాలు పుస్తకాల పంపిణీ

**మాడుగుల నవంబర్ 20 (ప్రభాతవార్త)** భారతదేశంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు వివరాలు వాటి చరిత్ర ఇతర వివరాలను పొందుపరిచిన విశిష్ట గ్రంథాలను ఆదివారం మాడుగుల షిరిడి సాయి ఆలయం ప్రాంగణంలో పలుఊరికి పంపిణీ చేశారు. మాడుగుల షిరిడి సాయి ఆలయ వ్యవస్థాపక ప్రతినిధి మద్దుల సత్యనారాయణరావు ఆధ్వర్యంలో ఈ గ్రంథాలను గ్రామంలో గల పలువురు ప్రముఖులకు అందజేశారు. వీటి మూలంగా దేశంలో ఎక్కడ ఉంది ఏ విధంగా దర్శించాలి వాటి చరిత్ర వంటివి సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరావు, కమిటీ అధ్యక్షురాలు సిహెచ్ ఉష, కార్యదర్శి ఎస్వి రమణ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న సెంట్రల్ బ్యాంకు సీఇవో వర్మ



**నక్కపల్లి, నవంబర్ 20 (ప్రభాతవార్త)** మండలంలోని ఉపమాక వెంకటేశ్వరస్వామిని విశాఖ సెంట్రల్ బ్యాంకు సీఇవో డివిఎస్ వర్మ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన వర్మ కుటుంబ సభ్యులకు ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, ప్రత్యేక పూజలు నిర్వహించగా స్వామివారి చిత్ర పటాన్ని ఆలయపూజారులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలు చేతుల మీదుగా అందజేశారు. ఆలయ చరిత్రను పురోహితులను అడిగి తెలుసుకున్నారు.

## బహుమతులు పంపిణీ

**నక్కపల్లి, నవంబర్ 20 (ప్రభాతవార్త)** నక్కపల్లి శాఖా గ్రంథాలయంలో 55వ వారోత్సవాల సందర్భంగా ఆదివారం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రంథాలయాధికారి జి.గోవిందరావు ఆధ్వర్యంలో వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు అప్పారావు, నాగేశ్వరరావు, గ్రామ హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, కొల్నాటీ నానాజీలు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**నక్కపల్లి, నవంబర్ 20 (ప్రభాతవార్త)** బ్రాహ్మణ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి, నక్కపల్లి తాలూకా బ్రాహ్మణ సంక్షేమ సంఘ అధ్యక్షులు డివి రామారావులు అన్నారు. ఆదివారం పెనుగొల్లు వద్ద నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాలకు చెందిన బ్రాహ్మణ సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన, సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు, రుణ సదుపాయం కల్పించడం జరుగుతోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. వ్యక్తిగత రుణాలతో పాటు, గ్రూపులకు కూడా సబ్సిడీపై రుణాలు అందించడం జరుగుతోందన్నారు. బ్రాహ్మణులంతా ఐకమత్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. పేద బ్రాహ్మణులను ఇండ్ల స్థలాలు, ధృవపత్రాల విషయంలో తన వంతు సహకరిస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు. కరోనా సంక్షోభ సమయంలో సంఘం ద్వారా పేదబ్రాహ్మణులకు చేపట్టిన సహాయ కార్యక్రమాలను ప్రతినిధులు గొట్టుముక్కల ప్రసాద్, శ్రీపాదప్రణవ్‌లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు వీసం రామకృష్ణ నక్కపల్లిలో నిర్మించిన బ్రాహ్మణ సంక్షేమ భవనానికి నిధులు సరిపోకపోవడంతో అసం పూర్తిగా ఉండిపోయిందని సంఘ ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని ఎంపిటిసి గ్రాంటు నుంచి సుమారు లక్షరూపాయలు భవనంలో మౌళిక సదుపాయాల కోసం కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం ఉసిరి చెట్టు వద్ద లక్ష్మీనారాయణ పూజ నిర్వహించారు. తదుపరి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా డీవి రామారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద ప్రణవ్, ట్రెజరర్ ఆచంట రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా అనంత పద్మనాభ శర్మ గౌరవ అధ్యక్షులుగా సత్యదేవ శర్మ, వాసుదేవరావు, రమణ సత్యనారాయణమూర్తి, ధర్మారావు, చిన బాబి, మహిళా సభ్యులుగా డా.వేదాల గాయత్రీదేవిలను ఎన్నుకున్నారు.

## ఐటిడిఎలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**పాడేరు, నవంబర్ 20, (ప్రభాతవార్త)** అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. పాడేరు డివిజన్ ఐటిడిఎ పరిధిలోని 122 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, గురుకుల కళాశాలలలోని సి.సి. కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేశారు. విద్యార్థులు స్టడీ విధానాన్ని ఐటిడిఎ నుండి ప్రాజెక్టు అధికారి ప్రతి రోజూ పరిశీలిస్తారు. గిరిజన సంక్షేమ విద్యాసంస్థల్లో బోధనా పద్ధతులు ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరులను ఐటిడిఎ నుండీ తనిఖీలు చేసి తగిన ఆదేశాలు జారీ చేస్తారు. శనివారం రాత్రి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాలకృష్ణ కమాండ్ కంట్రోల్ రూమ్‌ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ట్రైల్ రన్ కింద పాడేరు ఎపిఆర్‌జెసిలో విద్యార్థుల స్టడీ విధానాన్ని పిఓ పరిశీలించారు. స్టడీ సమయంలో ఉపాధ్యాయులు లేకపోవడాన్ని గమనించి పిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిడిని పిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎపిఓ వి.ఎస్.ప్రభాకర రావు, డిడి ఐ.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.





## ఏపీ ఎన్జీవో అధ్యక్షుడిగా గోవిందరావు

**ఆనందపురం, నవంబర్ 20, (ప్రభాతవార్త)** ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పని చేయుచున్న ఐ.గోవిందరావును ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భీమునిపట్నం, ఆనందపురం, పద్మనాభం మండలాలకు సంబంధించిన ఏపీ ఎన్జీవో భీమునిపట్నం తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ తాలుకా యూనిట్ పరిధిలో వృత్తి పరంగా న్యాయమైన సమస్యలు ఉంటే వాటినిపై అధికారులతో మాట్లాడి అసోసియేషన్ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగుస్తులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## కలిగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

**భీమునిపట్నం, నవంబర్ 20, (ప్రభాతవార్త)** భీమిలి చిన్న బజార్‌లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 56వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించిన ఈ ఉచిత హోమియో మెడికల్ క్యాంపులో 110 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపుకు వచ్చిన వారు కోవిడ్ నిబంధనలు అనుసరించి విధిగా మాస్క్ ధరించి వచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జగన్నాథరావు, టి.జె.మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్.ఎన్. మూర్తి, కె.చంద్రశేఖర్, కె.వి.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు వి.లక్ష్మణరావు, వి.శ్రీనివాసరావు, వి.రాంబాబు, ఎం.శంకర్, తేజ, ఎన్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మూడు యూనిట్ల ఇసుక స్వాధీనం



**మాడుగుల, నవంబర్ 20 (ప్రభాతవార్త)** చోడవరం పోలీసులు ఆదివారం రాత్రి నిర్వహించిన దాడుల్లో ఎస్ఐ యమున ఆధ్వర్యంలో లక్కవరం ప్రాంతంలో అక్రమ రవాణా జరుగుతున్న మూడు యూనిట్ల ఇసుకను గుర్తించి మండల రెవెన్యూ కార్యాలయానికి తరలించారు.

# సభ్యత్వ నమోదుతో పార్టీ బలోపేతం ఖాయం

## డౌనూరులో మండల టిడిపి నేతల సమావేశం



కొయ్యూరు, నవంబర్ 20, ప్రభాతవార్త

పార్టీసభ్యత్వం ఎంతెక్కువగా చేస్తే, అంతస్థాయిలో పార్టీబలో పేతమై నట్టేనని టిడిపిమండలాధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలంలోని డౌనూరులో మండల టిడిపి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రతీఒక్కనేత తమకు అప్పగించి సభ్యత్వనమోదు బాధ్యతను యుద్ధప్రాతిపదికన నిర్వర్తించాలన్నారు. అంతేకాక ప్రస్తుత వైసిపిప్రభుత్వ వైఫల్యాలను, గతటిడిపిప్రభుత్వ సంక్షేమపధకాలను ప్రజల్లోనికి గట్టిగా తీసుకెళ్లాలని, తద్వారా 2024ఎన్నికల్లో పార్టీని అధికారంలోనికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్ధేశం చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్‌కార్యదర్శి కొర్రురామమూర్తి, నడింపాలెం సర్పంచ్ రాము, ఉపాధ్యక్షులు ఉల్లివెంకటేశ్వర్లు, కార్యదర్శులు పుష్పలత, పల్లాబాబ్జీ, సుమర్లసాంబశివరావు, పొటుకూరిసన్యాసిరావు, కొర్రుపుల్లయ్య, బోనంగిసత్యవతి, ఉల్లిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'స్ఫూర్తి'ని గిరిజన యువత సద్వినియోగపర్చుకోవాలి

## కొయ్యూరు సిఐ స్వామినాయుడు, ఎస్ఐలు రాజారావు, లోకేష్



కొయ్యూరు, నవంబర్ 20, ప్రభాతవార్త

పోలీసుశాఖ, పాడేరు ఐటిడిఎ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని గిరిజనయువత సద్వినియోగపర్చుకోవాలని కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజా రావు, మంప ఎస్ఐ లోకేష్ కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం వారపుసంతకు వచ్చిన గిరిజనులతో వారు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కేంద్రప్రభుత్వం విడుదలచేసిన ఎస్ఎస్‌సి జిడి కానిస్టేబుల్ ఉద్యోగాలకు గిరిజనయువత స్థానిక పోలీస్‌స్టేషన్‌లోనే ధరఖాస్తు చేసుకుని పోలీసుశాఖ కల్పించే ఉచితశిక్షణకు ఎంపికై తద్వారా పోలీసు ఉద్యోగాలు పొందాలని కోరారు. అలాగే ఈ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంభధించి మారుమూల గ్రామాలకు ప్రచారంసాగేలా పోలీసులు కరపత్రాలను పంపిణీచేసారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాయకరావుపేట రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ ఆదివారం తెలియచేసారు. గతరోజు రాత్రి సమయంలో పాయకరావుపేట కనోసాస్కూలు జాతీయ రహదారి ప్రాంతంలో ఒకేమోటారు వాహనంపై వస్తున్న ముగ్గురు యువకులు రోడ్డుక్రాస్‌చేస్తున్న తుని సీతారామపురంనకు చెందిన లంకశ్రీనివాస్ అనేవ్యక్తిని ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. గాయాలైన శ్రీనివాస్‌ను చికిత్సనిమిత్తం తుని ప్రభుత్వ వైద్యాసుప్రతికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందినట్లు మృతుడు భార్య రాజేశ్వరి ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రమేష్ తెలియజేశారు.

# శబ్దకాలుష్యంతో అనారోగ్య సమస్యలు

## అవగాహనా లోపం - అధికారుల అలసత్వం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పల్లెలతోపాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజు రోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్యనియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. [illegible]

శబ్దకాలుష్యం వలన కలిగే అరోగ్యపరమైన అనర్థాలు

[illegible]


# గోపాలపట్నం వద్ద మమ్స్ లిటిల్ మంక్సీబేబి కిడ్స్ స్టోర్ ప్రారంభం

7వపేజీ తరువాయి

ప్రజ్వాలన చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కాయల వెంకటరెడ్డిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవిఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, ఎస్‌బిఎస్‌ఆర్ గ్రూప్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ సత్తి వీర రాఘవరెడ్డి, పలువురు వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ అంతస్తు నుంచి దూకేస్తానని ఓ వ్యక్తి హాల్‌చల్

7వపేజీ తరువాయి



ఇమ్మాన్యుయేల్ రాజుతో పాటు ఎంవీపి సీ.ఐ. ప్రసాద్‌రావు చాకచక్యంగా వ్యవహరించి అతన్ని కిందకు దింపడంతో అందరూ ఊపిరి పిల్చుకున్నారు. సీ.ఐ ఇమ్మాన్యుయేల్ రాజు తెలిపిన వివరాలు మేరకు దాడి సతీష్(42) అనే వ్యక్తి మల్కాపురంలో నివాసముండే వాడు. భార్యతో పాటు కూతుర్ని వదిలి రోడ్లపై తిరుతూ ఎంవీపీ లాసన్స్ బేకాలనీలో ఓ రూమ్‌లో ఉంటున్నాడు. ఆదివారం మద్యాహ్నం ఆరిలోవ హెల్త్ సిటీ



ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న ఆస్పత్రి పైకి ఎక్కి నేను దూకేస్తానని నాకు న్యాయం చేయాలని, ఎవరో తన వెంటపడుతున్నారని, తన ఉన్న రూమ్‌లో బ్యాగు పెట్టారని, తనకు పోలీసులు న్యాయం చేయలేదని పొంతన లేని మాటలతో ఎనిదవ అంతస్తు నుండి దూకేస్తానని హాల్‌చల్ చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు అతనితో మాట్లాడి చాకచక్యంగా అతన్ని పట్టుకొని కిందకు దింపారు. దీంతో కింద నుంచి చూసిన వారంతా ఊపిరి పీల్చుకున్నారు. సీఐలు ఇమ్మాన్యు యేల్‌రాజు, ప్రసాద్‌రావు చేసిన సాహసాన్ని అందరూ అభినందించారు. అతను మానసిక ఇబ్బందులతో బాధ పడుతున్నాడని, అతని బంధువులు, కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించనున్నట్లు సీ.ఐ. తెలిపారు.

# పుస్తక పఠనం ద్వారా మానసిక ఒత్తిడి దూరం

7వపేజీ తరువాయి

పఠనం చేయాలని ముఖ్యంగా చిన్న పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆధునిక నాగరిక ప్రపంచంలో అన్యాయాలు, అకృత్యాలు పెరిగిపోయాయని దీనికి కారణం పుస్తకపఠనం, ఆటలు లేకపోవడం ప్రధాన కారణంగా అభిప్రాయపడ్డారు. పుస్తక పఠనం ద్వారా అబ్రహం లింకన్, నెల్సన్ మండేలా, మహాత్మాగాంధీ, అంబేద్కర్ వంటి ఎందరో మేధావులు సమాజంలో ఉన్న అనేక అసమానతలపై పోరుబాట పట్టి, ప్రపంచంలో మానవులు అంతా సమానమే అనే భావన కల్పించారన్న విషయాన్ని ఈ సందర్భంగా గర్తుచేశారు. అక్కడ ఉన్న స్కూల్ పిల్లలకు వారికి నచ్చిన పుస్తకాలు కొనుగోలుకు అయ్యే బిల్ మొత్తం ఆయన చెల్లించడంతో అక్కడ ఉన్న పలువురు పుస్తకప్రియులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, బుక్ హౌస్ మేనేజర్ పి.ఎ. రాజు సిబ్బంది మూర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో.. ప్రోటోకాల్ రగడ..!

7వపేజీ తరువాయి

సక్రమంగా జరిగేందుకు పూనుకోవడంలేదు ఆ ఆలయ యంత్రాంగం. ప్రతిష్టాత్మమైన ఆలయంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగినట్టు తెలుస్తోంది. ఆలయం ఈఓ ఏకపక్ష నిర్ణయాలు మాటేలావున్నా... అమ్మవారి మార్గశిర మాసోత్సవ ఆహ్వాన పత్రికలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగినట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందినట్లు తెలుస్తోంది. ఆహ్వానపత్రిక మూడో పేజీలో ఉన్నతాధికారులతో పాటు ప్రజాప్రతినిధుల ఫోటోలను సైతం ముద్రించారు. ఆ ఫోటోలు ముద్రణలో ప్రోటోకాల్‌ను విస్మరించినట్టు తెలుస్తోంది. ఉన్నతాధికారుల పరంగా ముద్రిస్తే... జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఫోటో విధిగా వుండాలనే వాదన వినిపిస్తోంది. కాదు... ప్రజాప్రతినిధులు కూడా వుండాలి అనుకుంటే(ఆ ఆహ్వానపత్రికలో ఎంపి సత్యనారాయణ, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఫోటోలున్నాయి) మేయర్ గొలగాని హరి వెంకటకుమారితో పాటు జెడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, మంత్రులు, ఎమ్మెల్సీలు ఫోటోలు వుండాల్సి వుంది. అయితే... ఆ దేవస్థానం ట్రస్ట్‌బోర్డును సైతం ఖాతర్ చేయకుండా, వారిని సమన్వయం చేసుకోకుండా... ఏకపక్ష నిర్ణయంతో ఆ దేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ శిరీష తన ఇష్టానుసారంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆహ్వానపత్రికలో ప్రోట్‌కాల్‌ను విస్మరించినట్టు తెలుస్తోంది. ఆహ్వానపత్రికలో టెక్ట్ పరంగా ప్రోట్‌కాల్ పాటించినా.. ఆహ్వానపత్రిక తెరిచే మూడో పేజీలో మాత్రం ప్రోట్‌కాల్‌ను విస్మరించినట్టు స్పష్టమవుతోంది.

ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ వివరణ

ఆహ్వానపత్రికలో చోటుచేసుకున్న ప్రోట్‌కాల్ ఉల్లంఘనపై ఆలయం ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ కొల్లి సింహాచలంను వివరణ కోరగా.. ఆహ్వాన పత్రిక ముద్రణ కోసం తమకు తెలియదని, తమకు సమాచారం నిమిత్తం ఆ ఆహ్వానపత్రిక ప్రూఫ్‌ను సైతం ఇవ్వలేదని, తమకు ఎటువంటి సంబంధం లేదని వివరించారు. అప్పటికప్పటి నిర్ణయాలతో ఈఓ.. అన్ని కార్యక్రమాలు చేపడతున్నారని, మార్గశిరమాసోత్సవాలకు సంబంధించిన అంశాలపై ఎటువంటి చర్చలు చేయడం లేదని ఆమె వివరించారు.

# కమ్మిన పొగ.. ఊపిరి ఆడక తండ్రీ కొడుకుల మృతి

7వపేజీ తరువాయి




మృతిచెందాడు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చాలా ప్రయత్నంచేసినప్పటికీ అప్పటికే మృతిచెందడంతో కుమారుడు మౌలేష్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అప్రమత్తమైన పోలీసులు మల్లేశ్వర్రావు భార్య సుజాత, కుమార్తె జాస్విని కాపాడే ప్రయత్నం చేశారు. మెరుగైన వైద్యంకోసం హుటాహుటిన విశాఖ కేజిహెచ్‌కు తరలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తెల్లవారుజాము కావడంతో పొగ మంటలు వల్ల తండ్రి కొడుకులకు ఊపిరి అందకపోవడం కారణంగా మృతిచెంది ఉంటారని, అప్పటికే ఇళ్లంతా దట్టమైన పొగ అలముకుందని పోలీసులు తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. సి.ఐ నమ్మి గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కన్నీరు మున్నీరైన కుటుంబం..

ఎవరూ ఊహించని ఈ సంఘటన, మరొక పక్క ఆదివారం సెలవని కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుదామని వచ్చిన కుమారుడు మృతి చెందడం, అది కూడా తండ్రి కొడుకులు చనిపోయిన విషయం తెలుసుకున్న ప్రతీ ఒక్కరూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒక పక్క ఏం జరిగిందో తెలియని పరిస్థితిలో ఆస్పత్రిలో ఉన్న మృతుడు మల్లేశ్వర్రావు భార్య, కుమార్తె, మరొక పక్క భర్త, కుమారుడు కనిపించకపోవడం, వారు ఆస్పత్రిలో చికిత్స పొందడం ఆ రోధన వర్ణనాతీతం. మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. సంఘటన జరిగిన వెంటనే సోదరుడి కుటుంబాన్ని రక్షించుకునేందుకు ప్రయత్నం చేశామని, అయినప్పటికీ తమ్ముడిని తమ్ముడి కుమారుడిని కోల్పోయామని మల్లేశ్వర్రావు సోదరుడు కన్నీరు మున్నీరుగా విలపించాడు.

# ముగియనున్న ఏపీ ఏన్జీవో ఎలక్షన్ల గడువు

## సభ్యులు సభ్యత్వం నమోదు చేసుకోవాలి : ఏపీ ఎన్జీవో

పీ.ఎంపాలెం, నవంబర్ 20 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా ఏపీ ఏన్జీవో ఎన్నికల గడువు జనవరి 2023తో ముగియనుండడంతో గడువుతేదీ లోగా జిల్లా ఎన్జీవో అధ్యక్ష పదవికి ఎన్నిక జరగవలసి ఉందని అయితే తాలూకా ఎన్నికలు జరగ వలసి ఉండడంతో విశాఖపట్నం జిల్లాలో 14 తాలుకాలున్నాయని ఇందులో మెజారిటీ తాలూకా గడువుపూర్తి అయిపోయిందని ఈ నేపథ్యంలో ఇప్పుడున్న జిల్లా శాఖను మార్చాలన్న ఉద్ధేశ్యంతో ఏపీ ఎన్జీవో రాజ్యాంగంలో ఎన్నికల నియమావళిలో పొందుపరచిన విధంగా జరపాలని జిల్లా అధ్యక్షులు వై.నారాయణరావుని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ ఎన్జీవో సభ్యులు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సభ్యులు వారి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు.

# అద్భుతంగా వంజంగి మేఘాల కొండలు అందాలు

7వపేజీ తరువాయి

అందాలు దర్శనం ఇస్తాయి. చలికాలంలో చింతపల్లి మండలం లమ్మసింగి అందాలతో పాటు ఈ ప్రాంతం జీరో డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అవుతూ పర్యాటకులను వింత అనుభూతిని కలిగిస్తూ ఉండటంతో లమ్మసింగి అందాలను తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు వస్తూ వింత అనుభూతిని పొందుతారు. లంబసింగి సమీపంలో పాలసముద్రంలా కొండల మద్య నుంచి మేఘాలు వెళుతూ కనువిందు చేస్తూ ఉంటాయి. దీంతో లమ్మసింగి ప్రాంతానికి పర్యాటక ప్రదేశంలో ఒకటిగా గుర్తింపు వచ్చింది.అక్కడ పర్యాటకులకు ఉండటానికి కాటేజీలు సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉదయం పూట మాత్రమే చలికాలంలో దర్శనం ఇచ్చే పాలసముద్రంలా ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది. ఇదిలా ఉండగా పాడేరు మండలం వంజంగి గ్రామ శివారు పోతురాజు కొండ కళ్లాలబైలు ప్రదేశంలో పాలసముంద్రంలా దర్శనం ఇస్తూ పర్యాటకులను ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ ఉంది.వేకువజామున మంచు మేఘాల అందాలతో పాటు కిండలు మద్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యడు కిరణాలు ఉదయించే సమయంలో ఆకాశంలో రంగుల వెదజల్లుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శినం ఇస్తూఉంది. దీంతో వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోఉన్న వివిద ప్రాంతాల నుంచి పర్యాటకులు వేలాదిగా రావడంతో శని, ఆదివారాల్లో వంజంగి మేఘాల కొండ ప్రాంత మంతా పార్యటకులతో కిక్కిరిసిపోతుంది. ఎంతో అందంగా ఆకర్షణీయంగా కశ్మీర్ కొండల్లో కనిపించే మంచు దృశ్యాలుగా మాదిరిగా మేఘాలు పాల సముద్రంలా వెళుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శనం ఇస్తూ అందర్ని ఆకట్టుకుంటున్నాయి. లమ్మసింగి అందాలకు తలదన్నెలా కళ్లాలబైలు వద్ద దీవుల్లా కొండలు కనిపిస్తూ మద్యలో పాలసముద్రం మాదిరిగా వెండి మబ్బులు జారువారేలా వెళుతూ కనిపింస్తున్న అందాల దృశ్యాలు చూస్తున్న పర్యాటకులకు వింత అనుభూతితో పాటు ఇంత ప్రకృతి అందాలు తిలకించడంతో జన్మ దన్యమయిందని పర్యాటకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వంజంగి కొండలు అందాలను తనివితీరా చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.పాలసముద్రంలా కనిపిస్తున్న ఈ ప్రకృతి అందాలను తిలకరించడానికి యువత ఈ కళ్లాలబైలు కొండ ప్రదేశానికి పర్యాటకులు బారులు తీరుతున్నారు.పర్యాటకులు రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు. ఎంతో ఆహ్లాదకరంగా ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్న పాలసముద్రం దృశ్యాలు చూపరులకు వింత అనుభూతిని కలిగిస్తున్నాయి. మేఘాలు.. నీలిరంగు ఆకాశం రెండూ కలస్తే కనిపించే అందాలు తిలకిస్తే రెండు కళ్లూ చాలదు. అంతేకాకుండా ఒక్కోక్క సారి మంచు మేఘాలతో ఆకాశం భూము కలిసిపోయేలా దర్శనం ఇస్తూ ఉంటూ వంజంగి మేఘాల కొండ ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది. దీవిలో మద్య మద్యలో కనిపించేలా కొండల అందాలు వింత అనపుభూతిని ఇస్తుంది. రానున్న రోజులన్నీ చలికాలం రోజూ మంచు కురిసే కాలం కాబట్టీ ఈ పాలసముద్రాన్ని తిలకించడానికి పర్యాటకులు సంఖ్యలో రాను రానూ పెరగనుంది.

వంజంగి మేఘాల కొండల అందాలు పాలసముంద్రంలా కనిపించే మంచు దృశ్యాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి పర్యాటకులు సుదూర ప్రాంతాల నుంచి వస్తూ వెళుతున్నారు.అయితే ఇక్కడ పర్యాటకులు అనుకూలంగా ఉండేలా రహదారి సదుపాయాలు మౌలిక వసతులు ప్రభుత్వం కల్పిస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందటమే కాకుండా స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయి.గత ఏడాది తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో నలుమూలల నుండి వంజంగి కొండలు, మేఘాల అందాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి వేలాది మంది

పర్యాటకులు వచ్చివెళ్లినట్టు ఈ ప్రాంతీయులు తెలియజేస్తున్నారు. వంజంగి కొండలు, పాలసముంద్రంలా కనిపించే మంచు, మేఘాల దృశ్యాలను సెల్ కెమెరాల్లో బంధీస్తున్న ఎంజాయ్ చేస్తున్నారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి కారుల్లో, టూరిస్టు బస్సుల్లో, ద్విచక్రవాహనాల్లో పర్యాటకులు రావడంతో వంజంగి రహదారి అంతా పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారింది.అయితే పర్యాటక శాఖ లేదా పాడేరు ఐటిడిఎ అధికారులు ఈ ప్రాంతానికి వచ్చె పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కాటేజీలు నిర్మాణాలు చేపడితే అల్లూరి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వంజంగి కొండల అందాలు ఖ్యాతి చెంది ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధిలో దూసుకుపోనుందని పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వంజంగి మేఘాల కొండలు తిలకించడానికి వచ్చిన పర్యాటకులు పాడేరు పట్టణానికి టిఫిన్లు, భోజనాలకు రావడంతో కాంపెక్లు రోడ్డు అంతా హోటళ్ల వద్ద రోడ్డు అంతా పర్యాటకులతో కిటకిటలాడుతూ ఉంది.

కొత్తపల్లి జలపాతం వద్ద పోటెత్తిన పర్యాటకులు

జి.మాడుదుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని ఆదివారం వేలాది మంది పర్యాటకులు సందర్శించడంతో జలపాతం ప్రదేశంఅంతా పర్యాటకులతో కిక్కిరిసి పోయింది. జలపాతం అందాలను తిలకిస్తూ పర్యాటకులు తన్మయం చెందుతూ ఎంజాయ్ చేశారు. ఈ ఒక్క రోజే రెండువేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్టు నిర్వాహకులు పేర్కొంటున్నారు. కొత్తపల్లి జలపాతం వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన భారీ భద్రతా ఏర్పాట్లను చేసినట్టు నిర్వాహకులు మేనేజర్ బి.నవీన్, సూపర్‌వైజర్ వి.అభి,రాజు, మొత్తం 21 మంది సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఆశ్రమ పాఠశాలల్లో ఇతరులు ప్రవేశం నిషేధం

## ఉత్తర్వులు జారీ చేసిన గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపాల్

## కార్యదర్శి కాంతిలాల్ దండే

పాడేరు, నవంబర్ 20 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో భద్రత, సురక్షితమైన జీవన వాతావరణ కల్పించడానికి ఇతర వ్యక్తుల ప్రవేశాన్ని నిషేధిస్తూ గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు జువైనల్ జస్టిస్ కమిటీ చేసిన ఆదేశాల మేరకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, ఉపసంచాలకులతో నిర్వహించిన వెబ్ కాన్ఫరెన్స్‌లో చర్చించి ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అనధికార వ్యక్తులను గిరిజన ఆశ్రమ పాఠశాలలోపలకు అనుమతింప కూడదని ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా గిరిజన సంక్షేమ విద్యాసంస్థల లోపలకు బయట వ్యక్తులు ప్రవేశిస్తున్నట్లు తమ దృష్టికి ఐటిడీఏ పీఓలకు తగిన సూచనలు జారీ చేశామన్నారు. బాలికల విద్యా సంస్థలలోని డార్మిటరీ, టాయిలెట్ బ్లాక్‌లోకి పురుషులను అనుమతిస్తే నిర్వాహకులపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యాసంస్థలను అధికారకంగా సందర్శించే ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీఓ, సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ, తహశీల్దార్ ఎస్‌పి, డిఎస్పీ, సర్కిల్ ఇన్‌పెక్టర్,సబ్ ఇన్‌స్పెక్టర్, కమిషనర్ పాఠశాల విద్య, డిఇఓలు, ఎంఇఓలు, ఎటిడబ్ల్యూఓలు, వైద్యాధికారులు ఎంపీడీఓలను అనుమతిస్తారన్నారు. బాలికల డార్మెంటరీ, మరుగుదొడ్లకు పురుషులకు ప్రవేశం లేదన్నారు. ఇతర అధికారులు, దాతలు, మీడియా ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు, విధిగా జిల్లా ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్నాకే ప్రవేశించాలన్నారు. గ్యాస్, కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ దారులు గేటు వరకు మాత్రమే అనుమతిస్తారని ఉత్తర్వులతో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అనుమతి లేకుండా విద్యా సంస్థల ప్రాంగణంలోకి బయట వ్యక్తులు అడుగుపెట్టకూడదన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసకుంటామని హెచ్చరించారు. తల్లిద ండ్రలుకు ప్రత్యేకమైన సమయం కేటాయిస్తామన్నారు. ప్రతీ ఒక్కరూ జువైనల్ కోర్టు ఆదేశాలను గౌరవించిపై ఆదేశాలు తు.చ.తప్పకుండా పాటించాలన్నారు. లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో జాగ్రత్త

విశాఖపట్నం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్థైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్థైటిస్(కీళ్ళవాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టిపీడించే ఈకీళ్ళవాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తీడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సావిధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్తున్న వేళ ఈకీళ్ళవాతానికి సంబంధించిన సమగ్రవివరాలను ప్రభాతవార్త మీముందుకు తెస్తోంది.

**అద్భుతమైన రక్షణ వ్యవస్థ:** మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణవ్యవస్థ ఉంది. దీని పేరు రోగనిరోధకవ్యవస్థ. మనం వ్యాధుల బారినపడకుండా ఎటువంటి సూక్ష్మక్రిములు మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారాకాస్తుందీ వ్యవస్థ. రేయింబవళ్ళు ఈబాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వహిస్తుంది. కాని ఒక్కోసారి ఇది పొరబడుతుంది. ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలుసుకోలేని సందిగ్దంలో పడిపోతూ, ఏకంగా మనశరీర భాగాలమీదే దాడిచేస్తోంది. ఫలితమే రకరకాల ఆటో ఇమ్యూన్ సమస్యలు. కీళ్ళవాతం (రుమటాయిడ్ అర్థైటిస్) కూడా ఇలా తలెత్తే సమస్యే.

## చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి



కోటవురట్ల, నవంబర్ 20, ప్రభాతవార్త

మండలంలో రామచంద్రపురం గ్రామంలో ఆదివారం ఉదయం చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబంధించి కోటవురట్ల ఎస్సై నారాయణరావు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రామచంద్రపురం గ్రామానికి చెందిన మునసాల నారాయణరావు గ్రామ సమీపంలో ఉన్న టేకు చెట్టు ఎక్కి కొమ్మలు నరు కుతూ ప్రమాదవశాత్తూ కాలు జారి చెట్టుపై నుండి కిందకి పడిపోవడం వల్ల తలకు బలమైన గాయం అయ్యి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు.

## కార్తీక వన సమారాధన మన సాంప్రదాయం

యలమంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో కార్తీక మాసంలో పూజలు, వనభోజనాలతో పుణ్యఫలం దక్కుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. ఆదివారం యలమంచిలి పట్టణంలో గల కొత్త ఎర్రవరం, పెంజెరువు వద్ద మామిడితోటలలో బ్రాహ్మణ, తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్, విశ్వ బ్రాహ్మణుల వన సమారాధన్లు జరిగాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా సీనియర్ రాజకీయ నాయకులు పప్పల చలపతిరావు, పంచకర్ల రమేష్ బాబు, ఎంపిపి బోదెపు గోవింద్, మాజీ ఎంపీపీ బొద్దపు ఎర్రయ్య దొరలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ అంతా ఐక్యమత్యంగా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఐక్యమత్యంగా ఉంటే సమాజంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ వన సమారాధనల్లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి

యలమంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణం, మండలంలో గల పలు గ్రామాల్లో దోమల బెడద నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదివారం నాడు పలువురు కోరారు. వాతావరణ మార్పుల్లో కారణంగా పట్టణంతో పాటు అన్ని గ్రామాలలో దోమల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు. దోమలు కుట్టడంతో ప్రజలు వైరల్ జ్వరాల బారిన పడి ఇబ్బంది పడటంతో పాటుగా రాత్రుళ్ళు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి యలమంచిలి పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో దోమల నివారణకు దోమల మందును విరివిగా స్ప్రే చేయిస్తూ, డ్రైనేజీలు పారకపోవడం వలన చెత్త పేరుకుపోయి నీరు నిల్వ ఉండిపోవడంతో అధిక సంఖ్యలో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కార్తీక వన సమారాధనలో పాల్గొన్న పప్పల

యలమంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్లి గ్రామం 20 వార్డ్ టిడిపి మాజీ కో ఆప్షన్ సభ్యులు బొద్దపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమంతా ఎప్పుడూ ఐకమత్యంగా ఉండాలని అలా ఉండగలిగితేనే ఎన్నో విజయాలు సాధించగలమన్నారు. ఈ వన సమారాధనలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధూళి రంగనాయకులు తెలుగు రైతు అధ్యక్షులు కొఠారు సాంబశివరావు, వాణిజ్యభాగం అధ్యక్షులు ఆడారి ఆదిమూర్తి, టౌన్ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణ బాబు, మాజీ సర్పంచ్లు సేనాపతి నాగేశ్వరరావు, కాండ్రకోట చిరంజీవి, మాజీ కౌన్సిలర్ పండూరి శ్రీను, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నమ్మి రమణ, ఊడి రామకృష్ణ, చిన్నారావు, పెదపల్లి టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అయ్యప్ప భక్తుల పేటతుళ్ళు



యలమంచిలి, నవంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలో అయ్యప్పస్వామి మాలాధారణ చేసుకున్న బొడ్డేటి చంద్రరావు పీఠం స్వాములంతా పాత సినిమా హాల్ వద్దనున్న పీఠం వద్ద నుంచి జలాలవీధి మీదుగా భూలోకమాంబ గుడి, పాత వీధి మీదుగా మసీదు వద్దకి చేరుకుని అక్కడ పేట తుళ్ళు కార్యక్రమం నిర్వహించిన పిదప పట్టణంలో గల అయ్యప్పస్వామి గుడికి వద్దకు చేరుకుని పేట తుళ్ళి ఆడారు. దీనితో పాటుగా అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని చంద్రరావు స్వామి ఆధ్వర్యంలో ఊరేగించారు.

## మాయమాటలే కారణం : తెదేపా

జి.మాడుగుల, నవంబర్ 20 ప్రభాతవార్త



సొలభం తెలుగుదేశం ఎంపీటీసీ కె.చిన్నారావు పార్టీ మారడానికి కేవలం స్థానిక ఎమ్మెల్యే మాయమాటలే కారణమని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. వారు మాట్లాడుతూ తన పదవీని కాపాడుకోవడానికే వైసీపీ అధిష్టానానికి తెలియకుండా ఈ రకమైన ఆరాటం పడుతున్నారన్నారు. అంతకుముందే ఎంపీటీసీ సభ్యత్వాన్ని రాజీనామా చేయించి, అప్పుడు వైసిపిలో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన ఆ పంచాయితీ తప్పించి, మిగిలిన వ్యక్తులు అందరూ వైసిపికి చెందినవారని ఈ ఎంపీటీసీ సదరు ఎమ్మెల్యే, ఎంపీ, ఆశ చూపి, కండువా వేసి ఏదో తెలుగుదేశం పార్టీ మొత్తం వైసీపీలో చేరినట్లు ఆనందం పొందుతున్నారన్నారు. కానీ ఆ పంచాయితీ నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వెల్లడించి అయితే మీరు ఇటువంటి ఎన్ని ప్రలోభాలు పెట్టిన 2024లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షుడు వంతల కొండలరావు, ప్రధాన కార్యదర్శి కె.శేఖర్మణ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు, పి.భీంబాబు, మండల పార్టీ కార్యదర్శి, కె.సిన్నయ్య, ఎంపీటీసీలు ఈశ్వరరావు, రామారావు, సర్పంచ్, కృష్ణమూర్తి, కె.కొండబాబు, ఆర్.కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తీరాల్లో పిక్నిక్ల సందడి

### ఆటలు... పాటలతో సందడి చేసిన చిన్నారులు



నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా మండలంలోని సముద్రతీరంలో పిక్నిక్ సందడివాతావరణం నెలకొంది. ఒక ప్రక్క ఆదివారం మరో ప్రక్క కార్తీక మాసం కావడంతో పర్యాటకులు జిల్లా నలుమూలల నుంచి రాజయ్యపేట, బోయపాడు తీరాలకు చేరుకుని సందడి చేశారు. ఆటలు, పాటలతో చిన్నారులు సందడి చేశారు.

## ఘనంగా ముగిసిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### ముఖ్య అతిథిలుగా హాజరైన కమీషన్ మెంబర్ లిల్లీ సురేష్, ఎంపిపి రత్నకుమారి

పాడేరు, నవంబర్20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు ఆదివారం ఘనంగా గ్రంథాలయం అధికారిణి ఎం. సత్యవతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ సభ్యురాలు జంపరంగి లిల్లీ సురేష్, పాడేరు మండలం ఎంపీపీ సొనారి రత్నకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయపఠనం (వీలర్ రీడింగ్), జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానిక లైబ్రరీన్ మెరి సత్యవతి విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అతిథులు చేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబంకి సురేష్ కుమార్, కాడెలి వాలంటీర్ దుద్దు జ్యోతి, శ్రీకృష్ణ పురం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మంజుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భీమునాయుడు, తెలుగు ఉపాధ్యాయురాలు సరమండ లక్ష్మి, టీచర్ సూర్యకుమారి, అక్షర పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.రాంప్రసాద్ గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్, గ్రంథాలయ సిబ్బంది లక్ష్మమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ముగింపు వారోత్సవాలు విచ్చేసిన వారికి గ్రంథాలయ అధికారి సత్యవతి ఘనంగా సత్కరించారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సంయుక్త మహాసభ

మాధవధార, నవంబర్ 20 ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సంయుక్త మహాసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మిత్రమండలి అధ్యక్షులు కామ్రేడ్ జి.సత్యనారాయణ మాట్లాడుతూ నేడు జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల్లో పెట్టుబడిదారీ ప్రపంచం సంక్షోభంలో మునిగి పోయి ఆర్థికంగా చితికిపోయి యుద్ధ ఆర్థిక విధానాలను అనుసరిస్తున్న కాలంలో శాంతి అభ్యు దయం ప్రగతి సాధించాలంటే శాంతిని కోరుకునే ప్రజలంతా ఏకం కావాలని అందుకు 300 కోట్ల జనాభా గల భారత చైనా దేశాలు మైత్రితో ఏకమై సామ్రాజ్యవాద కుట్రలను ఎదుర్కోవాలన్నారు. జాతీయ అవసరాలకు అనుగుణమైన స్వతంత్ర ఆర్థిక సామాజిక మార్పు కోసం భారత ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని అభివృద్ధి చెందిన చైనాలో సామరస్యంగా వ్యవహరించి ప్రపంచ శాంతి కాపాడాలని రెండు దేశాల మధ్య స్నేహ వారధి నిలిచిన డాక్టర్ కోట్నిస్ స్ఫూర్తిని నిలబెట్టుకోవాలనే భారత చైనా మైత్రి పిలుపునిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మిత్ర మిత్రమండలి అధ్యక్షులు కామ్రేడ్ జి.సత్యనారాయణ అధ్యక్షతన రెండు రాష్ట్రాల ప్రజాసంఘాల నాయకుల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 500 మంది ప్రతినిధులతో విశాఖపట్నం మాధవ ధారలో మాధవస్వామి కళ్యాణ మండపంలో జరిగింది. భారత చైనా మైత్రి చారిత్రక అవసరం అన్న పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు బివిఎం పట్నాయక్ ఆవిష్కరించారు. సోషలిస్ట్ ఆర్థిక విధానంలో ప్రజల జీవన ప్రమాణాలను మార్పు చేస్తూ ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థను ఎదుర్కొంటున్న చైనా విజయాలను ఆర్థికవేత్త డి పాపారావు విశ్లేషించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ రెడ్డి సంస్థ లక్ష్యాలను నేటి ప్రజల కర్తవ్యాలను వివరించారు. విప్లవ కవి జెట్టి జయరాం డాక్టర్ కోట్నీస్ఫూర్తిని పరిచయం చేస్తూ ఇరుదేశాల మధ్య మైత్రి ఆవశ్యకతను వివరించారు. ఏపీటీఎఫ్ నాయకులు ఏ సదాశివరావు, ఓపిడిఆర్ సంస్థ నాయకులు కే సుబ్బారెడ్డి, గ్రామీణ పేదల సంఘం నాయకులు బిబిఎన్ పట్నాయక్ ఎఫ్ఐటీయు నాయకులు కామ్రేడ్ సిహెచ్ఎస్ఎన్ మూర్తి, అనేక సంస్థల నుండి వచ్చిన నాయకులు ఈ సభలో మాట్లాడి ప్రజలకు చైనాతో మైత్రి ప్రాధాన్యత వివరించారు. చైనా పట్ల జరుగుతున్న దుష్ప్రచారాన్ని వ్యతిరేకిస్తూ మైత్రి వారధులు నిర్మించిన తెలంగాణ రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యులు తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.జతిన్ కుమార్ సవివరంగా తెలియజేశారు. స్థానిక నాయకులు కామ్రేడ్ ఏఎస్ నాయుడు సమన్వయంతో ఈ సభల విజయవంతంగా నిర్వహించినందుకు ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండల కేంద్రాల్లో టిడిపి కార్యాలయాల ఏర్పాటు

మాడుగుల నవంబర్ 20 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్టు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రం మాడుగులతో పాటు దేవరాపల్లి, చీడికాడ, కే.కోటపాడు కేంద్రాల్లో టిడిపి కార్యకర్తలకు, నాయకులు సమావేశం అయ్యేందుకు అనువుగా ఈ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఆయా మండలాల నుంచి నాయకులు, కార్యకర్తల నుంచి వచ్చిన సూచనలు, సలహాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. కార్యకర్తలు, నాయకుల మధ్య సమన్వయం, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు క్యాడర్ సమన్వయంగా కార్యక్ర మాల నిర్వహణకు ఈ కార్యాలయాలను తీర్చిదిద్దనున్నామని, చురుకుగా, తెలుగుదేశం పార్టీ కోసం శక్తివంచన లేకుండా కృషి చేసే నాయకులు, కార్యకర్తలను వీటి ఏర్పాటులో భాగస్వాముల ను చేయనున్నట్టు పైలా వెల్లడించారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వున్నదని, ప్రజలు తమ సమస్యలను మండల స్థాయిలో టిడిపి దృష్టికి తీసుకువచ్చేందుకు ఈ కార్యాలయాలు దోహదపడతాయని అన్నారు. తానూ ప్రణాళికాబద్ధంగా నిరంతరం నాయకులు, కార్యకర్తలకు కార్యాలయాల ద్వారా అందుబాటులో ఉండేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. రానున్న ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గంలో సమైక్యంగా టిడిపి జెండా ఎగురవేసేందుకు, చంద్రబాబును మరోమారు ముఖ్యమంత్రిగా చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, ఈ కృషిలో భాగాస్వాములయ్యే అందరిని కలుపుకుని వెళ్తామని పైలా ప్రసాదరావు వివరించారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల వన సమారాధన



మాడుగుల నవంబర్ 20 ప్రభాతవార్త

కార్తీక వన సమారాధన కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాడుగుల మండలంలో గల ఆర్యవైశ్యులు నిర్వహించుకున్న కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాడుగుల మండలం విజె పురం శివారు శ్రీ పట్టాలమ్మ వారి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. మాడుగుల చీడికాడ దేవరపల్లి మండలాలకు చెందిన సుమారు 800 మంది ఆర్యవైశ్య ప్రతినిధులు ఈ వన సమారాధన కార్యక్రమం పాల్గొని సహా పంక్తి భోజనం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటలు, పాటలు నృత్య ప్రదర్శనలతో అలకారించారు. ఈ సందర్భంగా సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర వాసవి క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలు ఐక్యత సమైక్యత వంటి వాటి గురించి పలువురు వివరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మహిళలకు దంపతులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే ప్రతి గంటలకు ఒక లక్కీ డిప్ నిర్వహించి విలువైన బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు, ఉప గవర్నర్ ఎస్.మధు, జిల్లా ప్రతినిధులు పుట్ట మల్లికార్జునరావు, కింతలి గాదిరాయి సంఘ అధ్యక్షుడు శ్రీనాథ్కి కన్నయ్య శెట్టి, జంపిన వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్రావు, చీడికాడ వాసవి క్లబ్ అధ్యక్షుడు బత్తుల కొండలరావు, మాడుగుల వాసవి క్లబ్ దగ్గర అధ్యక్షులు పి.బలరాం జె.లక్ష్మి, కేజీపురం క్లబ్ అధ్యక్షుడు ఎస్.శేఖర్ రావికాంత్ క్లబ్ అధ్యక్షురాలు దంగేటి స్వాతి కింతలి ఐక్యత క్లబ్ అధ్యక్షుడు పద్మనాభం, బత్తుల నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ అనప గడ్డి హరి కింతలి, గాదిరాయి సంఘ కార్యదర్శి ఎ.చిన్నయ్యాలు, ప్రతినిధులు మేడిశెట్టి అర్జున్ రావు ఎం.రమేష్ రావాల సతీష్ నాచు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## తాలూకా బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నక్కపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త



నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల (తాలూకా) బ్రాహ్మణ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం జరిగింది. పెనుగొల్లులో సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మూడేళ్ల కాలపరిమితికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా డివి రామారావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద ప్రణవ్ రామ్, ట్రెజరర్గా ఆచంట రామకృష్ణ, మహిళా సభ్యురాలుగా డా.వేదాల గాయత్రీదేవిలు, ఇరుకు వెంకటరత్నంలు ఎన్నికయ్యారు. ఇక సంఘ గౌరవాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ మూర్తి, శ్రీపాద సత్యదేవవర్మ, గొట్టుముక్కల వర ప్రసాద్, చిత్రపు వాసుదేవరావు, దేవులపల్లిరమణ, ఉపాధ్యక్షులుగా దేవుల పల్లి సుబ్రహ్మణ్య శాస్త్రి, కోటమర్తి భగవాన్, వెణుతురు పల్లి ధర్మారావు ప్రధాన కార్యదర్శులుగా ఇంద్రగంటి వెంకటరత్నం(బాబి), దాతారం మురళీకృష్ణ, ఎన్.రవి కుమార్, సహాయ కార్యర్శులుగా దేవుల పల్లి అనంత పద్మనాభ శర్మ, మూలపూరి నర్సింహ మూర్తి, పసరకొండ సత్యనారాయణ మూర్తి (పండు) రేజేటి శింగాచార్యులు కార్యవర్గ సభ్యులుగా వేమూరి రామారావు, బాదంపూడి బ్రహ్మ లింగస్వామి, విశ్వనాథ శర్మలు ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘ పటిష్టతకు తమవంతు కృషి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న సంఘ సంక్షేమ భవనాన్ని పూర్తి చేయడానికి దాతలు సహకారం అందించాల న్నారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు సంఘ సభ్యులు అభినందించారు. నక్కపల్లి ఎస్.రాయవరం మండలాల నుంచి వందలాది మంది బ్రాహ్మణ సంఘ సభ్యులు హాజరయ్యారు.

## ఆదివాసి ఉపాధ్యాయులు యుటిఎఫ్ నుంచి బయటకు రావాలి

### -ఎపి ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర

పాడేరు, నవంబర్20, ప్రభాతవార్త

ఉభయ తెలుగు రాష్ట్రాల షెడ్యూల్డ్ ఏరియాలో నివసిస్తున్న ఆదిమ తెగలు వారికీ వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెం.3 రద్దుకు కారణమైన ఐక్య ఉపధ్యాయ సంఘం (యూటీఎఫ్) లో సభ్యులుగా ఉన్న ఆదివాసి ఉపాధ్యాయులు ఆ సంఘం నుంచి బయటకు రావాలనీ ఎపి ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర సూచించారు. భారత జాతీయ, స్వాతంత్ర్య కాంక్షల సాధన కోసం హైదరాబాద్ పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గత రెండు రోజులుగా జరుగుచున్న భారత్ బచావో, మేధోమథన సదస్సుకు పాల్గొన్న రామారావు దొర వాట్సప్ ద్వారా పంపిన పత్రికప్రకటనలో ఆదివాసి ఉపాధ్యాయులకుపై సూచన చేశారు. జీవో నెం.3 ద్వారా ఉద్యోగాలు పొంది, ఆ జివో రద్దుకు కారణమైన సంఘానికి సభ్యులుగా ఉంటు చందాలు ఇస్తూ ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చడంలో అర్థం లేదని, ఆదివాసి ఉపాధ్యాయులు యూటీఎఫ్ సభ్యత్వానికి రాజీనామా చేసి బయకు రావాలనీ డిమాండ్ చేశారు. యూటీఎఫ్ ఈఅంశాన్ని సమర్థించుకోవాలని భావిస్తే ఉభయ తెలుగు రాష్ట్రాల ఆది నాయకత్వం జీవో నెం.3 రద్దుకు వ్యతిరేకిస్తూ ఆదివాసులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతుగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాయడంతో పాటు, రివ్యూ పిటిషన్కు ఇంప్లీడ్ కావాలని సూచించారు. మిగతా ఉపాధ్యాయ సంఘాలు సైతం ఇదే భాధ్యత తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఆయా సంఘాలు అదివాసి ప్రతినిధులతో జివో రద్దుకు వ్యతిరేకంగా మాట్లాడుతూ అధినాయకత్వం మాత్రం రద్దుకు సమర్థిస్తుంది. ఈ ద్వంద వైఖరి వలన ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసి ఉపాధ్యాయులు ఇప్పటికైనా పునరాలోచించాలని రామరావు దొర కొరారు.

## అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు

పాడేరు, నవంబర్20, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇల వేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆదివారం ఆలయం వద్ద బారలు తీరారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో గుడి వద్ద సందడిగా ఉంది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ప్రసాదాన్ని అందజేశారు. అలాగే శ్రీమోద కొండమ్మ అమ్మ వారిని దర్శించుకోవడానికి వచ్చిన అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన సిండికేట్ వెంకట రమణస్వామి, స్వాతి తదితరులు ఆలయానికి ఆర్థిక సహాయంగా విరాళాలు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర, కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకట రత్నం, కె.రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలే సమస్యలకు పరిష్కారం ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పిలుపు

### డిసెంబర్ 12న అన్ని ఐటీడీఏల ముట్టడి -22న విజయవాడ గిరిజన సంక్షేమ కార్యాలయం ముట్టడి -విద్యా సదస్సులో యుటిఎఫ్ పిలుపు

పాడేరు, నవంబర్ 20, ప్రభాతవార్త



పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గమని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి పిలుపునిచ్చారు. శనివారం పాడేరు కాఫీ హౌస్లో గిరిజన విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిర్వహించిన విద్యా సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడు రోజులు గిరిజన విద్యారంగ సమస్యల గుర్తించేందుకు జీపు జాత నిర్వహించడం ఒక కొత్త వరవడికి శ్రీకారమని అన్నారు. 50 గిరిజన ఆశ్రమ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయ, విద్యార్థి, పాఠశాలల సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదించామని చెప్పారు. తాము నిర్వహించిన జీపు జాత విజయవంతం అయ్యిందని, గిరిజన పాఠశాలల సమస్యలపై ప్రభుత్వంలో కదలిక వచ్చిందని 600 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని చెప్పారు. గిరిజన విద్యారంగంలో ఎంతో వెనుక వెనుకబాటు తనం ఉందని గిరిజన విద్యాభివృద్ధి కోసం ఇంకా పాఠశాలలు వసతి గృహాలు నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. హాస్టల్స్లో గిరిజన పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు నిలివేశారని. గిరిజన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కార్యరూపం దాల్చే వరకు ఏఎన్ఎంకు కమాటి పోస్టుల భర్తీకి పోరు సాగించాలని, ప్రభుత్వం ఉద్యమాలను అణిచివేస్తోందని బతిమాలితే ఏ సమస్య పరిష్కారం కాదని ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### తెగింపు పోరాటాలే శరణ్యం...

గిరిజన విద్యరంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులకు తెగింపు పోరాటాలే శరణ్యమని పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎవరు అధికారంలోకి వచ్చిన ఉపాధ్యాయులకు అనుకూలంగా పనిచేయలేకపోతున్నారని, అధికార పీఠం కోసం ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు హామీలిచ్చి అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఆదివాసీలకు నాడు నేడు దగా జరుగుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదని దుయ్యబట్టారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం జీవితాలను జీతాలను ఫణంగా పెట్టి ఉద్యమిస్తామని చెప్పారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో భాషా వాలంటీర్లను రెన్యువల్ చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవు చూపిన ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ అడ్డు పుల్ల వేస్తున్నారని ఐటీడీఏ ముట్టడించైనా రెన్యువల్ జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఏపి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయులు పిల్లలకు చదువు చెప్పలేరని అపవాదులు వేస్తున్నారని జీవో నెంబర్ త్రీని సాధించేందుకు పోరాడి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లలో సాధించిన అభివృద్ధి ఫలాలు గిరిజన ప్రాంతాల్లో లేవని అక్షరాస్యత 50% మించలేదని అన్నారు. డిసెంబర్ 12న ఐటిడిఎల్ ముట్టడి 22న విజయవాడ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ముట్టడికి ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని పిఈటి పండిట్ పోస్టులను ఆపరేట్ చేయాలని బోధనేతర సిబ్బందిని నియమించాలని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ఎంఈఓ డిప్యూటీ డీఈవో డైట్ లెక్చరర్గా పదోన్నతులు కల్పించాలని భాషా వాలంటీర్లను నియమించాలని ఉపాధ్యాయుల రాత్రి బస ఉత్తర్వుల్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని తీర్మానించారు. దీనికి అన్ని జిల్లాల నుంచి వచ్చిన యుటిఎఫ్ సభ్యులు ఆమోదం తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి వివిధ జిల్లాల నాయకులు తోట రమేష్ ఎస్ నాగమణి ఉత్తరాంధ్ర జిల్లాలు అల్లూరి జిల్లా యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## టి.ఎన్.ఎస్.ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట పోస్టర్ విడుదల



పాడేరు, నవంబర్20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయం నందు తెలుగు నాడు విద్యార్థి విభాగము, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో పోరుబాట కార్యక్రమం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంక్షేమ హాస్టల్ పోరుబాట 21 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్స్ సందర్శన జరుగుతుందని, సంక్షేమ, గురుకుల హాస్టల్లో పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని వసతి గృహాల్లో సిసి కెమెరాలు వాచ్మెన్, వాచ్ ఉమెన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మాజీ విద్యార్థి విభాగం నాయకులు పాంగి పాండు రంగస్వామి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎం.రాకేష్, పి.చందు, పీ.మురళి, వి.సన్నీ, ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

## 430కేజీలు గంజాయి స్వాధీనం

పాడేరు, నవంబర్ 20 ప్రభాతవార్త

చాకిరేవు గ్రామం పెదబయలు మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో సిఐ సంతోష్ తన సిబ్బందితో దాడులను నిర్వహించి పాంగి కర్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 430 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## రక్తదానం చేసిన 51 మంది యువకులు

పద్మనాభం, నవంబర్ 20, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో ఇండియన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో 51 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ రక్తదానం వల్ల తలసీమియాతో బాధపడుతున్న చిన్నారులకు ప్రాణదానం చేసినట్లు అవుతారని మెగా శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు తెలియపరచడంతో ఈ మెగా శిబిరానికి చుట్టు పక్కల గ్రామాలు యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్లడ్ బ్రదర్స్ ప్రతినిధి ఎం.వినయ్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం సర్పంచ్ టీ పాప వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ యువకులు వాలంటీర్లు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## భీమిలి బీచ్లో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం



భీమునిపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త

భీమిలి బీచ్లో శుక్రవారం గల్లంతైన ఇద్దరు విద్యార్థులులో ఒకరి మృతదేహం లభ్యమయినట్లు పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక సంగివలస అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న 7గురు విద్యార్థులు కళాశాలకు ఆలస్యంగా రావడంతో లోపలికి పంపించలేదు. దాంతో విద్యార్థులు సరదాగా బీచ్కు వెళ్ళి సరదాగా గడిపారు. నలుగురు మాత్రం సముద్రంలో స్నానానికి దిగారు. కానీ అంతలోనే సూర్యవంశీ(19) లోతుగా ఉన్న ప్రదేశంలో మునిగిపోతుండగా చూసిన సాయి(20) రక్షించడానికి వెళ్లి సాయి కూడా గల్లంతయ్యాడు. ఇది చూసిన తోటి స్నేహితులు కేకలు వేయడంతో అక్కడ ఉన్న మత్స్యకారులు రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న సి.ఐ లక్ష్మణమూర్తి పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. హెలికాప్టర్తో వెతికించినా, గజ ఈతగాళ్ళతో, బోట్స్తో వెతికించినా ప్రయోజనం లేకుండా పోయింది. కాగా ఆదివారం ఎగువపేట పోలమాంబ ఆలయం సమీపంలో ఉన్న బీచ్ ఒడ్డున లభించింది. సూర్య కోసం ఇంకా ప్రయత్నం చేస్తున్నారు. సాయి మృతదేహం చూడగానే తల్లిదండ్రుల రోధనతో ఆప్రాంతమంతా దు:ఖంలో మునిగిపోయింది. భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తెంశెట్టి మహేష్ సాయి తల్లిదండ్రులను పరామర్శించారు. సాయి మృతదేహంను పంచనామా నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు





**సంతబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండల కేంద్రం, నౌపడ శాఖా గ్రంథాలయాల్లో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంతబొమ్మాళి గ్రంథాలయంలో జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావులు వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి రామకృష్ణ, సర్పంచ్ ప్రతినిధి కళింగ పట్నం అప్పారావు, ఎంపిటిసి ప్రతినిధులు వేణు,సోమేశ్వరరావు, వైస్ సర్పంచ్ అట్టాడ రమణ, మోడీ భాస్కరరావు, హెచ్ఎంలు ఎ.రామారావు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. నౌపడ గ్రంథాలయంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి లోపింటి రాములు, మాజీ సర్పంచ్ పీరుపల్లి రాజా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి బి.రూపావతి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**ఇచ్ఛాపురం, నవంబర్ 20 ప్రభాతవార్త :**

స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు నిర్వహించిన 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిసాయి. లైబ్రేరియన్ పూర్ణచంద్రబెహరా ఆధ్వర్యంలో ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా కవిటి జూనియర్ కళాశాల లెక్చరర్ నర్సింహ కుమార్ దాస్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవరావు, గణపతిరావు, లత, లక్ష్మి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన పాఠశాలలు



**వీరఘట్టం, నవంబర్ 20 ప్రభాతవార్త :**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన చెకుముకి సైన్స్ పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి గౌరునాయుడు, సార్తి మహేశ్వరరావులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం రూరల్‌లో ఎన్.ములగ హైస్కూల్, అర్బన్‌లో కొత్తవలస, కెపిఎం హైస్కూల్‌లు జిల్లాస్థాయికి ఎంపికయ్యావన్నారు. సాలూరు మండలంలో జిహెచ్ఎస్, లయన్స్ క్లబ్ హైస్కూల్, బలిజిపేటలో నారాన్నాయుడువలస హైస్కూల్, పాచిపెంటలో పి.కోనవలస హైస్కూల్, కొమరాడలో దళాయిపేట హైస్కూల్, గురుగుబెల్లిలో నాగూరు హైస్కూల్, మక్కువలో హైస్కూల్, జియ్యమ్మవలసలో బిజెపురం హైస్కూల్, కురుపాంలో మొండెంఖళ్ల టిడబ్ల్యుఎ హైస్కూల్, సీతానగరంలో హైస్కూల్, వీరఘట్టం మండలంలో తలవరం మౌంట్ పోర్ట్ హైస్కూల్, పాలకొండలో బాసూరు, తమ్మినాయుడు హైస్కూల్, సీతంపేటలో జిటిడబ్ల్యుఎ హైస్కూల్, భామిని మండలంలో పెద్దదిమిలి హైస్కూల్ జిల్లాస్థాయికి ఎంపికయ్యాయన్నారు. వీరికి డిసెంబర్ 10, 11 తేదీలల్లో జిల్లా కేంద్రంలో పోటీలు జరుగుతాయని వారు తెలిపారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**పాతపట్నం, నవంబర్ 20 ప్రభాతవార్త :**

పాతపట్నం శాఖ గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైస్ ఎంపిపి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, మానసిక నిపుణులు డాక్టర్ జి.రాజేశ్వరరావులు మాట్లాడుతూ మహానుభావుల జీవిత చరిత్రలు ఆదర్శంగా తీసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ధనుంజయరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కొండల చత్రపతి మరియు స్థానిక సర్పంచ్ ప్రతినిధి ఎస్.జోగారావులు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఎంతో విలువైన పుస్తక బాండాగారం ఉంటుందని, వాటి ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. అనంతరం వారం రోజుల పాటు జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. శాఖా గ్రంథాలయాధికారి కాళ్ల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దింటి తిరుపతిరావు, టంకాల సుధాకర్, తాడేల రాంబాబు, ప్రదీప్, యువసేన సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, పాతపట్నం హైస్కూల్ మరియు గాయత్రి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కుమారికి సిక్కోలు ఉద్దానం సేవా సమితి

## రూ.10వేలు ఆర్థికసాయం



**మెళియాపుట్టి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

మెళియాపుట్టి మండలం చీడిపాలెం గ్రామానికి చెందిన సవర కుమారి (30) ఈమెకి ఒకపాప బాబు. భర్త చనిపోయి ఐదు సంవత్సరాలు అవుతుంది. ఇద్దరు పిల్లల్ని కూలిపని చేస్తూ పోషించుకుని వస్తుంది. రోజు కూలి పనికి వెళితే గాని పూట గడవదు. పొలం పనికి వెళ్తుండగా పాము కాటు వేసింది. బలగ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటుంది. నిరుపేద కుటుంబం, ఎటువంటి స్థోమత లేదు. ఇద్దరు పిల్లలతో పూట గడవడం కష్టంగా ఉంది. ఇద్దరు చిన్న పిల్లలతో ఇబ్బంది పడుతున్నారు. ఎవరైనా దాతలు కోసం ఎదురు చూస్తున్నారు. సిక్కోలు ఉద్దానం సేవాసమితి కోసం తెలుసుకుని సంప్రదించారు. వెంటనే స్పందించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు ఉదయ్‌కుమార్, శరత్‌కుమార్‌రెడ్డి, తిరుపతి, వసంత్, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**గార, నవంబర్ 20 ప్రభాతవార్త :**

గార శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులుగా జరుగుతున వారోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. ఈ వారం రోజులుగా చేపట్టిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎన్.రామకృష్ణ, సూరిబాబు పాల్గొన్నారు.

## పంచదామ క్షేత్రంలో లక్ష దీపోత్సవం



**కోటబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలోని పంచదామ క్షేత్రంలో కార్తీక మాసం 4వ సోమవారం పురస్కరించుకుని కార్తీక లక్ష దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు క్షేత్ర ప్రతినిధి ఉప్పాడ కనకరాజు తెలిపారు. అలాగే పరమపూజ్య శ్రీసమతానంద స్వామిజీ శ్రవణ చైతానంద చిన్నస్వామిజీ, సాధు పరిణ్యం, తాతా సందీప్‌ల ప్రవచనాలు ఉంటాయని తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అగ్నిప్రమాదంలో తొమ్మిది ఇళ్లు దగ్ధం



**మెళియాపుట్టి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

మెళియాపుట్టి మండలం వెంకటాపురం పంచాయతీ పరిధిలో గల ఎగువ బందపల్లి గ్రామంలో శనివారం రాత్రి 11.30 గంటలకు జరిగిన అగ్ని ప్రమాదంలో 42 ఇళ్లకు గాను 9 ఇళ్లు పూర్తిగా అగ్నిప్రమాదానికి గురయ్యాయి. మండల జెడ్పీటిసి గూడ ఎండయ్య, ఎంపిటిసి సరోజిని, పంచాయతీ సర్పంచ్ బెజ్జి జయమ్మ, ప్రభుత్వ అధికారులు విఆర్ఓ గ్రామానికి వెళ్లి వాలంటీర్లు, కార్యకర్తలు, వార్డు మెంబర్లుతో కలిసి బాధితులను పరామర్శించారు.

## సీఎం జగన్ పర్యటన విజయవంతం చేయాలి



**సారవకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :**

ఈనెల 23వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన నరసన్నపేటలో సిఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఆదివారం పంచాయతీ కార్యదర్శులకు విఆర్వోలకు, ఎన్ఆర్ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్లకు, పలువురు మండల స్థాయి అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ప్రతి గ్రామం నుంచి రైతులకు డ్వాక్రా మహిళలకు ప్రజలకు సిఎం పర్యటనకు తరలించాలని ఆయన పిలుపునిచ్చారు. సారవకోట మండలం నుంచి అధికంగా జన సమీకరణ జరిగేటట్లు ప్రతి ఒక్కరు బాధ్యతలు వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వేశ్వరరావు, ఎపిఎం గోవిందరాజు, ఎపిఓ సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు శాశ్వత భవనం



**జలుమూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :**

మండలంలోని కొండ కామేశ్వరిపేట (యలమంచిలి) ఎండల కామేశ్వరస్వామి ఆలయం సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం వారు ఆదివారం అధ్యక్షులు నిక్కు హరిసత్యన్నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం సకాలంలో డిఎలు పెండింగు డిఎ అందజేయాలని తెలిపారు. ఉపాధ్యక్షుడు వాన కనకయ్య ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపి విశ్రాంతి ఉద్యోగుల సంఘంకు 2004 జూలై 15లో (బుడితి శాఖ) స్థాపించినట్లు అధ్యక్షులు హరిసత్యన్నారాయణ తెలిపారు. విశ్రాంతి ఉద్యోగులు యొక్క సమస్యలను తక్షణమే నెరవేర్చే దిశగా జనరల్ సెక్రటరీ చంద్రశేఖరరావు తెలిపారు. ముఖ్యంగా విశ్రాంతి ఉద్యోగులకు సమావేశంలు నిర్వహించడానికి తక్షణ శాశ్వత భవనం చేకూర్చుకోవాలని విశ్రాంతి ఉద్యోగులు తెలిపారు. కార్తీకం 4వ ఆదివారం కావున సుమారు 350 మందికి వనభోజన మహోత్సవం కార్యక్రమంను విశ్రాంతి ఉద్యోగులకు, అయ్యప్ప స్వామి భక్తులకు ఆలయ సన్నిధిలో ఉపాధ్యక్షులు వాన కనకయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ చల్లపల్లి సింహాచలం, వ్యవస్థాపకులు ఆనం అప్పలస్వామి, కాంతారావు, మొయ్య లక్ష్మణరావు, వెలమల మనోహరరావు, లింగరాజు, ఎల్.నందేశ్వరరావు, బిఎంఎస్ పట్నాయక్, వెలమల రామారావు, గాలి మోహనరావు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో వైద్యశిబిరం



**పాలకొండ, నవంబర్ 20 ప్రభాతవార్త :**

పాలకొండ పట్టణంలోని శ్రీశయన వీధిలో సత్యసాయి ట్రస్టు ఆద్వర్యంల వైద్యశిబిరం నిర్వహించారు. ఆదివారం సత్యసాయి జన్మదినం పురస్కరించుకుని జరిగిన ఈ మెగా వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర రవీంద్రకుమార్, సింధూరా ఆసుపత్రి ప్రసూతి వైద్యనిపుణులు డాక్టర్ మాలతి డాక్టర పావని, డాక్టర్ సత్యేంద్రవర్మలు రోగులకు వైద్యపరీక్షలు అందించారు. అనం తరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరానికి పలువురు వృద్ధులు పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో బూర్జ ఎంపిపి దీపమ్మ, రాజేశ్వరి, జ్యోతి సత్య సాయి శివం మందిరం కన్వనర ఉత్తరావల్లి భాస్కరరావు సాహుకారి శంకరరావు, కనకం వెంకటరమణ, విజయ్‌కుమార్, కిల్లారి రవి తదితరులు సేవలందించారు.

## జనసంద్రంగా భావనపాడు.. తీరంలో పోటెత్తిన పర్యాటకులు



**సంతబొమ్మాళి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

భావనపాడు శివసాగర్ బీచ్‌లో ఆదివారం జనసంద్రంతో సందడిగా నెలకొంది. కార్తీకమాసం ముగింపు కావడంతో పిక్నిక్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ప్రతిఏటా ఈ తీరప్రాంతాల్లో ఒరిస్సాతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో పిక్నిక్ హంగామాగా సంతరించుకుంటుంది. ఈ తీర ప్రాంతాల్లోనే ఒక పక్క విశాలమైన సముద్రతీరం మరోవైపు ప్రకృతి పులకరించే విధంగా కొబ్బరిచెట్లు, జీడిచెట్లు కలిగి వుండడంతో చూపరులకు కనువిందు చేసే విధంగా ఇక్కడ వాతావరణం నెలకొంది. సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సున్నితమైన సముద్రతీరం ఉండడంతో వేలాది మంది ప్రజలు ఈ ప్రాంతాలకు కుటుంబాలతో సహా వచ్చి సముద్రానికి ఆనుకుని ఉన్న తోటల్లో వంటవార్పులు చేసుకుని కుటుంబం సమేతంగా వనభోజనం చేశారు. ప్రతిఏటా వేలాది మంది పిక్నిక్‌ల సందర్భంగా సందర్శకులు సముద్ర ఒడ్డున స్నానాలు చేసేటప్పుడు పోలీసుశాఖ పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. అలాగేకార్తీక మాసం కావడంతో పిల్లలు, పెద్దలు, స్నేహితులు బంధువులతో ఆ ప్రదేశం అంతా జనసంద్రంతో నిండిపోయింది. యువకులు కేరింతలు కొడుతూ అలలతో పోటీపడ్డారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భావనపాడు మెరైన్ సిఐ దేవుళ్లు, సిబ్బంది, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి ఎస్సైలు మధుసూదనరావు, మహమ్మద్ ఆలీ ఆధ్వర్యంలో రక్షణ చర్యలు ఏర్పాటు చేశారు. సముద్రతీర ప్రాంతం ఆదివారం పిక్నిక్‌లతో సందడి గా మారిందని సందర్శకులు, స్థానికులు, ప్రజలు పేర్కొంటున్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 21 నవంబర్ 2022

### అభివృద్ధి చూసి ఓర్వలేక

## సీఎంపై చంద్రబాబు అవాక్కులు, చవాక్కులు



**కొత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రానున్న 2024 ఎన్నికల్లో ఓటమి భయంతోనే తెలుగుదేశం అధినేత చంద్రబాబు సిఎం జగన్మోహన్‌రెడ్డిపై అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్నారని కొత్తూరు వైకాపా నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం కొత్తూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు గ్రామాల్లోని ప్రతి గడపకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి చంద్రబాబు వెన్నులో వణుకు పుడుతుందన్నారు. రానున్న ఎన్నికల సమంలో ప్రజలకు ఏమి చెప్పాలో ఏమి చేయాలో తెలియక చంద్రబాబునాయుడు తెలుగుదేశం నేతలు తలలు పట్టుకుంటూ సిఎం జగనన్నపై వైకాపా నేతలపై అవాక్కులు, చవాక్కులు మాట్లాడడం సరైన విధానం కాదని అన్నారు. వైకాపా నేతలకు తిట్టడానికి పట్టాభి నుంచి పవన్‌కళ్యాణ్‌లను పురమాయించడం సిగ్గుచేటన్నారు. అలాగే మూడు రాజధానుల నిర్ణయానికి ఇప్పటికీ వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉత్తరాంధ్ర వాసులు అభిమతం కూడా అదేనని ఈ సందర్భంగా తెలియజేశారు. మూడు రాజధానుల అంశంపై చంద్రబాబు కాదంటే 2024 ఎన్నికల్లో గెలుపు సంగతి పక్కన పెడితే ఉత్తరాంధ్రలో ఎన్నికల సమయంలో కనీసం ప్రచారానికి కూడా నోచుకునే పరిస్థితులుండవన్న సంగతిని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో 175 స్థానాలను జగన్మోహన్ రెడ్డి కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. తెదేపా అధ్యక్షుడు నేతలు ప్రజలను మభ్య పెట్టేందుకు రకరకాల పేర్లతో కార్యక్రమాలు చేపట్టడం వృధా ప్రయాసే తప్పా ఒరిగేది ఏమి ఉండదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావుస్వామి, వైకాపా నేతలు లోతుగెడ్డ తిరుపతిరావు, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ, పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు,పంకజ్‌దాస్ పాల్గొన్నారు.

## కూన రవికుమార్‌కు బహిరంగ సవాల్!

### - వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, నవంబర్ 20 ప్రభాతవార్త :**

పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని పరుష పదజాలంతో విమర్శిస్తున్న టీడీపీ శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ తాను అధికారంలో ఉన్నప్పుడు పాల్పడిన భూకబ్జాలు, ఇసుక దందాలు సాక్ష్యాధారాలతో ప్రజల ముందు పెట్టి ప్రజల్లో కూన రవికుమార్‌ను దోషిగా నిలబెడతామని, అందుకు సోమవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ఆమదాలవలసలో గల స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సాక్ష్యాధారాలతో ఉంటామని, కూన రవికుమార్‌కు దమ్ముంటే బహిరంగ చర్చకు వచ్చి సచ్ఛీలుడుగా నిరూపించుకోవాలని చింతాడ రవికుమార్ సవాల్ విసిరారు. స్థానిక జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ ఇక కూన రవికుమార్‌పై విమర్శలు, ప్రతివిమర్శలు లేకుండా ఆయన చేసిన భూదందాలు, ఇసుక దందాలు సాక్ష్యాధారాలతో ప్రజలు, విలేకరుల సమక్షంలో నిరూపిస్తానని, నిరూపించలేని పక్షంలో ఇంకెప్పుడూ కూన రవికుమార్ పేరును ఎటువంటి పరిస్థితుల్లో కూడా ప్రస్థావించనని, కూన రవికుమార్ వచ్చి తాను సచ్ఛీలుడుగా నిరూపించుకోవాలని, అలాగేగతంలో నాపై చేసిన ఆరోపణలను దమ్ముంటే సాక్ష్యాధారాలతో నిరూపించాలని,రేపు కూన రవికుమార్ హాజరు కాని పక్షంలో తాను భూకబ్జాదారుడు, ఇసుక బకాసురుడని ఒప్పుకున్నట్లేనని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ సమావేశంలో ముద్దాడ ఈశ్వరరావు, కెప్టెన్ పైడి రామారావు, అన్నెపు కృష్ణ, పైడి వైకుంఠరావు, పుచ్చ రాజారావు, రామ్మోహన్, రాఘవేంద్ర, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండవకురిటిలో వాలీబాల్ పోటీలు



**సంతకవిటి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

మండవకురిటిలో గల ఫిలిడెల్ఫియా ప్రేయర్ హాల్, క్రిస్మస్ సందర్భంగా మండవకురిటి, ఆ గ్రామ చుట్టుప్రక్కల గ్రామాల వారి మధ్య క్రీడాస్ఫూర్తిని నింపుటకు వాలీబాల్ టోర్న మెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను గ్రామసర్పంచ్ బత్తుల జ్యోతీశ్వరరావు, గ్రామ పెద్దలు, ఫిలిడెల్ఫియా ప్రేయర్ హాల్ బ్రదర్ బిఎల్.రావు (అగస్టిన్) ప్రారంభించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 12 టీంలు పాల్గొన్నాయి. మామిడిపల్లి, పుల్లిట, మోదుగులపేట, సిరిపురం, పోతురాజుపేట, అన్నంరాజుపేట, టీడీవలస, మండవకురిటి, బొద్దురు, మిర్తివలస టీంలు పాల్గొన్నాయి. గెలుపొందిన టీంలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. క్రీడాకారులకు ఆహార సదుపాయం కలుగజేశారు. దిఫరీలుగా ఎం.గోవిందనాయుడు, పీడీ మండవకురిటి, విల్సన్‌వేణు, అసిరయ్య, తదితరులు వ్యవహరించారు.

## కొత్తూరులో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**కొత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :**

నవంబర్ 14 నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా దేశంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటూ ప్రతి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్న సంగతి తెల్సిందే. ఈ మేరకు స్థానిక శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ టి.ఇందిర ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా జరిగాయి. వారం రోజుల పాటు జరిగిన వారోత్సవాల్లో విజ్ఞానభారతి, మహర్షి విద్యాలయ విద్యార్థులతో పలు పోటీలు, ఆటలు నిర్వహించారు. ప్రధానంగా వక్తృత్వం, చిత్రలేఖనం, వ్యాసరచన, ముగ్గులు తదితర పోటీలు నిర్వహించారు. ఇదిలా ఉండగా వారోత్సవాల్లో చివరి రోజు ఆదివారం నాడు స్థానిక సర్పంచ్ పడాల కృష్ణవేణి చేతుల మీదుగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి విజ్ఞాన భారతి ప్రిన్సిపాల్ కలమట శ్రీరాములు, లైబ్రేరియన్ టి.ఇందిర పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



టాలీవుడ్ యంగ్ హీరో నాగశౌర్య, అనూష శెట్టిల వివాహ వేడుక ఆదివారం బెంగళూరులో వైభవోపేతంగా జరిగింది.. జడబ్ల్యూ మారియోట్‌లో కుటుంబ సభ్యులు , ప్రముఖుల సమక్షంలో హ్యాపీ మూమెంట్స్ మధ్య సాంప్రదాయ బద్ధంగా ఈ వివాహ తంతు జరిగింది. ఈ పెళ్లికి సంబంధించి విజువల్స్ బయటకు రాగా అభిమానులు, ప్రముఖులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## కల్యాణ వైభోగమే: ఘనంగా నాగశౌర్య, అనూష శెట్టి వివాహ వేడుక



## సాయిధన్సిక బర్త్‌డే స్పెషల్ .. 'దక్షిణ' మోషన్ పోస్టర్



కబాలి ఫేమ్ సాయిధన్సిక ప్రధాన పాత్రలో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ దక్షిణ... చార్మీ కౌర్ ప్రధానపాత్రలో విజయవంతమైన మహిళా ప్రాధాన్య చిత్రాలు మంత్ర, మంగళ తీసిన ఓషో తులసీ రామ్ ఈచిత్రా నికి దర్శకుడు.. ఈ చిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకాలపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. ఆదివారం సాయిధన్సిక పుట్టిన రోజు సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు.. చిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడుతూ, సాయిధన్సిక, ఓషో తులసీరామ్ కలయిలో సినిమా చేయటం ఆనందంగా ఉందన్నారు. మా హీరోయిన్ సాయి ధన్సిక గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు. ఆవిడ పేరు చెబితే కబాలి గుర్తుకొస్తుందన్నారు. ఈ సినిమా తర్వాత ఆమెను దక్షిణ ఫేమ్ ధన్సిక అని అంటారన్నారు.. అవిడ రోల్ అంత పవర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. ఈసినిమాకు కథ ఎంత హైలెట్ అవుతుందోసాయిధన్సిక పెర్ఫామెన్స్ అంత హైలెట్‌గా ఉంటుందన్నారు. ఆవిడది ఈచిత్రంలో హై ఓల్టేజ్ పెర్ఫామెన్స్ ఉంటుందన్నారు. ఇందులో బెంగాలీ హీరో రిషప్ బసు విలన్ రోల్ చేస్తన్నారని అన్నారు. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ అన్నారు. తెలుగు, తమిళ భాషల్లో చేస్తున్నామన్నారు. అల్‌రెడీ 75శాతం సినిమా షూటింగ్ పూర్తయిందన్నారు. గోవా, హైదరాబాద్‌లో షూటింగ్ చేశామని తెలిపారు. డిసెంబర్ లో విశాఖలో జరిపే షెడ్యూల్‌తో షూటింగ్ కంప్లీట్ అవుతుందన్నారు. తెలుగులో మంత్ర మంగళ ఫిమేల్ ఓరియెంటెడ్ థ్రిల్లర్స్ ట్రెండ్ సెట్ చేశాయన్నారు. ఆ సినిమాల తరహాలో దక్షిణ ఉంటుందన్నారు.

## 'మన్నించవా' ప్రీరిలీజ్ వేడుక



రామరాజ్యం మూవీ మేకర్స్, అనంలక్ష్మి ప్రొడక్షన్స్ సంయుక్తంగా అనేగౌని రమేష్ గౌడ్ దర్శకత్వంలో మంజుల చవన్ నిర్మించిన చిత్రం 'మన్నించవా'.. మల్హోత్రా ఎస్.శివమ్, శంకర్, అనుశ్రీ హీరోహీరోయిన్లుగా నటంచిన చిత్రం నవంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.. ఈసందర్భంగా యూనిట్ హైదరా బాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు.. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాతలు దామోదర రపసాద్, ప్రసన్నకుమార్ బిగ్ సీడిని ఆవిష్కరించారు. యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మోహన్ గౌడ్, హీరో శివ బాలాజీ, డైరెక్టర్ బాబ్జీ, నటుడు ఖయ్యూమ్, జబర్దస్త్ అప్పారావు, మాణిక్‌తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమా ట్రైలర్ సాంగ్స్ చాలా బాగున్నాయన్నారు. జనగాం గ్రామానికి చెందిన మంజులగారితో కలిసి రమేష్‌గౌడ్ గారు ఈసినిమాను నిర్మించారని తెలిపారు. ఇండస్ట్రీకి ఇది చాలా శుభపరిణామంగా భావిస్తున్నానని అన్నారు. దర్శకుడురమష్ గైడ్ ఈ సినిమాను చాలా బాగా తెరకెక్కించారని అన్నారు.. అందరికీ ఈసినిమా మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ చిన్నచిన్న సినిమాలు మంచి విజయం సాధిస్తేనే ఇండస్ట్రీ కళకళ లాడుతుందన్నారు. ఈసినిమాతో నిర్మాతగా మారుతున్న మంజులగారికి అభినందనలు అని అన్నారు. చిత్ర నిర్మాత మంజుల చవన్ మాట్లాడుతూ, మా టీంను అభినందించటానికి వచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు అన్నారు. అన్నీ తానై చూసుకుంటూ దర్శకుడు రమేష్ గౌడ్ గారు అద్భుతంగా ఈసినిమాను తెరకెక్కించారని అన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయని, నవంబర్ 25న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అనేగౌని రమష్ గౌడ్ మాట్లాడుతూ, మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు.

## ఓటిటిలోకి అనిల్ రావిపూడి




ఆహ్లాదకరమైన హాస్యాన్ని సంపూర్ణంగా అందించటానికి ముందుకొస్తుంది ఆహా.. లైట్ హార్టెడ్ ఫ్యామిలీ కామెడీ షో కామెడీ స్టార్ ఎక్స్ఛేంజ్‌ను డిసెంబర్ 2 నుంచి ప్రసారం కానుంది.. పాపులర్ కమెడి యన్లు ఈ షోలో చేయబో తున్నారు. ప్రముఖ డైరక్టర్ అనిల్ రావిపూడి ఈ షో ద్వారా ఓటిటి లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. కామెడీ స్టాక్ ఎక్స్ఛేంజ్ షోకు ఆయన చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.. అనిల్ రావిపూడి చైర్మన్ గా వ్యవహ రిస్తున్న ఈ షోను సుడిగాలి సుధీర్, దీపిక పిళ్లై హోస్ట్ చేస్తారు. ఈ షోలో సెలబ్రిటీ కమెడియన్లు వేణు, ముక్కు అవినాష్, ఎక్స్‌ప్రెస్ హరి, భాస్కర్, జ్ఞానేశ్వర్ స్టాక్స్‌గా ఉంటారు. ప్రేక్షకులకు చక్కటి నవ్వులతో గిలిగింతలు పెట్టటానికి వారందరూ సిద్ధమవుతున్నారు.. ఈ షోలో మూడు రౌండ్స్ ఉంటాయి.. స్టాక్ (కమెడియన్)కి లైవ్ ఆడియెన్స్ ఓట్లు వేస్తారు.. అక్కడ ఎక్కువ ఓట్లు గెలుచుకున్నవారు చైర్మన్ మనసు గెలుచుకుని టాప్ స్టాక్‌గా పేరు తెచ్చుకుంటారు.. 10 ఎపి సోడ్లుగా సాగుతుంది.. ఈ షో నిర్విరామంగా ప్రతి వీకెండ్‌లో వినోదాన్ని పంచుతుందని మేకర్స్ తెలిపారు. ఈసందర్భంగా అనిల్ రావిపూడ మాట్లాడుతూ, హాస్యంలోని కోణాలను ఆవిష్కరించ టానికి ఇంత గొప్ప ఫ్లాట్‌ఫార్మ్ దొరికినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు ఈ షోను తనకు ఇచ్చినందుకు ఆహాకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఆడియెన్స్‌కు ఇపుడు నేను సరికొత్తగా పరిచయం కాబోతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.




మెగాస్టార్ చిరంజీవి మెగా మాస్ కమర్షియల్ ఎం టర్‌టైనర్ 'వాల్తేరు వీరయ్య'..బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రం ఫస్ట్ సింగిల్ బాస్‌పార్టీ సాంగ్ నవంబర్ 23న సాయంత్రం 4.05 గంటలకు విడుదల కానుంది., ఊర మాస్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు.. చిరంజీవి గళ్లలుంగీలో కన్పించింది చాలా కాలం అయ్యింది.. ఈచిత్రంలోముఖ్యంగా ఈ పార్టీ నంబర్‌లో మెగాస్టార్ వింటేజ్, మాస్ అవతార్‌ను చూడటాఇకి అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.. పోస్టర్‌లో చిరంజీవి గెటప్, హావభావాలు మెగాస్టార్ ముఠా మేస్త్రీ, మరికొన్ని మాస్ డ్యాన్స్‌ల జ్ఞాపకాలను గుర్తుకు తెస్తోంది.. కలర్‌ఫుల్ చొక్కా లుంగీ ధరించి ,..మెడలో బంగారం గొలుసులు, చెవిపోగు, చేతి గడియారం, బ్లాక్ బూట్స్,, ఇలా మాస్ ఆడియెన్స్‌లో ఫ్యాన్స్‌నిఫిదా చేశారు మెగాస్టార్.. ఈ పాటలో చిరంజీవి సరసన ఉర్వశి రౌతేలా సందడి చేయనుంది.. మాస్ డ్యాన్స్ నంబర్‌లను స్కోర్ చేయటంలో నిపుణుడైన రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ మరో ఫుట్ ట్యాపింగ్ ట్రాక్‌ను కంపోజ్‌చేశారు. పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనున్నారు. ఇద్దరు స్టార్స్‌ను కలిసి తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఇటీవల విడుదలైన వాల్తేరు వీరయ్య టైటిల్ టీజర్ కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ వింటేజ్ అవతార్ ఫ్యాన్స్‌ను మెస్మరైజ్ చేసింది.. చిరంజీవి బాడీ లాంగ్వేజ్, వాకింగ్ స్టైల్, గెటప్, మ్యానరిజమ్స్ మాస్ పూనకాలు తెప్పించింది. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ కథానాయికగా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిచంగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

## 'రామన్న యూత్' కాన్సెప్ట్ ట్రైలర్

జార్జ్‌రెడ్డి చిత్రంతో నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నవీన్ బేతిగంటి.. ఆయన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా ం రామన్న యూత్.. ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ పతాకంపై రజనీ నిర్మిస్తున్నారు.. ఈసినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.. త్వరలోనే విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న



రామన్న యూత్ కాన్సెప్ట్ ట్రైలర్‌న ఆదివారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు శేఖర్ కమ్ముల విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రామన్న యూత్ ట్రైలర్ బాగుందన్నారు.. నాయకుడి వెంట తిరిగి తమకో లైఫ్ ఉంటుందనే వారికి తాము నిర్లక్ష్యం చేయబడితే ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు. అనేది చిత్ర కథాంశంగా తెలుస్తోందన్నారు. నాయకుల కోసం జెండాలు ఎత్తిన వారు ఏమవుతారు.. అనేది మంచి పాయింట్ అన్నారు. ఇక్కడే నవీన్ సక్సెస్ అయ్యాడని అన్నారు. ఇది మనం చూసిన ఊరి కథ అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతోయంగ్ టాలెంట్ ఇండస్ట్రీలోకి రావలాని, అపుడే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. నేనూ ఇలా చిన్న చిన్న చిత్రాలతో ప్రయాణం ప్రారంభించినట్టు తెలిపారు. మంచి సినిమా చేసినందుకు టీమ్ అంతా కష్టపడినట్టు తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో నటుడు తాగుబోతు రమేష్, దర్శకుడు, హీరో నవీన్, నటుడు శ్రీకాంత్ అయ్యంగార్, నటుడు అనిల్ గేల తదితరులు మాట్లాడారు.

## విక్కీ కౌశల్ 'గోవింద నామ్ మేరా'



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ కొత్త చిత్రం 'గోవింద నామ్ మేరా' .డిసెంబర్ 16న డైరెక్టుగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కానుంది.. తాజాగా ఆదివారం ఈ చిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశ్శారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.. తన వేధించే భార్య గౌరి తో కలిసి జీవిచంటం ఇష్టం లేని గోవింద ఆమెను విడాకులు అడుగుతాడు.. కానీ గౌరి భరణంగా 2 కోట్లు డిమాండ్ చేస్తుంది.. అపుడు అతను తన స్నేహితురాలు సుకుని కలుస్తాడు.. ఆమెతో గోవిందా జీవితాన్ని పంచుకోవాలనుకుంటాడు.. గోవింద రైఫిల్‌తో తన భార్య దగ్గరకి వచ్చాడు. ఆపై మనకు తుపాకీ శబ్దం విన్పిస్తుంది.. ట్రైలర్‌లో మృత దేహాన్ని చూపించనప్పటికీ , హత్య కేసులో గోవింద, అతని స్నేహితురాలు ప్రధాన నిందితులుగా మారారు. అయితే గోవింద ఎవరిని చం పాడు..? భార్యను చంపాడా? అలా అయితే, మృత దేహం ఎక్కడ ఉంది? అనే ప్రశ్నలను ట్రైలర్ ప్రేక్షకులకు మిగిల్చింది. కామెడీ, రొమాంటిక్ సన్నివేశాలు సినిమా సరైన కమర్షియల్ ఎంటర్‌టైనర్ అని సూచిస్తున్నారు. కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్స్‌నిర్మించిన ఈచిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు.

## ఎమోషనల్ ట్రాక్ స్టార్ట్‌కు సన్నాహాలు





నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణతో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి ఓ ప్రాజెక్టు చేయబోతున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా షూటింగ్ డిసెంబర్ 8న పూజా కార్యక్రమాలతో ప్రారంభంకానుంది. మొదటి షెడ్యూల్‌లో శ్రీలీల, బాలకృష్ణ కాంబినేషన్‌లో వచ్చే ఓ ఎమోషనల్ ట్రాక్‌న షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈసీన్స్‌కు సంబంధించి ప్రీప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనిల్ రావిపూడి క్యాస్టింగ్‌ను కూడ ఫైనలైజ్ చేసుకుంటున్నారు.. ఈచిత్రంలో విలన్ పాత్రకోసం టాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను

## 'విజయానంద్' ట్రైలర్ రిలీజ్

ఇండియాలోనే అతిపెద్దదైన కమర్షియల్ వెహికల్స్ కంపెనీ వీఆర్ఎల్ కంపెనీ వ్యవస్థాకుడు, 'పద్మశ్రీ' అవార్డు గ్రహీత విజయ్ శంకేశ్వర్ బయోపిక్ 'విజయానంద్' . ఈసినిమాను పాన్ ఇండియా మూవీగా డిసెంబర్ 9న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను బెంగళూరులో విడుదల చేశారు.. ట్రైలర్‌ను గమనిస్తే సామాన్యుడిగా జీవితాన్ని ప్రారంభించిన



విజయ్ శంకేశ్వర్..దేశంలోనే అతిపెద్దదైన కమర్షియల్ వాహనాల కంపెనీకి అధినేతగా ఎదిగిదన ప్రయాణంలో ఆయన ఎదిగిన ప్రయాణంలో ఆయన ఎదిగిన తీరు, ఆయనకు ఎదురైన సవాళ్లు. బాధలు వాటిని ఆయన అధిగమించటానికి తీరు అన్నింటినీ చక్కగా చూపించారు. ప్రేక్షకుడు సినిమాలో ఎలాంటి అంశాలను ఉండాలని కోరుకుంటాడో..అలాంటి ఎలిమెంట్స్‌ను కలగలిపి




సినిమాను రూపొందించారు. లెగసీని ముందుకు నడిపంచిన వ్యక్తిగానే కాకుండా బిజినెస్ టైకూన్‌గా మారిన స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని కూడ ట్రైలర్‌లో చూపించారు.. అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ ఆకట్టుకుంది.. విజువల్స్‌కూడ బాగున్నాయి. నిహాల్ పవర్‌ఫుల్ డైలాగులనుఅందించారు.. విజయానంద్ చిత్రంలో టైటిల్ పాత్రను నిహాల్ రాజ్‌పుత్ పోషించారు. విజయ్ శంకేశ్వర్ తండ్రి పాత్ర బిజి శంకేశ్వరగా ప్రముఖ నటుడు అనంత నాగ్ నటించారు.. విజయ్ భార్య పాత్రధారి సిరి ప్రహ్లాద్.. కుమారుడు అనంద్‌గా భరత్ బోపన నటించారు.వీరితోపాటు వి.రవిచంద్రన్, షైన్‌శెట్టి, అర్చన కొట్టిగే, వినయప్రసాద్ నటించారు. విఆర్ఎల్ సంస్థ విఆర్ఎల్ ఫిలింస్‌సంస్థను స్థాపించి విజయానంద్ పేరుతో తొలి చిత్రాన్ని భారీగా తెరకెక్కించింది.. రిషికా శర్మ దర్శకత్వంలో ఆనంద్ శంకేశ్వర్ ఈసినిమాను నిర్మించారు.. జాతీయ అవార్డు గ్రహీత గోపీసుందర్ సంగీతం అందించారు

## స్టైలిష్ లుక్‌లో.. రాజమౌళి, కార్తికేయ

దర్శకధీరుడు రాజమౌళి వెండితెరపై భారీ హంగులతో అద్భుత విజువల్స్‌తో ప్రేక్షకులకు మంత్రముగ్ధులను చేస్తారు. భారీ ఎమోషన్స్ చిత్ర ఫ్రేమ్‌లోనే పలికించగల ప్రతిభాశాలి ఆయన.. అందుకే ఆయనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులు దక్కాయి.అంతేకాదు ఎన్నో ఆహ్వానాలు కూడ ఆహ్వానించాయి.. లాస్ ఏంజెల్స్‌లో13వ వార్షిక గవర్నర్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొ నాలని ఆయనకు ఆహ్వానం అందింది.. రాజమౌళి తనయుడు ఎస్ఎస్ కార్తికేయతో కలిసి వెరీ స్టైలిష్ బ్లాక్‌సూట్‌లో ఈ వేడుకు ఆయన హాజర య్యారు.. వీరిద్దరూ కలిసి బ్లాక్ సూట్‌లో క్రేజీ ఫొటోలకు ఫోజులిచ్చారు.తాజాగా ఈ ఫొటోలను కార్తికేయ ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఇవి వైరల్ అవుతున్నాయి.



## 'మట్టి కుస్తీ' తెలుగు ట్రైలర్ లాంచ్



హీరో విష్ణు విశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా 'మట్టికుస్తీ'.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతోకలిసి విష్ణు విశాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విష్ణువిశాల్ కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. చిత్ర సమర్పకుడు రవితేజ , రానా దగ్గుబాటి కలిసి మట్టికుస్తీ తెలుగు థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం డ్రామా, రొమాన్స్, వినోదం, యాక్షన్‌తో కూడిన కంప్లీట్ ప్యాకేజీ అని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. ట్రైలర్ సినిమా కథాంశాన్ని ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది.. ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉంటూ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. విష్ణు విశాల్ తన పాత్రలో అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. విష్ణు చేసిన యాక్షన్ స్టంట్స్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి. ఐశ్వర్యలక్ష్మి దూకుడు గల అమ్మాయిగా విలక్షణమైన పాత్రలో సర్‌ప్రైజ్ చేసింది.. ట్రైలర్‌కు జస్టిస్ ప్రభాకరన్ అందించిన నేపథ్య సంగీతం బ్రిలియంట్‌గా ఉంది.. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థి మృతి



శృంగవరపుకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :

మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. అభం శుభం ఎరుగని ఒక విద్యార్థినిని అమాంతంగా మృత్యువు కాటేసింది. ఒకపక్క ఆదివారం శెలవురోజు తోటి విద్యార్థులతో ఆడుకునే సమయం, ఇంకేముంది ఆకస్మాత్తుగా విద్యార్థి మృతి. వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో ఎస్.కోట నుంచి ఆర్టీసీ బస్సు దర్మవరం మీదుగా విజయనగరం వెళుతుండగా దర్మవరం సమీపంలో ఒక్కసారిగా ఆర్టీసీ బసుస డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో బస్సు ముందు రోడ్డుపక్కన నడిచి వెళుతున్న ఒక విద్యార్థినిని బస్సు ఆకస్మాత్తుగా ఢీ కొంది. దీంతో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. అదే విధంగా బస్సు ఇంకా ముందుకు వెళుతూ రోడ్డు పక్కన ఉన్న ఒక ఇంటిని కూడా ఢీ కొంది. దీంతో ఇంట్లో ఉన్న ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు స్థానికుల సహాయంతో గాయపడిన విద్యార్థినిని, మహిళలను ఎస్.కోట ప్రభుత్వాసుపత్రికి వెంటనే హుటాహుటీన తరలించారు. అయితే తీవ్రంగా గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇక తీవ్రంగా గాయపడిన మహిళను ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం విజయనగరం మహరాజా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన విద్యార్థి, సిరికి అబిషేక్ (12) దర్మవరం గ్రామానికి చెందిన వ్యక్తి, అబిషేక్ ఎస్.కోటలోని నారాయణస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. ఇక ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును నడుపుతున్న డ్రైవర్‌ను గంగునాయుడుగా గుర్తించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కొనసాగుతున్న ఎన్‌హెచ్-26 విస్తరణ పనులు



గజపతినగరం, నవంబర్ 20 ప్రభాతవార్త :

గజపతినగరం పట్టణ పరిధిలోని 26వ నెంబర్ జాతీయ రహదారి పనులు కొనసాగుతున్నాయి. రెండోరోజు ఆదివారం కూడా డి.ఇ నరసింహమూర్తి ఆధ్వర్యంలో మిగిలిన అక్రమణల తొలగింపు ప్రక్రియ జోరుగా సాగింది. ఎస్ఐ సి.హెచ్. గంగరాజు పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు నడుమ ఎటుంటి గొడవలకు తావులేకుండా విస్తరణ పనుల్లో భాగంగా తొలగింపు ప్రక్రియ సజావుగా సాగింది. కొన్ని అక్రమలను అదికారులే జెసిబి సహాయంతో తొలగించగా, కొందరు వ్యాపారులు తమ భవనాలను స్వచ్ఛందంగా తొలగించుకునే విధంగా అధికారులు వెసులుబాటు కల్పించారు. కాంప్లెక్స్ నుంచి కరెంటు ఆఫీస్ వరకు గల బడ్డీలు తొలగింపు విస్తృతంగా జరిగింది. అయితే ఈ విస్తరణ పనులు వల్ల చిరు వ్యాపారులు పరిస్థితి దయనీయంగా మారింది. వినాయక ఆలయం ఉంచి ప్రభుత్వాసుపత్రి వరకు గల పంచాయతీ స్థలంలోనే దుకాణాలు చాలా ఏళ్ళుగా నడుపుకుంటున్న వ్యాపారులకు ఎమ్మెల్యే భర్తల బొత్స అప్పలనర్సయ్య భరోసా కల్పించారు. ఆ స్థలంలో పంచాయతీ పక్క దుకాణాలు నిర్మించి ప్రస్తుతం వ్యాపారం చేసుకుంటున్న దుకాణదారులకే పంచాయతీ అద్దెకు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీంతో ఆ చిరు వ్యాపారుల్లో ఆనందం వ్యక్తమైంది.

# అంగన్వాడీల సమస్యలపై ఐక్యంగా ఉద్యమిద్దాం



కురుపాం, నవంబర్ 20 ప్రభాతవార్త :

అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఐక్యంగా పోరాడదామని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షురాలు జి.బేబిరాణి పిలుపునిచ్చారు. కురుపాం నియోజకవర్గ కేంద్రంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా 8వ మహాసభలు ఆదివారం నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అద్యక్షురాలు హిమప్రభ అద్యక్షతన నిర్వహించిన మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షులు బి.బేబీరాణి మాట్లాడుతూ అంగన్వాడీల వ్యవస్థను పటిష్టం చేయాలిసన కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి రీతిలో వ్యవహరించడం దుర్మార్గమన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయింపులో కోతలు విధిస్తూ, మరోపక ఎస్.ఇ.పి.అంటూ అంగన్వాడీ కేంద్రాలకు మంగళం పాడేందుకు కుట్ర చేస్తున్నట్లు ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి వేగంగా సంస్కరణలు అమలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంఒల అదే వేగం ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో వేతనాలు పెంచి పిఆర్‌సి కూడా అమలు చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. పైగా ప్రభుత్వమే సమస్యలు సృష్టించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల రాష్ట్ర ఉపాద్యక్షురాలు ఎం.ఉమామహేశ్వరి, రాష్ట్ర కార్యదరఇశ జి.జ్యోతిలక్ష్మి, సహాయ కార్యదర్శి వి.రామలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు వి.ఇందిరా, సిఐటియు జిల్లా అద్యక్షులు జి.వెంకటరమణ, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.మన్మధరావు, జిల్లా నాయకులు రెడ్డి వేణు, కొల్లి గంగునాయుడు పెద్ద ఎత్తున అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## నిర్వాసిత గిరిజన కుటుంబాలకు
# ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలి



పాచిపెంట, నవంబర్ 20 ప్రభాతవార్త :

మండలంలోని కోడికాళ్లవలస వద్ద నిర్వాసిత గిరిజనులు ఉచిత కరెంటు సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘం డిమాండ్ చేశారు. గిరిజన సంఘ ఆధ్వర్యంలో గిరిజనుల పాచిపెంట ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఉచితంగా కరెంటు సౌకర్యం కల్పించాలని కరెంటు బిల్లులు ఇచ్చి కట్టమని వేదింపులు చేయడం సరైంది కాదని నిర్వాసిత గిరిజనులు బి.అబిమన్యుడు, పాడి సింహాచలం, జి.సన్యాసిరావు, గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నుంచి ఉచిత కరెంటు ఇచ్చేవారని వారు అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇవ్వడానికి ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెద్దగెడ్డ రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా మమ్మల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు విద్యుత్ సౌకర్యం కల్పించకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# విద్యార్థులకు దిశయాప్‌పై అవగాహన



పార్వతీపురం, నవంబర్ 20 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దిశ చట్టంపై విద్యార్థులకు ఎస్.ఐ సంతోష్‌కుమారి అవగాహన కల్పించారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల వేదశ్రీ ఒకేషనల్ కళాశాలలో, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు దిశ చట్టంపై వివరించారు. ఈ యాప్ మహిళలకు విద్యార్థినిల రక్షణ కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, కాబట్టి ప్రతి ఒక్కరూ దిశ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, విద్యార్థినిలు అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం

## - నగర మేయర్ విజయలక్ష్మి



విజయనగరం, కార్పొరేషన్, నవంబర్ 20 ప్రభాతవార్త :

క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన అవసరమని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. మదర్‌థెరిసాక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, విజయనగరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని క్యాన్సర్ బారినపడే ప్రమాదం నుండి బయట పడవచ్చనని చెప్పారు. ఉద్యోగం చేసే మహిళలు ఇటు ఇంటి పనులు, అటు ఆఫీసు పనుల్లో పడి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసుకుంటున్నారని చెప్పారు. ఆరోగ్యకరంగా ఉండేందుకు అవసరమైన అన్నిజాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్యాంపును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. నగరంలో థెరిసాక్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్ర మంలో ఐఎంఎ రాష్ట్ర మాజీ అద్యక్షులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఐఎంఎ రాష్ట్ర ఎలెక్టెడ్ అద్యక్షుడు జె.సి నాయుడు 39వ డివిజన్ కార్పొరేటర్ వింత ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, క్యాంప్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.శ్రీకాంత్, క్లబ్ అద్యక్షుడు శంకర్‌నారాయణ, డాక్టర్ ఎం.మృత్యుంజయరావు, మహాత్మగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టేలా చంద్రబాబు వ్యాఖ్యలు

## - ఎమ్మెల్సీ సురేష్‌బాబు



నెల్లిమర్ల, నవంబరు 20 ప్రభాతవార్త :

కర్నూలులో టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు ప్రసంగం రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టేలా ఉందని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) విమర్శించారు. నెల్లిమర్లలో ఆది వారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తరిమి తరిమి కొడతా, బట్టలిప్పేసి కొడతా, నేను గుండాలకు గూండాని, రౌడీలకు రౌడీని' అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని సురేష్‌బాబు పేర్కొన్నారు. పోలీసులను, అధికారులను బెదిరించడం చంద్రబాబు రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి హోదాని మరిచి రౌడీ షీటర్‌లా చంద్రబాబు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రజలందరికి ఉందని, ప్రజలు గోబ్యాక్ అన్నందుకే చంద్రబాబు తీవ్ర పదజాలంతో ప్రజలపై విరుచుకు పడ్డారని సురేష్‌బాబు విమర్శించారు. ఓ వీధి రౌడీని తలపించేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే చంద్రబాబు ఇష్టానుసారంగా వాగుతున్నారని సురేష్‌బాబు అన్నారు. తమ వైసిపి నాయకులను వాడు, వీడు అంటూ చంద్రబాబు దుర్భాషలాడడం చంద్రబాబు దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. వైసిపికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓటమి భయంతోనే ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. చంద్ర బాబు చెప్పుకున్నట్లే రానున్న ఎన్నికలు చివరి ఎన్నికలని సురేష్‌బాబు జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో తమ వైసిపి శత శాతం సీట్లు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


# యువకులు క్రీడా ప్రతిభ కనపర్చాలి : ఎమ్మెల్యే




బొబ్బిలి, నవంబర్ 20 ప్రభాతవార్త:

యువత క్రీడాస్ఫూర్తి కనపర్చాలని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. ఆదివారం మండలంలో పక్కిగ్రామంలో జగనన్న క్రీడాసంబరాలు (సీఎం కప్పుకు) నియోజకవర్గ స్థాయి క్రీడా సెలక్షన్ పోటీలను స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు సోదరుడు శంబంగి వేణుగోపాలనాయుడులు ఆతిద్యమిచ్చి క్రీడలపై తనకున్న మక్కువ చాటుకొన్నారు. ఈపోటీలు కబడ్డీ, వాలీబాల్, పోటీసులు ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి వచ్చే నెల 21న పుట్టిన రోజు సందర్భంగా అమరావతిలో 50 లక్షలు ప్రజ్ గెలవాలని, నియోజకవర్గానికి మంచి గుర్తింపు తేవాలన్నారు. వైఎస్ జగనహోహనరెడ్డి విద్యకు మంచి ప్రాధాన్యత ఇచ్చారని. ఇంగ్లీస్ మీడియంతెచ్చి పేదవిద్యార్ధులకు వెలుగులు నింపారన్నారు. నియోజకవర్గ క్రీడార్లు జోనల్ స్థాయిలో ఎంపిక అవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, మండల విద్యాశాఖాధికారి చల్లా లక్ష్మణరావు, పిడి నల్లవెంకటనాయుడు సత్యనారాయణ, క్రీడాకార్లులకు అన్నీవసతులు ఎమ్మెల్యే సోదరులు కల్పించారు.

# హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది





విజయనగరం (ప్రభాత వార్త) :

హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మహా మండలేశ్వర్ శ్రీ యోగా పీఠం సురేశ్వరానంద యోగి మహారాజ్ శిష్యులు యోగి అతిదేశ్వరానంద పర్వత, శ్రీ రాధా మనోహర్‌దాస్‌లు అన్నారు. హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో స్థానిక అయోద్యా మైదానంలో హైందవ శంఖారావం పేరిట భారీ బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి వీరు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంగించారు. హిందూత్వం అంటే మతం కాదని, ధర్మం అని, హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విజయనగరాన్ని కేంద్ర బిందువుగా మార్చుకుని హిందూత్వ భావజాలాన్ని అందరికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, హిందూ ధర్మ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు చేదులూరి గవరయ్య, కార్యదర్శి నందివాడ వేణుగోపాల్, అధ్యక్షులు రాయపాటి రామరాజు, కార్యదర్శి శఠగోపం పార్థ సారధి, కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు ఆబోతుల శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నిపాలెంలో ఉచిత మెగా వైద్య శిబిరం



కొత్తవలస, నవంబర్ 20 ప్రభాతవార్త :

మండలంలోని చిన్నిపాలెం గ్రామంలో ఆదివారం సర్పంచ్ ఆర్.పద్మలత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలైన ఉత్తరాపల్లి, జోగయ్యపాలెం, సింహాద్రిపాలెం, సాంబయ్యపాలెం, కొత్తూరు తదితర గ్రామాలలో గల ప్రజలు వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ వైద్యసేవలు విశాఖపట్నానికి చెందిన డాక్టర్ సురేష్, డాక్టర్ గౌతమి దివ్యశ్రీ, డాక్టర్ నిరోజా, డాక్టర్ పాల్ తదితరులు తమ సేవలను వినియోగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామ పెద్దలు, ఆర్.పవన్, వెంకటరావు, పైడిరాజు, సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
సోమవారం, 21 నవంబర్ 2022

# జీవితంలో విజేతలుగా నిలిపేవి పుస్తకాలు

## - మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం (ప్రభాత వార్త) :

జీవితంలో విజేతలుగా నిలిపేవి పుస్తకాలేనని, విలువలతో కూడిన మంచి పుస్తకాలను విద్యార్థులు నిత్యం చదువుతూ ఉండాలని మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనంతో నైతిక విలువలు, ఉత్తమ వ్యక్తిత్వం అలవడతాయని, సమాజంలో ఉన్నతస్థానానికి చేరేందుకు అవి దోహదపడతాయన్నారు. పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుడు పిల్లా అయ్యప్ప ప్రసాద్ నాయుడు సౌజన్యంతో విద్యార్థులకు బహుమతులు సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నాలుగెస్సుల రాజు, ప్రధాన కార్యదర్శి కె.దయానంద్, వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజనాలు ఐక్యతకు నిదర్శనం

## - మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 20 ప్రభాతవార్త :

కార్తీకవనభోజనాలు ఐక్యతకు నిదర్శనమని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) అన్నారు. నగరానికి సమీపంలో రామనారాయణం గుడివద్ద మామిడితోటలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు, ప్రశాంతతకు వనభోజనాలు దోహదపడతాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక దృక్పథంతో కూడా సామాజిక కార్యక్రమాలు చేయాలని హితవు పలికారు. ఒకవైపు ప్రజాసంక్షేమానికి, మరోవైపు ఉద్యోగుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఆయా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరికీ అందేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె.రాజ్‌కుమార్, జిల్లా పరిషత్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జ్ఞాన సంపతికి నిలయాలు గ్రంథాలయాలు




గరివిడి, నవంబర్ 20 ప్రభాతవార్త :

విద్యార్థుల జ్ఞాన సంపతికి, మేదస్సు పెంపొందించుకునేందుకు పుస్తక పఠనం అనివార్యమని గరివిడి మండల విద్యాశాఖాధికారి పి.రామారావు అన్నారు. ప్రతీ విద్యార్థి కొంత సమయం గ్రంథాలయాల్లో గడపాలని ఆయన సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతీ పౌరుడు మేదస్సుతో పాటు విషయ పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలను ఆశ్రయించాలన్నారు. వారం రోజుల పాటు నిర్వహించిన పలు విజ్ఞాన పోటీ పరీక్షల్లో విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు ఈ కార్యక్రమంలో ఆహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాస్, శాఖా గ్రంథాలయాధికారి ఎం.ఉషారాణి పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యత, ప్రాధాన్యతను వివరించారు. గరివిడి, కొండపాలెం, తాటిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులు, నృత్యదర్శకుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పురోగతికి గ్రంథాలయాలు దోహదం

## - నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి



విజయనగరం, కార్పొరేషన్, నవంబర్ 20 ప్రభాతవార్త :

జీవన వికాసానికి, సామాజిక పురోగతికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయని నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అక్షర సమాజం పుట్టిన నాటి నుంచి గ్రంథాలయాలు విజ్ఞానభాండాగారాలుగా వినతికెక్కాయని చెప్పారు. సమాజ పురోభివృద్ధికి గ్రంథాలయాలు ఇతోధికంగా సాయపడుతున్నాయని చెప్పారు. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేసే క్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. గ్రంథాలయాలు సమాజాభివృద్ధిలో అంతరభాగమని చెప్పారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నేటియువత గ్రంథాలయాలకు వచ్చి తమ మేదస్సును పెంచుకోవాలన్నారు. ప్రతీఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని విద్యావంతులు కావాలన్నారు. విజ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. పుస్తకపఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి, మన్యం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు. కృష్ణాజీ, రాజాం కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నహైందవి, ప్రముఖ రచయితి చాగంటి తులసి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్



రామభద్రపురం, నవంబర్ 20 ప్రభాతవార్త :

వైఎస్సార్ సిపి సోషల్‌మీడియా కన్వీనర్‌గా మరిపి శ్రీనివాస్ రావును ఎన్నుకున్నారు. అదేవిధంగా కో కన్వీనర్‌గా పి.ఏక్‌నాద్, మజ్జి బాలకృష్ణ మామిడి రామినాయుడు, సారిక వెంకటేష్‌ను నియమించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే చిన అప్పలనాయుడు, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మకు ఈ సందర్భంగా వైఎస్సార్ సిపి మండల కన్వీనర్ ఎం.శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలిపారు.





# కివీస్‌పై భారత్ సూపర్ విక్టరీ

## 65 పరుగుల తేడాతో భారత్ విజయం

**మౌంట్‌మాంగనూయి:** న్యూజిలాండ్‌తోజరిగిన రెండో టి20లో భారత్ 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్లనష్టానికి 191 పరుగులుచేసింది. సూర్యకుమార్ యాదవ్ 51 బంతుల్లో 111 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో భారత్ భారీ స్కోరుసాధించింది. బదులుగా న్యూజిలాండ్ 126 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా తొలి పది ఓవర్లలో ఓపెనర్ల వికెట్లు నష్టపోయి 75 పరుగులు మాత్రమేచేసింది. కానీ చివరి ఓవర్లలో సూర్యకుమార్‌యాదవ్ విధ్వంసం సృష్టించిన కారణంగా ఆరువికెట్ల నష్టానికి 192 పరుగులుచేసింది. 16వ ఓవర్‌నుంచి 19వ ఓవర్‌కు నాలుగో ఓవర్లలో 67 పరుగులుచేసిన భారత్ 200 పరుగులు దాటేలా కనిపించింది. కానీ చివరి ఓవర్‌లో హ్యాట్రిక్ వికెట్లు తీసిన టిమ్‌సౌథీ ఐదు పరుగులే ఇచ్చాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ తొలి ఓవర్ రెండో బంతికే ఫిన్ అలెన్ వికెట్ కోల్పోయింది. కాన్వే22 బంతుల్లో 25పరుగులుచేసాడు. కెప్టెన్‌కేన్ విలియమ్సన్ రెండో వికెట్‌కు 56 పరుగులుజోడించాడు. కాన్వేనౌట్‌చేయడంద్వారా వాషింగ్టన్‌సుందర్ ఈజోడీని వేరుచేసాడు. 30 పరుగుల వ్యవధిలోనే నాలుగు వికెట్లు నష్టపోయిన న్యూజిలాండ్ 15.5ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 99 పరుగులుచేసింది. 52 బంతుల్లో 61 పరుగులుచేసిన విలియమ్సన్‌ను సిరాజ్ ఔట్‌చేసాడు. తర్వాత హుడా నాలుగు బంతుల వ్యవధిలో మూడు వికెట్లు తీయడంతో కివీస్ 18.5 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌట్‌కాగా భారత్ 65 పరుగుల తేడాతో విజయం సాధించింది. భారత బౌలర్లలో దీపక్ హుడా నాలుగు వికెట్లు తీయగా యుజ్వేంద్రచాహల్ రెండు వికెట్లు తీస్తే భువీ, సుందర్ తలో వికెట్‌తీసారు. కివీస్ బౌలర్లలో టిమ్‌సౌథీ మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్‌సాధించాడు. ఫెర్గుసన్ రెండు, సోథీ ఒక వికెట్ తీసారు.

# దటీజ్ సూర్యభాయ్!

## 49 బంతుల్లోనే సెంచరీ



**మౌంట్ మాంగనూయి:** న్యూజిలాండ్‌తో రెండో టి20 మ్యాచ్ జరుగుతున్న వేదికప్రాంతంలో వర్షం కురుస్తుందని ఆందోళన చెందితే సూర్యకుమార్ పరుగుల వర్షంకురిపించాడు. కివీస్ బౌలర్లపై సునామీలా విరుచుకుపడిన సూర్య అజేయ శతకంతో రికార్డులమోత మోగించాడు. మెల్లగా బ్యాటింగ్ ఆరంభించి క్రమంగా దూకుడుపెంచి 32 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసుకున్న మిస్టర్ 360 ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగాడు. స్లాగ్ ఓవర్లలో కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగినసూర్య 49 బంతుల్లోనే సెంచరీపూర్తిచేసుకోవడంతో పాటు 51 బంతుల్లో 111 పరుగులతోనాటౌట్‌గా నిలిచాడు. సూర్యభాయ్‌కి అంతర్జాతీయ టి20ల్లో ఇది రెండోశతకం కాగా రెండు సెంచరీలు విదేశాల్లో చేసినవే కావడం విశేషం. సూర్య పొట్టి ఫార్మాట్‌లో తొలిశతకాన్ని ఇంగ్లండ్‌పై నమోదుచేసాడు. ఈ రెండుశతకాలను ఈ ఏడాదిలోనే చేయడం విశేషం. న్యూజిలాండ్ మ్యాచ్‌లో 11 ఫోర్లు, ఏడు సిక్సులు బాదినసూర్య 200కి పైగా సగటుతో పరుగులు రాబట్టాడు. ఏడో ఫోర్ బాదగానే ఈక్యాలెండర్ ఇయర్‌లో 100 బౌండరీలను పూర్తిచేసుకున్నాడు. ఈ క్యాలెండర్ ఇయర్‌లో అంతర్జాతీయ టి20ల్లో సూర్య 11 అర్ధసెంచరీలుపూర్తిచేసుకున్నాడు. 2021లో 13 అర్ధసెంచరీలుచేసిన రిజ్వాన్‌మాత్రమే సూర్యకంటేముందున్నాడు. 2021లో బాబర్ ఆజమ్ పది అర్ధసెంచరీలుచేయగా ఈ ఏడాది రిజ్వాన్ ఇప్పటివరకూ పది అర్ధశతకాలునమోదుచేసాడు. సూర్య అంతర్జాతీయ టి20ల్లో ఈ ఏడాది ఇప్పటివరకూ 1151 పరుగులుచేసాడు. మరో 176 పరుగులుచేస్తే ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధికపరుగులుచేసిన ఆటగాడిగా మహ్మద్ రిజ్వాన్ 1326ను సూర్య బ్రేక్‌చేయగలడు. టి20ల్లో భారత్ తరపున హయ్యస్ట్ స్కోర్‌చేసిన బ్యాటర్‌గా రికార్డు కోహ్లీపేరిట ఉంది. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై కోహ్లీ 122పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. కివీస్‌తో మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో సూర్యకు స్ట్రైకింగ్‌చేసే అవకాశం వచ్చి ఉండుంటే కచ్చితంగా కోహ్లీని దాటేస్తాడు. అద్భుత బ్యాటింగ్‌చేసిన సూర్యపై ఇపుడు ప్రశంసలు కురుస్తున్నాయి.

# తెలంగాణ త్రిష అండర్19 జట్టుకు ఎంపిక



**భద్రాచలం:** తెలుగురాష్ట్రాల యువతికి జాతీయ మహిళా క్రికెట్‌జట్టులో స్థానం దక్కింది. తెలంగాణలోని భద్రాచలం వాసి గొంగడి త్రిష అండర్19 జాతీయ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికై సంచలనం సృష్టించింది. న్యూజిలాండ్‌లో ఐదు టి20ల సిరీస్‌కోసం భారత మహిళల క్రికెట్ సెలక్షన్ కమిటీ ఎంపికచేసిన జట్టులోత్రిష చోటుసంపాదించింది. దీనితో తెలంగాణనుంచి మిథాలీరాజ్ తర్వాత స్థానం దక్కించుకున్న క్రీడాకారిణిగా త్రిష రికార్డుసాధించింది. ఎనిమిదేళ్ల వయసులోనే అండర్16 క్రికెట్ జట్టుకు ఆడిన త్రిష మరో నాలుగేళ్లకే దేశీయంగా అండర్19 క్రికెట్‌జట్టుకు ఆడింది. అలాగే హైదరాబాద్ మహిళల క్రికెట్‌జట్టులో 12 ఏళ్లకే స్థానం సంపాదించిన త్రిష చిన్నవయసులోనే బిసిసిఐ ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. బౌలింగ్ బ్యాటింగ్‌లోప్రతిభ చూపుతున్న త్రిష లెగ్‌స్పిన్నర్‌గా రాణించింది. బౌలింగ్ లో అత్యధిక డాట్‌బాల్స్‌వేసిన బౌలర్‌గా రికార్డును నమోదుచేసింది. హోంసిరీస్‌లో భాగంగాభారత్‌జట్టు కివీస్‌తో ఐదు టి20లు ఆడుతుంది. మొత్తం మ్యాచ్‌లన్నీ ముంబైలోనే జరుగుతాయి. మొత్తం 15 మంది భారత జట్టుకు శ్వేతా సెహ్రావత్ కెప్టెన్‌గాకొనసాగుతుంది.

# సంజూశాంసన్‌కు తప్పని నిరాశ!



**మౌంట్ మాంగనూయి:** టీమిండియా యువ బ్యాటర్ సంజూ శాంసన్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. టి20 ప్రపంచ కప్ వైఫల్యం అనంతరం సంజూశాంసన్‌ను జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు వచ్చినా బిసిసిఐ కివీస్ పర్యటనకు ఎంపికచేసింది. సీనియర్లులేని ఈసిరీస్‌లో సంజూ శాంసన్ తుదిజట్టులో ఆడటం ఖాయమని భావించినా వివిఎస్ లక్ష్మణ్ నేతృత్వంలోని టీమ్‌మేనేజ్‌మెంట్ గట్టిషాక్ ఇచ్చింది. సంజూకు బదులు దీపక్‌హుడా, శ్రేయస్ అయ్యర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. ఇద్దరూ కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీనితో సంజూ ఫాన్స్ నెట్టింట ఆగ్రహావేశాలతో రెచ్చిపోతున్నారు. ఏళ్లుగడుస్తున్నా, కెప్టెన్లు మారుతున్నా సంజూను పక్కనపెట్టడం మాత్రం మారలేదని కామెంట్లుపెట్టారు. దీపక్‌హుడాకు ఎన్నిసార్లు ఛాన్స్‌లిస్తారన్నారు. ఆతనికంటే సంజూను ఆడిస్తే మేలు జరిగేదన్న కామెంట్లుపెరిగాయి. రిషబ్‌పంత్ విఫలం అవుతున్నా అండగా నిలుస్తున్నారని ఆ మద్దతు సంజూశాంసన్‌కు ఇచ్చి ఉంటే టీమిండియా కెప్టెన్ అయేవాడని పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.



# ఫిఫా ప్రైజ్‌మనీ రూ.341కోట్లు

## ప్రాక్టీస్‌కే రూ.12కోట్ల ఖర్చు

## అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫిఫా ప్రపంచకప్

**దోహా:** క్రీడాప్రపంచం ఎంతో ఉత్కంఠతో చూస్తున్న ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌సిద్ధం అయింది. 29 రోజులపాటు ప్రపంచం ఫుట్‌బాల్ జపంచేస్తుంది. ప్రపంచం మెచ్చిన ఈ టోర్నీలోభారత్‌కు ప్రాతినిధ్యం లేకోయినా క్రిస్టియానో రోనాల్డో, లియోనల్ మెస్సీ ఆటచూసేందుకు భారత్ ఎదురుచూస్తోంది. గడచిన 92 ఏళ్లలో ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌కు ఆదరణ ఆకాశమంత ఎత్తుకుపెరిగింది. ఫిఫా పరిధిలో మొత్తం 211 సభ్యదేశాలున్నాయి. వీటిలో 80దేశాలు ప్రపంచకప్‌కు కనీసం ఒక్కసారైనా అర్హత సాధించాయి. 13దేశాలు ఫైనల్‌కు చేరాయి. ఎనిమిది మాత్రమే విజేతలుగానిలిచాయి. ప్రపంచకప్‌టోర్నీ ముగిసిన ఏడాది తర్వాతే తదుపరి కప్‌కోసం క్వాలిఫయింగ్ మ్యాచ్‌లుజరుగుతాయి. సుమారు మూడేళ్లపాటు ఈమ్యాచ్‌లుజరుగుతాయి. మొత్తం పోటీలో 32 జట్లు పాల్గొంటున్నాయి. ఆసియానుంచి ఐదు, ఆఫ్రికానుంచి ఐదు, యూరోప్‌నుంచి 13, ఉత్తర, మధ్య అమెరికా, కరీబియన్ ద్వీపాలనుంచి నాలుగు, దక్షిణ అమెరికానుంచి నాలుగుస్లాట్‌లున్నాయి. ఆతిథ్యదేశం ఖతార్ ఆసియానుంచి కావడంతోఈసారి ఆసియా స్లాట్‌లు ఆరుకు పెరిగింది. 2026 ప్రపంచకప్‌ను 48 జట్లతో నిర్వహించాలని ఫిఫా నిర్ణయించింది. ప్రపంచఛాంపియన్‌జట్టుకు 341 కోట్లు ప్రైజ్‌మనీగా ఇస్తారు. రన్నరప్‌కు 244 కోట్లు, మూడోస్థానం జట్టుకు 219 కోట్లు ఇస్తారు. ఇక ప్రాక్టీస్‌కే 12.21 కోట్లు అందచేస్తారు. మొత్తం 440 మిలియన్ డాలర్లప్రైజ్‌మనీతో ఈ కప్‌నిర్వహిస్తారు. ఐదునుంచి ఎనిమిదిస్థానాలకు 138 కోట్లు, 9నుంచి 16స్థానాలవరకూ రూ.105 కోట్లు, 17నుంచి 32 స్థానంవరకూ 90 లక్షల డాలర్లుఅందచేస్తారు. టోర్నీలో గోల్డెన్‌బాల్ ఉత్తమ ప్లేయర్‌కు అందిస్తారు. రెండో బహుమతి సిల్వర్‌బాల్, మూడో బహుమతి బ్రాంజ్‌బాల్‌ను అందిస్తారు. టోర్నీలో ఎక్కువ గోల్స్‌సాధించిన ప్లేయర్‌కు గోల్డెన్‌బూట్ సెకండ్‌ప్లేయర్‌కు సిల్వర్‌బూట్, మూడోస్థానం వారికి రజతబూట్ ఇస్తారు. ఇక టోర్నీలో ఉత్తమ గోల్‌కీపర్‌కు గోల్డెన్‌గ్లోవ్ అందిస్తారు.

# రూ.1.48 లక్షల కోట్లకు గృహోపకరణాల రంగం


**న్యూఢిల్లీ, నవంబరు 20:** గృహోపకరణాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ (ఎసిఇ) పరిశ్రమ వచ్చే మూడేళ్లలో రెట్టింపై రూ.1.48 లక్షల కోట్లకు చేరుకుంటుందని పరిశ్రమ మండలి సిఇఎఎంఎ



అంచనా వేసింది. ప్రస్తుతం ఈ మార్కెట్ పరిమాణం రూ.75 లక్షల కోట్ల స్థాయిలో ఉంటుందని పేర్కొంది. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఎసిఇ మార్కెట్లలో ఒకటని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ అప్లయన్సెస్ తయారీదారుల సంఘం (సిఇఎఎంఎ) ప్రెసిడెంట్ తెలిపారు. చైనా ఇతర ఆగ్నేయాసియా దేశాలకు భారత్ ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా మారుతున్నట్లు చెప్పారు. 2021 మొత్తం మీద ఎసిఇ పరిశ్రమలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 198 మిలియన్ డాలర్లుగా ఉంటే, 2022 జూన్ నాటికే రెట్టింపుస్థాయిలో 481 మిలియన్ డాలర్లు వచ్చినట్లు బ్రగంజా తెలిపారు. ఇప్పుడు కొన్ని అంతర్జాతీయ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీ కంపెనీలు భారత్‌లో తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఎసిలకు సంబంధించి ప్రకటించిన పిఎల్ఐ పథకం ఇందుకు మద్దతుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న, పెద్ద గృహోపకరణాలకు సంబంధించి ఇదే మాదిరి పిఎల్ఐ పథకాలను ప్రకటించినట్లయితే దేశీయంగా తయారీ మరింత ఊపందుకుంటుందని, మరింత మందికి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎసిఇ పరిశ్రమలోని కొన్ని విభాగాలకు సంబంధించి భారత్‌లో విస్తరణ ఇంకా చిన్న స్థాయిలోనే ఉన్నట్లు బ్రగంజ చెప్పారు. కొన్ని స్టార్టప్‌లు కూడా పరిశ్రమకు విలువను తెచ్చిపెడుతున్నాయి అని కూడా వివరించారు. పరిశ్రమలో మధ్యస్థ, ఖరీదైన ఉత్పత్తులకు డిమాండ్ పెరిగినట్లు చెప్పారు. జిఎస్‌టి విధానం కింద పన్నులపరంగా పరిశ్రమకు ప్రోత్సాహం అవసరమన్నారు. టివిలకు సంబంధించి స్క్రీన్ సైజుతో సంబంధం లేకుండా ఏకీకృత పన్ను రేటు ఉండాలన్న అభిప్రాయాన్ని వినిపించారు. ప్రస్తుతం 32 అంగుళాల టివిలపై 18శాతం జిఎస్‌టి ఉంటే, అంతకుపైన సైజుతో ఉన్న వాటిపై 28 శాతం జిఎస్‌టి అమలవుతున్నట్లు చెప్పారు. విద్యుత్‌ను ఆదా చేసే ఎసిలను 28శాతం నుంచి 18 శాతం రేటు కిందకు తీసుకురావాలని కోరారు.

# ట్విట్టర్ మాజీలకు 'కూ' రెడ్‌కార్పెట్


**వాషింగ్టన్, నవంబరు 20:** ట్విట్టర్ మాదిరి సేవలు అందించే దేశీయ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'కూ' ఇప్పుడు ట్విట్టర్ నుంచి తొలగించబడిన ఉద్యోగులకు ఆహ్వానం పలికింది. ప్రపంచ సంపన్నుడైన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఇటీవలే ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత ఉద్యోగులను వేధిస్తున్న విషయం విదితమే. అద్భుతంగా పనిచేయాలి. రోజుల 18 గంటలు పనిచేయాలి అలా అయితేనే ఉండండంటూ మస్క్ తేల్చి చెబుతున్నారు. అంతకుముందు సగం మంది ఉద్యోగులను ఆయన పీకిపారేశాడు. ముఖ్యంగా భారత్‌లో అయితే 90శాతం మంది ఉద్యోగులను తొలగించాడు. ఈ పరిస్థితిని ట్విట్టర్ పోటీ సంస్థ కూ తనకు అనుకూలంగా మలుచుకునే పనిలో పడింది. మరింత ప్రచారానికి చర్యలు తీసుకుంటోంది. ట్విట్టర్‌లో ఎక్కువ మంది ఉద్యోగులు వెళ్లిపోడంతో ప్లాట్ ఫామ్ నిదానించింది. దీంతో అక్కడి యూజర్లను కూ ఆకర్షించే చర్యలు ప్రారంభించింది. కొత్త ఫీచర్లను ప్రకటిస్తోంది. కూ సహ వ్యవస్థాపకుడు మయాంక్ బిదవత్క మాట్లాడుతూ, నిపుణుల కోసం తాము అన్వేషిస్తున్నామని, ముఖ్యంగా ఇటీవల మస్క్ తొలగించిన వారిని ఆహ్వానిస్తున్నామని ప్రకటించారు. బిదవత్క ఏకంగా ట్విట్టర్ వేదికపైనే నియామకాల గురించి ప్రకటన చేయడం విశేషం. 'రెస్ట్ ఇన్ పీస్ ట్విట్టర్ చూడ్డానికి బాధగా ఉంది అంటూ ట్వీట్ చేశారు. ట్విట్టర్ మాజీ ఉద్యోగులను నియమించుకుంటామని, తమ ప్లాట్ ఫామ్‌ను విస్తరిస్తున్నామని ప్రకటించారు. త్వరలో అమెరికాలోనూ కూ ను విడుదల చేస్తామని సంస్థ మరోసహ వ్యవ స్థాపకుడు ప్రకటించడం విశేషం.




# వాణిజ్యం

# ఐటిసి పట్ల ఇన్వెస్టర్ల ఆసక్తి

**ముంబై, నవంబరు 20:** ప్రముఖ కంపెనీ ఐటిసి స్టాక్‌లో గత కొంత కాలంగా ర్యాలీ కనిపిస్తుంది. దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లు ఐటిసిలో పెట్టుబడి పెట్టొచ్చని బ్రోకింగ్ సంస్థలు చెబుతున్నాయి. స్వల్పకాలానికి ఐటిసి టార్గెట్ ధర రూ.350 నుంచి రూ.356గా ఉంటుందని అంచనా వేశాయి. ఈ యేడాది తొలి ట్రేడింగ్ రోజు జనవరి 2న ఐటిసి షేరు ధర రూ.219.10 ఉండేదని అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపుగా రూ.125కుపైగా పెరిగినట్లు వివరిస్తున్నారు. కంపెనీ మార్కెట్ విలువ కూడా 5 సంవత్సరాలలో మొదటిసారిగా సెప్టెంబర్ 2న 4 లక్షల కోట్లను అధిగమించిందని చెప్పాయి. ఐటిసి మార్కెట్ విలువ చివరిసారిగా 2017లో రూ.4 లక్షల కోట్లకు చేరింది. ఐటిసి లిమిటెడ్ సెప్టెంబర్ 2022తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం దాదాపు 21 శాతం పెరిగి రూ.4,466 కోట్లకు చేరుకుంది. ఐటిసికి సిగరెట్లు, అగ్రి, హోటల్‌ల వ్యాపారాలు ఉన్నాయి. ఐటిసి సిగరెట్ మార్కెట్‌లో ఆర్గనైజ్డ్ షేర్ పెరగడం వల్ల లాభపడుతోంది. డిజిటల్ అడాప్షన్‌పై దృష్టిసారించడంతో, కస్టమర్‌సెంట్రిసిటీ మరియు చురుకుదనం ఐటిసి విభాగాల్లో బలమైన వృద్ధిని అందిస్తోంది. చెల్లించదగిన పన్ను విధానం, విభాగాలలో ఆరోగ్యకరమైన పనితీరుతో, దేశీయ బ్రోకరేజ్, పరిశోధనా సంస్థ యాక్సిస్ సెక్యూరిటీస్ మధ్యస్థం




నుంచి దీర్ఘకాలిక దృక్పథం వరకు ఐటిసి స్టాక్‌పై సానుకూలంగా ఉంది. అధిక ద్రవ్యోల్బణం, ఇతరులు కోల్పోయిన మార్కెట్ వాటాను తిరిగి పొందడం వల్ల ఐటిసి మెరుగైన స్థానంలో ఉందని కూడా నిపుణులు అభిప్రాయపడ్డారు.

# డెబిట్ కార్డు పరిమితి పెంపు!

**ముంబై, నవంబరు 20:** డెబిట్ కార్డు వాడే వారికి గుడ్‌న్యూస్. ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన పంజాబ్ నేషనల్ బ్యాంకు తాజాగా డెబిట్ కార్డు లిమిట్‌ను పెంచాలని యోచిస్తోంది. హైఎండ్ డెబిట్ కార్డు వేరియంట్లకు ఇది వర్తిస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, మాస్టర్ కార్డు ప్లాటినం వేరియంట్లు, రూపే కార్డు, వీసా గోల్డెన్ డెబిట్‌కార్డు, రూపే సెలెక్ట్, వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డులపై లిమిట్ పెంచాలని ప్లాన్ చేస్తోంది. మాస్టర్ కార్డు ప్లాటినం వేరియంట్లు, రూపే, వీసా గోల్డ్ డెబిట్ కార్డులకు సంబంధించి ఏటిఎం క్యాష్ విత్‌డ్రాయెల్‌ను గమనిస్తే, లిమిట్‌ను రూ.లక్షకు పెంచాలని యోచిస్తోంది. ప్రస్తుతం ఈ లిమిట్ రూ.50వేలుగా ఉంది. రూపే సెలెక్ట్, వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డులకు లిమిట్‌ను ఏకంగా రూ.50వేల నుంచి రూ.1.5 లక్షల వరకు పెంచనుంది. అంటే ఈ డెబిట్‌కార్డులు కలిగిన వారు రూ.1.5 లక్షల వరకు మొత్తాన్ని ఏటిఎం నుంచి విత్‌డ్రా చేసుకోవచ్చు. అదే సిఒఎస్ మెషీన్ లేదా ఇ-కామర్స్ లావాదేవీల లిమిట్‌ను గమనిస్తే, మాస్టర్ కార్డు ప్లాటినం వేరియంట్లు, వీసా గోల్డ్ డెబిట్ కార్డుల లిమిట్‌ను రూ.3 లక్షలకు పెంచనుంది. ప్రస్తుతం ఈ లిమిట్ రూ.1,25,000గా ఉంది. అలాగే రూపే సెలెక్ట్, వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డుల విషయానికి వస్తే, ఈ కార్డుల పిఒఎస్, ఇ-కామర్స్ లావాదేవీల లిమిట్ ప్రస్తుతం రూ.1.25 లక్షలుగా ఉంది. దీన్ని రూ.5 లక్షలకు పెంచాలని బ్యాంకు యోచిస్తోంది. ఇవన్నీ గరిష్ట రోజూ వారీ ట్రాన్సాక్షన్ లిమిట్స్. ప్లాటినం కార్డులు అయితే ప్రస్తుతం క్యాష్ విత్‌డ్రా లిమిట్ రోజుకు రూ.50వేలుగా ఉంది. క్యాష్ విత్‌డ్రా లిమిట్ ఒకేసారి రూ.20వేలుగా కొనసాగుతోంది. ఇక ఇ-కామర్స్, పిఒఎస్ మెషీన్ల లిమిట్ అయితే రూ.1.25 లక్షలుగా ఉంది.



# ఈ క్రెడిట్ కార్డుతో లాభాలెన్నో!

**ముంబై, నవంబరు 20:** ఆన్‌లైన్ చెల్లింపులను మరింత ప్రోత్సహించేందుకు, నేషనల్ పేమెంట్స్, కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ సేవలను పొందడం కోసం మీ రూపే క్రెడిట్ కార్డ్‌లను భీం యాప్‌కి లింక్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ప్రజలు ఇకపై షాపుల్లో, మాల్స్‌లో షాపింగ్‌తో పాటు మరే ఇతర బిల్లుల చెల్లింపులకు మీ క్రెడిట్ కార్డులను స్వైపింగ్ మిషన్ల వద్ద స్వైప్ చేయాల్సిన అవసరం ఉండదు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న ప్రతి రంగంలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే బ్యాంకింగ్‌లోనూ భారీగానే జరిగాయి. గతంలో ఏ లావాదేవీలకైన కస్టమర్ నేరుగా బ్యాంకులకు వెళ్లాల్సి వచ్చేది. అయితే క్రమంగా కాలం డిజిటల్ యుగంవైపు అడుగుపెడుతోంది. ఈ నేపథ్యంలో ఎటిఎం, క్రెడిట్ కార్డు, ఆన్‌లైన్ లావాదేవీలంటూ అంతా కూర్చున్న చోటే చెల్లింపులు జరిగిపోతున్నాయి. కరోనా నుంచి ఆన్‌లైన్ లావాదేవీలంటూ అంతా కూర్చున్న చోటే చెల్లింపులు జరిగిపోతున్నాయి. కరోనా నుంచి ఆన్‌లైన్ లావాదేవీలు మరింత పెరిగాయని నివేదికలు కూడా చెబుతున్నాయి. తాజాగా ఎన్‌పిసిఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. భీం యుపిఐలో మీ రూపే క్రెడిట్ కార్డ్‌ని లింక్ చేయడం ద్వారా ఏ చెల్లింపులకైన క్రెడిట్ కార్డు మీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. క్రెడిట్ కార్డు లేకుండానే కేవలం భీం యాప్‌కి లింక్ చేసిన మీ యుపిఐ అకౌంట్‌తో ఈజీగా చెల్లింపులు జరుపుకోవచ్చు. ఇటీవల గణనీయంగా పెరుగుతున్న క్రెడిట్ కార్డుల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనివల్ల క్రెడిట్ కార్డు పోగొట్టుకునే సమస్య ఇకపై ఉండదు. కేవలం కొన్ని బ్యాంకులకు మాత్రమే భీమ్ యాప్ ద్వారా రూపే క్రెడిట్ కార్డు ఉపయోగానికి ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. అందులో పంజాబ్ నేషనల్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు ఖాతాదారులకు మాత్రమే తొలుత భీం యాప్‌తో రూపే క్రెడిట్ కార్డు సేవలను ఉపయోగించగలరు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.